పేజీలు :12
వెల :5/-
జాతీయ తెలుగు దినపత్రిక
www.mediatodaydaily.com

# మీడియా టుడే

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR)
మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 107 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) ఆదివారం 19-7-2026 పేజీలు 12 వేల 5/-

## ప్రభుత్వ శాఖల నుంచి విద్యుత్ బకాయిలు రాబట్టుకోండి

**కరెంటు సరఫరాలో అంతరాయం రాకుండా చూసుకోండి**

**పవర్ అంబులెన్స్ సేవలను రాష్ట్రమంతటా విస్తరించాలి**

**ఫ్లై ఓవర్ల కింద సబ్‌స్టేషన్ల ఏర్పాటును పరిశీలించండి**

**సింగరేణి కొత్త బ్లాక్‌లను సాధించాలి.. ఉత్పత్తి పెంచాలి**

**అధికారులతో సమీక్షలో భట్టి**



**హైదరాబాద్, జూలై 18: మీడియా టుడే**
రానున్న రోజుల్లో విద్యుత్ రంగానికి ఎదురయ్యే సవాళ్లను దీటుగా ఎదుర్కొనేలా అధికారులు ముందుచూపుతో వ్యవహరించాలని ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క ఆదేశించారు. రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు తలెత్తే అవకాశం ఉన్నందున.. భవిష్యత్తులో పెరిగే విద్యుత్ డిమాండ్‌ను తట్టుకునేలా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎట్టిపరి స్థితుల్లోనూ విద్యుత్ సరఫరాలో అంతరాయం రాకుండా, ప్రజలకు నాణ్యమైన కరెంటు అందించేందుకు పకడ్బందీగా కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. శనివారం హైదరాబాద్‌లో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాతో కలిసి ఉపముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా ప్రజల తాగునీరు, సాగునీటి అవసరాలకు ఆటంకం కలగకుండా విద్యుత్‌ను అందించాలన్నారు. ప్రభుత్వ శాఖల నుంచి రావాల్సిన విద్యుత్ బకాయిల వసూళ్లపై దృష్టి సారించాలని, రెవెన్యూ వసూళ్ల ప్రక్రియను వేగవంతం చేసి సంస్థల్లో ఆర్థిక క్రమశిక్షణను పెంపొందించాలని అన్నారు. అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు దశలవారీగా సోలార్ విద్యుత్ సదుపాయం కల్పించాల న్నారు. మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్‌లో అభివృద్ధి చేసిన మోడల్ సబ్‌స్టేషన్‌ను ఆదర్శంగా తీసుకుని, దక్షిణ డిస్కమ్ పరిధిలోని అన్ని సబ్‌స్టేషన్లను దశలవారీగా ఆధునికీకరించాలని సూచించారు. హైదరాబాద్‌లోని కొండాపూర్, గచ్చిబౌలి వంటి ప్రాంతాల్లో భూమి కొరత దృష్ట్యా ఫ్లైఓవర్ల కింద సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు మునిసిపల్ శాఖతో సమన్వయం చేసుకోవాలన్నారు.

# నోటిఫికేషన్లు ఇచ్చారు..
# లీకేజీలతో అమ్ముకున్నారు

## ప్రశ్న పత్రాలను అమ్మి వందల కోట్లు సంపాదించారు

**అందెశ్రీ నా ఆత్మబంధువు.. సీఎం రేవంత్‌రెడ్డి**



**మేడ్చల్, జూలై 18: మీడియా టుడే**
"మేక తోలు కప్పుకొన్న ఓ తోడేలు ఇవాళ మాట్లాడుతోంది. మీరు నోటిఫికేషన్లు ఇస్తే మా ప్రభుత్వం ఉద్యోగాలు ఇచ్చిందని నిస్సిగ్గుగా నడిబజార్లలో మాట్లాడుతున్నావు కదా? ఈరోజు నేను ఒక్కమాట అడుగుతున్నా.. నోటిఫికేషన్లు ఇచ్చి.. ప్రశ్న పత్రాలను జిరాక్స్ సెంటర్లలో పల్లీ బఠాణీల మాదిరిగా అమ్ముకుని వందలాది కోట్ల రూపాయలు సంపాదించుకున్నావు తప్పితే.. ఆ పరీక్షలు పూర్తి చేసి పిల్లలకు ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వాలనే ఆలోచన నీ కుటుంబానికి వచ్చిందా? నిరుద్యోగులు, ఉద్యోగ నియామకాల గురించి ఒక్క రోజైనా ఆలోచించారా? వారిని అసలు మనుషుల్లా చూశారా? మానవీయ కోణంలో చూశారా?" అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆనాడు కవితను, వినోద్‌ను ప్రజలు తిరస్కరిస్తే వెంటనే ఉద్యోగాలు ఇచ్చారని, కానీ, తెలంగాణ బిడ్డల గురించి ఒక్కనాడైనా ఆలోచించారా? అని నిలదీశారు. ప్రజా కవి అందెశ్రీ 65వ జయంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఘట్‌కేసర్‌లో రూ.4 కోట్లతో ప్రభుత్వం నిర్మిస్తున్న 'అందెశ్రీ స్మృతివనం' నిర్మాణానికి శనివారం ఆయన భూమి పూజ చేశారు. అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. "బీఆర్ఎస్ పాలనలో ఎందరో నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారు. మా పార్టీ అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే దాదాపు 70 వేల ఉద్యోగాలిచ్చింది. నిరుద్యోగుల తల్లిదండ్రుల సాక్షిగా వారందరికీ నియామక పత్రాలిచ్చాం. మేం అధికారంలోకి వచ్చిన తర్వాత అడ్డంకులన్నీ తొలగించి గ్రూప్-1 నిర్వహించాం. ఎల్బీ స్టేడియం, శిల్పకళా వేదిక సాక్షిగా తల్లిదండ్రుల ముందు బిడ్డలకు నియామక పత్రాలు అందజేశాం. ఆ తల్లిదండ్రుల కళ్లలో ఆనందం చూశాం" అని వ్యాఖ్యానించారు.

# యువతకు అండగా ఉంటా

**- యువ సంగ్రామ సదస్సులో కేటీఆర్**

**- యూత్ డిక్లరేషన్ పేరుతో యువతను కాంగ్రెస్ మోసం చేసిందని ఆరోపణ**

**- తెలంగాణ పరిశ్రమల తరలింపుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై విమర్శలు**

**- యువతకు అండగా ఉంటానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ హామీ**



**హైదరాబాద్, జూలై 18: మీడియా టుడే**
కాంగ్రెస్ ప్రభుత్వం యూత్ డిక్లరేషన్ పేరుతో తెలంగాణ యువతను మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. యువ సంగ్రామ సదస్సులో నిరుద్యోగ యువతను ఉద్దేశించి మాట్లాడిన ఆయన, ఎన్నికల హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. యువత ఆశలను వమ్ము చేసిన ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని వ్యాఖ్యానించారు. యువత సమస్యలను తాను అర్థం చేసుకుంటానని, ఒక అన్నగా ప్రతి యువకుడికి అండగా నిలుస్తానని కేటీఆర్ హామీ ఇచ్చారు. తెలంగాణ కోసం పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారడాన్ని చూస్తూ ఊరుకోబోమని అన్నారు. నిరుద్యోగ యువతకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. తెలంగాణలో యువత ఆలోచనలకు ప్రోత్సాహం కల్పించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం టీ హబ్, టీ వర్క్స్ వంటి సంస్థలను ఏర్పాటు చేసిందని కేటీఆర్ పేర్కొన్నారు. వాటి ద్వారా ఎన్నో వినూత్న ఆవిష్కరణలకు అవకాశం కల్పించామని చెప్పారు. టీ హబ్‌లో రూపుదిద్దుకున్న స్కైరూట్ సంస్థ దేశ చరిత్రలో తొలిసారిగా ప్రైవేట్ రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించడం తెలంగాణ ప్రతిభకు నిదర్శనమని పేర్కొన్నారు. పరిశ్రమలను రాష్ట్రంలో నిలబెట్టడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కేటీఆర్ ఆరోపించారు. మరోవైపు తెలంగాణ నుంచి పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నాయని, దీనిపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని కూడా ప్రశ్నించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ప్రయోజనాల గురించి మాట్లాడితే ప్రాంతీయ వాదమని విమర్శించడం సరైంది కాదని వ్యాఖ్యానించారు. రాష్ట్ర యువతకు ఉద్యోగాలు, పెట్టుబడులు, పరిశ్రమలు అత్యంత కీలకమని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణలో ఏర్పాటైన పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలిపోకుండా ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణలో రాజీ పడబోమని స్పష్టం చేశారు. యువ సంగ్రామ సదస్సులో పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువత, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. యువత సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వ హామీల అమలుపై ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని కేటీఆర్ తెలిపారు.

## ట్రంప్ కుటుంబమే లక్ష్యంగా
# ఇరాన్ భారీ బ్యానర్లు



**టెహ్రాన్, జులై 18 :మీడియా టుడే**
అమెరికా, ఇరాన్ దేశాల మధ్య దౌత్యపరమైన వైరం మరోసారి పతాక స్థాయికి చేరింది. ఇరాన్ రాజధాని టెహ్రాన్ నగర నడిబొడ్డున అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ఆయన కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకుని ఏర్పాటు చేసిన ఒక భారీ బ్యానర్ ఇప్పుడు తీవ్ర కలకలం రేపుతోంది. అమెరికా జాతీయ జెండాతో కప్పబడిన శవపేటికల పైన ట్రంప్ కుటుంబ సభ్యుల చిత్రాలను ముద్రించిన ఈ బ్యానర్ ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను మరింత పెంచుతోంది. రగులుతున్న వైట్ హౌస్ బ్యాక్‌డ్రాప్‌తో రూపొందించిన ఈ వివాదాస్పద హోర్డింగ్‌లో డోనాల్డ్ ట్రంప్‌తో పాటు ఆయన భార్య మెలానియా ట్రంప్, అలాగే ఐదుగురు పిల్లలు ఇవాంకా, డాన్ జూనియర్, ఎరిక్, టిఫానీ, బారన్ ట్రంప్‌ల ఫొటోలు ఉన్నాయి. దీనిపై పర్షియన్ భాషలో 'రక్తానికి రక్తం' అనే హెచ్చరిస్తూ రాశారు. ఇరాన్ బహిరంగంగా అమెరికా అధ్యక్షుడిని ఇలా బోర్డుల ద్వారా హెచ్చరించడం ఇది రెండోసారి. ఇంతకుముందు టెహ్రాన్‌లోని ఎంగెలాబ్ స్క్వేర్‌లో ట్రంప్ శవపేటికలో పడుకున్నట్లు ఉన్న మరో హోర్డింగ్‌ను కూడా ప్రదర్శించారు. అందులో ట్రంప్ జుట్టు చెదిరిపోయి, నల్లటి శవపేటికలో ఉన్నట్లు చిత్రీకరించారు. ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ అనుబంధ సంస్థ అయిన 'ఔజ్ ఆర్ట్స్ అండ్ మీడియా ఆర్గనైజేషన్' ఈ భారీ హోర్డింగులను డిజైన్ చేసింది. గత కొంతకాలంగా అమెరికా-ఇజ్రాయెల్ కూటమి దళాలతో ఘర్షణలు జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఈ నేప్యంలో ఇరాన్ తన సైద్ధాంతిక, రాజకీయ సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు టెహ్రాన్‌లోని ప్రధాన కూడళ్లను, రద్దీ ప్రాంతాలను ఇలాంటి యుద్ధ స్మారక ప్రచార వేదికలుగా వాడుకుంటోంది. ఈ తాజా పరిణామం పశ్చిమాసియాలో మరింత అలజడికి దారితీసేలా కనిపిస్తోందని అంతర్జాతీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## బాణసంచా కర్మాగారంలో
# భారీ పేలుడు..





**గుజరాత్: జూలై 18 : మీడియా టుడే**
అహ్మదాబాద్‌లోని ఓ బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు సంభవించింది. రామోల్-గత్రాడ్ రోడ్డులోని కర్మాగారంలో ప్రమాదం జరిగి 8 మంది మృతిచెందగా.. మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. బాధితుల్లో నలుగురిని ఎల్జీ ఆస్పత్రికి తరలించిన సహాయక సిబ్బంది.. మరో ముగ్గురిని అసర్వా సివిల్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వస్త్రాల్‌లోని రాపిడ్ యాక్షన్ ఫోర్స్ శిబిరం వెనుకే ఆ ఫ్యాక్టరీ ఉంది. పేలుడు శబ్దం విన్న వెంటనే శిబిరంలోని సిబ్బంది హుటాహుటిన సంఘట నా స్థలానికి చేరుకున్నారు. అగ్నిమాపక బృందాలు రాకముందే సహాయక చర్యలు ప్రారంభించారు. బాధితులను ఆస్పత్రులకు తరలించడంతో పాటు శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించారు. అనంతరం ఘటనాస్థలికి ఐదు అగ్నిమాపక వాహనాలతో ఫైర్ సిబ్బంది చేరుకున్నారు. తీవ్రంగా శ్రమించి ఎట్టకేలకు మంటలను అదుపు చేశారు. ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించిన అధికారులు బాణ సంచా కర్మాగారానికి ఎలాంటి అనుమతులు లేవని నిర్ధారించారు. ఈ పేలుడుతో భారీ ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లిందని వారు వెల్లడించారు. కాగా, పేలుడు ఘటనతో తీవ్ర దిగ్భ్రాంతికి గురైనట్లు స్థానికులు తెలిపారు. ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించడంతో స్థానికంగా భయాం దోళనలు రేకెత్తినట్లు పేర్కొన్నారు. పేలుడు ధాటికి శబ్దం దాదాపు ఐదు కిలోమీటర్ల దూరం వరకు వినిపించిందని వారు వెల్లడిం చారు. బాణసంచా కర్మాగారంలో పేలుడు ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# వాతావరణ మార్పులతో అప్రమత్తం

**- సూపర్ ఎల్‌నినో ప్రభావంపై ప్రభుత్వం ముందస్తు కార్యాచరణ**

**- వర్షపాతం అనిశ్చితికి తగ్గట్టుగా నీటి నిర్వహణపై దృష్టి**

**- రైతులు, ప్రజల ప్రయోజనాల పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యమన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**హైదరాబాద్, జూలై 18 : మీడియా టుడే**
వాతావరణ మార్పుల ప్రభావంతో నిపుణులు పేర్కొంటున్న "సూపర్ ఎల్‌నినో" పరిస్థితులు ఈ ఏడాది రుతుపవనాలపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున తెలంగాణ ప్రభుత్వం ముందస్తు కార్యాచరణతో సిద్ధంగా ఉందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన వాతావరణ మార్పులపై సదస్సులో ముఖ్యోపన్యాసం చేసిన ఆయన, చారిత్రక వర్షపాతం నమూనాలు మారిపోతుండటంతో నీటి వనరుల ప్రణాళికలో కొత్త విధానాలను అవలంబించాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే వాతావరణ మార్పుల ప్రభావం కనిపిస్తోందని మంత్రి పేర్కొన్నారు. గత రెండున్నర సంవత్సరా లుగా అనుకూల వర్షాలు కురవడంతో జలాశయాలు నిండుగా ఉండి సాగునీరు, తాగునీటి సరఫరాకు ఇబ్బందులు ఎదురు కాలేదని, అయితే ప్రస్తుత సీజన్‌లో వర్షపాతం లోపం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. జలాశయాల్లో నీటి నిల్వలు ఆశించిన స్థాయిలో లేకపోవడంతో పరిస్థితిని అత్యంత జాగ్రత్తగా నిర్వహిస్తున్నామని చెప్పారు. సూపర్ ఎల్‌నినో ప్రభావంపై అంతర్జాతీయ శాస్త్రీయ అధ్యయనాలను ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తోందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. వర్షాభావ పరిస్థితులు తలెత్తితే ఎదురయ్యే సమస్యలను అధిగమించేందుకు నీటిపారుదల, వ్యవసాయం, తాగునీరు, పౌర సరఫరాల శాఖలు పరస్పర సమన్వయంతో ముందస్తు ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికలను అమలు చేస్తున్నాయని వెల్లడించారు. సంక్షోభం ఏర్పడిన తర్వాత స్పందించడం కాకుండా ముందుగానే చర్యలు తీసుకోవడమే ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు.వాతావరణ అనిశ్చితి కారణంగా నీటి లభ్యత, సాగు విధానాలు, జలాశయాల నిర్వహణలో మార్పులు చోటుచేసుకుంటున్నాయని మంత్రి పేర్కొన్నారు. గత అనుభవాల ఆధారంగా కాకుండా ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నీటి నిర్వహణ వ్యవస్థను రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. శాస్త్రీయ సమాచారంతో జలాశయాల నిర్వహణ, వ్యవసాయ శాఖల మధ్య సమన్వయం, ముందస్తు ప్రణాళికల ద్వారా రైతులకు రక్షణ కల్పించగలమని తెలిపారు. నీటి నిర్వహణ అనేది కేవలం పరిపాలనా అంశం మాత్రమే కాదని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ, ఆహార భద్రత, గ్రామీణాభివృద్ధికి పునాదిగా నిలుస్తుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో నీటి వనరులను సమర్థంగా నిర్వహించడంలో విఫలమైతే వ్యవసాయం, పరిశ్రమలు, పట్టణ తాగునీటి సరఫరా, పెట్టుబడులు, దీర్ఘకాలిక ఆర్థికాభివృద్ధిపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. హైదరాబాద్‌కు గోదావరి, కృష్ణా నదుల నుంచి తాగునీటి సరఫరా దీర్ఘకాలికంగా భద్రంగా ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని మంత్రి తెలిపారు. అయితే భూగర్భ జలాల మట్టం క్రమంగా పడిపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. వర్షపు నీటి సంరక్షణను విస్తృతంగా అమలు చేయడంతో పాటు చెరువులు, జలవనరుల పునరుద్ధ రణకు ప్రాధాన్యం ఇస్తున్నామని, సహజ నీటి మార్గాలను పరిరక్షించడం ద్వారా భవిష్యత్‌లో వరదలు, కరువు పరిస్థితుల ను సమర్థంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంచుతున్నామని మంత్రి వివరించారు.

# విద్యార్థుల భవిష్యత్తు కోసమే ఛాత్రోన్ కి గూంజ్ పోరాటం

**ఛాత్రోన్ కి గూంజ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో**

**నిర్వహించిన నిరాహార దీక్ష కార్యక్రమంలో పాల్గొన్న నారపోగు సుదర్శన్**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి**
ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాహుల్ గాంధీ పిలుపు మేరకు ఛాత్రోన్ కి గూంజ్ కార్యక్రమంలో భాగంగా డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్వర్యంలో నిర్వహించిన నిరాహారదీక్ష లోపాల్గొన్నారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్ యూజీసీ-నెట్ పేపర్ లీకేజీలపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి విద్యార్థులు తల్లిదండ్రులకు క్షమాపణ చెప్పాలి, కేంద్ర విద్యా శాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు మనం చేసే ఈ పోరాటం కేంద్ర విద్యా వ్యవస్థలో మార్పులు తో పాటు ఇతర జాతీయస్థాయి పోటీ పరీక్షల పేపర్ తప్పిదాలకు బాధ్యులైన వారిని పదవుల నుంచి తొలగించాలని శిక్షించాలని డిమాండ్ చేశారు..పేపర్ లీకులు నిరుద్యోగ సమస్య కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా లోక్ సభ విపక్ష నేత రాహుల్ గాంధీ గారు ఇచ్చిన పిలుపులతో విద్యార్థులు యువత దేశవ్యాప్తంగా ఛాత్రోన్ కి గూంజ్ కార్యక్రమంలో భాగస్వామ్యులు అవుతున్నారన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్న కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని తెలిపారు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని దేశవ్యాప్తంగా పారదర్శకమైన పరీక్ష విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# మెదక్ జిల్లా పర్యాటక ప్రదేశాలకు సందర్శించిన నటుడు మంచు విష్ణు



**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 18**
మా అసోసియేషన్ అధ్యక్షుడు సినీ నటుడు మంచు విష్ణు శనివారం ఉదయం ముందుగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వన దుర్గ భవాని మాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.. అనంతరం చారిత్రక నేపథ్యం కలిగిన మెదక్ ఖిల్లాను సందర్శించి దాని చరిత్రను జిల్లా అధికారులను ప్రపంచ అడిగి తెలుసుకున్నారు. అక్కడినుండి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన మెదక్ సీఎస్ఐ కేథడ్రల్ చర్చిని సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.. మన చరిత్ర గురించి పుస్తకాల్లో చదివాం,ఎన్నో విన్నాం కానీ చూసింది చాలా తక్కువ అని సినీ నటుడు మంచు విష్ణు పేర్కొన్నారు.. మనకున్న చరిత్ర 95% ప్రపంచంలో వేరే దేశాలకు ఎవరికి లేదు అన్నారు..ఆ చరిత్రను కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.. ఇక్కడున్న జిల్లా యంత్రాంగం మెదక్ జిల్లాలో ఉన్నటువంటి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ కూడా తయారు చేసినట్టు తెలిపారు.. మెదక్ జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలతో పాటు, చారిత్రిక నేపథ్యం కలిగిన పర్యాటక ప్రాంతాలు ఎన్నో ఉన్నాయి.. వాటిని కాపాడుకోవాలి.. హైదరాబాద్ నుంచి మెదక్ కు కూతవేటు దూరంలో ఉన్న చారిత్రక పర్యాటక ప్రాంతాన్ని చూడకపోవడం సిగ్గుచేటు అనిపించింది అన్నారు. మన చరిత్రను మనం తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది అన్నారు .. భవిష్యత్తులో నేను నటించే సినిమాలో కానీ ప్రొడ్యూస్ చేసే సినిమాలో అయినా మెదక్ నుంచి ఒక సినిమాకు అవకాశం ఇస్తామన్నారు..మా అసోసియేషన్ నుంచి మెదక్ పర్యాటక ప్రాంత అభివృద్ధి కోసం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు తో కలిసి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నగేష్, మెదక్ మున్సిపల్ చైర్మన్ కనుగు రాధిక భూపతి రాజు,మున్సిపల్ కౌన్సిలర్ పాల్గొన్నారు.

# శ్రీ వారాహి నవరాత్రి మహోత్సవాల్లో పాల్గొన్న కేఎల్ఆర్ డిబిఆర్

**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 18 న్యూస్,**
మహేశ్వరం నియోజకవర్గం, రామకృష్ణాపురం డివిజన్ పరిధిలోని శ్రీ వారాహి ప్రత్యంగిరా దేవాలయంలో వైభవంగా జరుగుతున్న శ్రీ వారాహి నవరాత్రి మహోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) గారు మరియు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి గారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ:మహేశ్వరం నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. భక్తిభావం అనేది సమాజంలో శాంతిని, సన్మార్గాన్ని పెంపొందిస్తుందని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతను చాటుతాయని కొనియాడారు.- ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ చిలుక ఉపేందర్ రెడ్డి రామకృష్ణ పురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూన్న గణేష్ నేత టిపిసిసి ప్రచార కమిటీ సభ్యులు సామిడీ గోపాల్ రెడ్డి ఏఎంసీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ తలాటి రమేష్ నేత,ముప్పిడి లింగస్వామి గౌడ్ బొడ్డుపల్లి మహేందర్, దుబ్బాక శేఖర్ జ్ఞానేశ్వర్ యాదవ్,



కర్ణాకర్ రెడ్డి,యాదవ రెడ్డి, పగడాల ఎల్లయ్య,గోవర్ధన్ రెడ్డి,మహమ్మద్, సుదర్శన్,నబీ, రఘు ,రాజు,సైదులు స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

**సిపిఐ డిమాండ్ - పోకల వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు**



**మీడియా టుడే గరిడేపల్లి జూలై 18:**
. రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టుచున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 క్షేత్రస్థాయిలో పరిశీలించి రాజకీయాలకు అతీతంగా, మరియు సర్వేల లీస్ట్ లో పేరుతో అర్హులైన వారికి ఇండ్లు ఇవ్వకుండా కొర్రీలు పెట్టటం సరి కాదని, ఇండ్లు లేని అర్హులైన అందరికి ఇండ్లను ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ రోజు గరిడేపల్లి మండల కేంద్రంలోని తైసీల్దార్ కార్యాలయం ముందు సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో ధర్నా చేసి అనంతరం తహసీల్దార్ శ్రవంతి కి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో గతం లో అధికారం లో వున్న ప్రభుత్వాలు పేదలకు ఇండ్లు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తున్నామని చెప్పి అవి పూర్తి కాకుండానే పాలకులు మారారని ఆయన అన్నారు.ఆ కారణం గా లక్షలమంది పేదలు, వానకు కురిసే, ఎండకు ఎండే ఇండ్లలో బిక్కు బిక్కు మంటూ నివసిస్తున్నారని, తుపాన్ వచ్చిందంటే కుటుంబం మొత్తం వర్షంలోనే వుండే పరిస్థితి వున్నదని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని,ప్రస్తుతం రాష్ట్రంలో అధికారం లో వున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను పేదలకు ఇస్తోందని, అవి అర కొరగా కాకుండా అర్హులైన అందరికి ఇవ్వాలని ఆయన కోరారు.పేదవారికి, అసలు ఇండ్లు లేక నిరాశ్రయులుగా వున్న వారికి ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, ఏఐటీయూసీ జిల్లా నాయకులు త్రిపురం సుధాకర్ రెడ్డి, యడ్ల అంజిరెడ్డి, చిల్లా నరేష్, పిట్టా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల నుంచే గొప్ప విజయాలు సాధ్యం

**మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి**

**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 18**
ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు పెద్ద లక్ష్యాలు నిర్దేశించుకుని క్రమశిక్షణతో కష్టపడితే దేశంలోనే అత్యున్నత స్థానాలను చేరుకోవచ్చని శక్తి, కార్మిక, ఉపాధి, శిక్షణ ఌ ఫ్యాక్టరీలు మరియు గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి అన్నారు.మెదక్ జిల్లా చేగుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ౨బతీవఌటఎ ౨ఎష్త్రశీశ్రీ ఖఱం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి విద్యార్థులకు ఉచిత స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు నేడు నాణ్యమైన విద్యకు కేంద్రాలుగా మారాయని, గ్రామీణ విద్యార్థులు ఐఐటీ, ఐఐఐటీ, మెడికల్, ఇంజినీరింగ్ వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో సీట్లు సాధిస్తున్నారని తెలిపారు. చేగుంట పాఠశాల విద్యార్థులు ఐఐఐటీలో ప్రవేశం పొందడం ఉపాధ్యాయుల నిబద్ధతకు నిదర్శనమన్నారు.ప్రతి విద్యార్థి జీవితంలో స్పష్టమైన లక్ష్యం ఉండాలని, క్రమశిక్షణ, కష్టపడి పనిచేసే అలవాటు విజయానికి మూలమని సూచించారు. ప్రభుత్వం పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందని, సీఎస్ఆర్ నిధులు, స్వచ్ఛంద సంస్థల సహకారం అభినందనీయమన్నారు. విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న సంకల్ప్ సంస్థ సేవలను మంత్రి ప్రశంసిస్తూ, ఉన్నత విద్య అభ్యసించే విద్యార్థులకు అండగా నిలవడం గొప్ప సామాజిక బాధ్యతగా పేర్కొన్నారు. తన తండ్రి వెంకటస్వామి స్ఫూర్తితో సమాజానికి తిరిగి ఇవ్వాలనే భావన ఏర్పడిందని, సంపాదనలో ొంత భాగాన్ని సమాజానికి వెచ్చించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.నేటి పోటీ ప్రపంచంలో విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి కూడా అవసరమని, రాష్ట్ర ప్రభుత్వం అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు, యావీజావీ ద్వారా ఆధునిక నైపుణ్యాలు, విదేశీ భాషా శిక్షణ, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోందని వివరించారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ విద్యార్థులు రాణించాలని సూచించారు.చేగుంట ప్రజల చిరకాల కోరికైన




ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, కళాశాల మంజూరుకు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్‌లు, ౨బతీవఌటఎ మేనేజింగ్ డైరెక్టర్, సంకల్ప్ సంస్థ ప్రతినిధులు, దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, చేగుంట సర్పంచ్, ఉపసర్పంచ్, మార్కెట్ కమిటీ చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణలో భూములను కోల్పోతున్న రైతులకుపరిహారం చెల్లించాలి



**సూర్యాపేట జిల్లా / హుజూర్ నగర్ మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్:**
రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా పట్టా భూములు కోల్పోతున్న రైతులకు తగిన పరిహారం చెల్లించాలని కోరుతూ శనివారం ఆర్ అండ్ బి అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. హుజూర్ నగర్ పడిగ రాయి గుట్ట ఆర్చ్ వద్ద నుండి రామలక్ష్మి పురం గ్రామం వరకు ఆర్.అండ్.బి అధికారులు రైతులకు ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా, పట్టా భూములను సేకరించడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. తమ పూర్వీకుల నుండి వ్యవసాయాన్ని నమ్ముకుని జీవిస్తున్నామని, హుజూర్ నగర్, రామలక్ష్మీ పురం గ్రామంలోని రెవెన్యూ పరిధిలోని వివిధ సర్వే నంబర్లలో చట్టబద్ధమైన పట్టా భూములు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ భూములే తమ కుటుంబాలకు ఏకైక జీవనాధారమని అన్నారు. తామంతా చిన్న మరియు సన్నకారు రైతులమని, ఒక ఎకరం నుండి 5 ఎకరాల వరకు రోడ్ ను అనుకోని ఉన్న రైతులమని చెప్పారు. ప్రస్తుతం హుజుర్ నగర్ పగిడి రాయి గుట్ట ఆర్చ్ దగ్గర రామలక్ష్మిపురం గ్రామం వరకు జరుగుతున్న ప్రధాన రహదారి రోడ్డు వెడల్పు పనులు తమ పట్టా భూముల లోకి వస్తున్నాయనీ, ఈ రోడ్డు విస్తరణ పనుల వల్ల గ్రామానికి చెందిన సుమారు 25 మందికి పైగా రైతులు తమ సొంత భూములను మరియు జీవనోపాధిని కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పుడు డబల్ రోడ్ పేరుతో తమ పట్టా భూములలోకి రోడ్ విస్తరణ చేస్తూ, ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వలేదని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన భూసేకరణ చట్టం ప్రకారం తమకు చట్టబద్ధమైన నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు మర్రి జితేందర్ రెడ్డి, జెట్టి తేజస్, దొంతిరెడ్డి శంబిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బండారు రవి, రాములు, భాగ్యమ్మ, కొప్పుల వెంకటరెడ్డి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# యువ సంగ్రామ సదస్సుకు బాలాపూర్ 62వలి డివిజన్ నాయకుల భారీ తరలింపు

**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 18 న్యూస్,**



మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని సరూర్‌నగర్‌లో నిర్వహించనున్న యువ సంగ్రామ సదస్సుకు బాలాపూర్ 62వ డివిజన్ నుంచి బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, నిరుద్యోగులు , కార్యకర్తలు భారీ సంఖ్యలో బయలుదేరారు.ఈ సందర్భంగా వంగేటి లక్ష్మారెడ్డి, కళ్లెం ఎల్లారెడ్డి, గుండోజి రఘునందన్ చారి, చిగురింత పెద్ద నరసింహారెడ్డి, అత్తాపురం శ్రీనివాసరెడ్డి, జూకంటి సురేష్ గౌడ్, మున్నా, అరవింద్ గౌడ్, హరి గౌడ్, విజయ్, శివ, పాండు, నరేందర్, రవి, పోరెడ్డి వెంకట్ రెడ్డి, సిల్వేరి సాంబశివ, రాళ్లబండి కుమార్ గౌడ్, బద్రి నాయక్, రమేష్ నాయక్, తిరుపతి నాయక్, సత్తార్, అమర్ సింగ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.యువత సమస్యలపై గళమెత్తుతూ, యువతకు ఇచ్చిన హామీల అమలే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ యువ సంగ్రామ సదస్సును విజయవంతం చేసేందుకు బాలాపూర్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా తరలివెళ్లారు.

# 'వర్షాలు తక్కువ.. రైతులు మెట్ట పంటల వైపు దృష్టి సారించాలి"

**శాస్త్రవేత్తల సూచనల ప్రకారం సాగు విధానాలు మార్చుకోవాలి**

**జిల్లాలో ఎల్ నినో వ్యవసాయ శాఖ అవగాహన సదస్సుల ద్వారా విస్తృత ప్రచారం**

**తెలంగాణ రాష్ట్ర, మంత్రివర్యులు కార్మిక, ఉపాధి ,గనుల, పారిశ్రామిక, భూగర్భ వనరుల శాఖ మరియు మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి**




**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 18**
ఎల్ నినో (జూా చీ×చీూ) వాతావరణ పరిస్థితులు ప్రభావం వల్ల ఈ ఏడాది వర్షాలు తక్కువగా నమోదవుతాయని వాతావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్న మేరకు ఈ పరిస్థితుల్లో రైతాంగం సాంప్రదాయ సాగు చేయకుండా, మారుతున్న ప్రకృతి సవాళ్లకు అనుగుణంగా అప్రమత్తం కావాలి. అధిక నీటి వినియోగం ఉండే పంటల జోలికి వెళ్లకుండా, తక్కువ నీటి అవసరాలతో చేతికొచ్చే ప్రత్యామ్నాయ మెట్ట పంటల వైపేదృష్టి సారించాలని తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు, కార్మిక, ఉపాధి ,గనుల, పారిశ్రామిక, భూగర్భ వనరుల శాఖ మరియు మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామిఅన్నారు.శనివారం మెదక్ నియోజకవర్గ పరిధిలోని చేగుంట మండలంలో మంత్రి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక రైతు వేదికలో ఎల్ నినో (జూా చీ×చీూ) వ్యవసాయ శాఖ అవగాహన సదస్సులో మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల పక్షపాతి అని, ఇప్పటికే 'రైతు భరోసా' అందించి అన్నదాతలకు అండగా నిలిచామని స్పష్టం చేశారు. మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా శాస్త్రవేత్తల సూచనలను పాటిస్తూ సాగు విధానాల్లో మార్పులు చేసుకోవడం అత్యంత ఆవశ్యకమని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు జిల్లాలో అనుకున్నంత వర్షపాత నమోదు కాలేదని భూగర్భ జలాలు వరి పంటకు అనుకూలంగా లేకపోవడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం మొదటి నుంచి ఎల్ నినో ప్రభావం ఉంటుందని రైతులకు విస్తృత ప్రచారం కల్పించిందన్నారు. అవగాహన లేమితో వరి పంటను పండిస్తున్నారని ఇప్పటికైనా ప్రత్యామ్నాయ ఆరుతడి పంటలపై మొగ్గు చూపాలన్నారు. అంతకుముందు రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు చేయాలంటే వారికున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారుకోతులు బెడద ఎక్కువగా ఉందని, ఆరుతడి పంటలపై సబ్సిడీ విషయంలో సానుకూల దృష్టితో వ్యవహరించాలని మా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా రైతులు సమావేశ వేదికగా తమ వాదనలను మంత్రివర్యులకు విన్నవించారు. జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ..వరి వద్దు ప్రత్యామ్నాయ పంటలే ముద్దు అని నినాదంతో జిల్లాలో రైతులకు విస్తృత ప్రచారం కల్పిస్తున్నామని ఇప్పటికే అనేక సదస్సులలో రైతులకు చెప్పడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఆదేశించిన మేరకు జిల్లాలోని అన్ని రైతు కేన్ వేదికలలో ఎల్ నేను అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు వివరించారు. రైతులందరూ వ్యవసాయ శాఖ సలహాలు సూచనలు పాటిస్తూ ప్రత్యామ్నాయ పంటలపై మొగ్గు చూపాలని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో బావయ్య, డి డబ్ల్యు ఓ హేమ భార్గవి, జిల్లా వ్యవసాయ అధికారి, ప్రజా ప్రతినిధులు, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి ఆర్థిక సాయం

**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 18**



రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డు కోమటిపల్లి గ్రామానికి చెందిన కొత్తపల్లి సిద్ధరాములు మృతి చెందారు. ఈ విషయం రెండో వార్డు కౌన్సిలర్ కుక్క ప్రవీణ్ ద్వారా తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి, కౌన్సిలర్ ద్వారా మృతుడి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులు మనోధైర్యం కోల్పోకుండా ఉండాలని, పార్టీ తరపున అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పచ్చుంటి రాజయ్య, మాంగ్య, గట్టు యాదగిరి, జాన్ తదితరులు పాల్గొన్నారు.

## కంఠరెడ్డి తిరుపతిరెడ్డిని కలిసిన సుతార్‌పల్లి బీఆర్ఎస్ నాయకులు

**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 18**



బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంఠరెడ్డి తిరుపతిరెడ్డిని శనివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో సుతార్‌పల్లి గ్రామ బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కంఠరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. పార్టీ శ్రేణులు గ్రామస్థాయిలో ప్రజలకు మరింత చేరువ కావాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు మండల మాజీ అధ్యక్షుడు బానప్పగారి. నర్సారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాణిక్యరెడ్డి, నాయకులు బిక్షపతి, సుధాకర్‌రెడ్డి, సుతార్ పల్లి గ్రామ సీనియర్ నాయకులు ఏర్పుల స్వామి, అక్కల స్వామి, సిద్ధరాములు, పులిమామిడి ఏసు తదితరులు పాల్గొన్నారు.

## రమణమూర్తి పై దాడిని నిరసిస్తూ శాంతి నిరసన తెలియజేసిన నాయకులు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మీడియా టుడే;**



-ఇల్లందులో విజయ్ విహారం రమణమూర్తి పై జరిగిన దాడిని ఖండిస్తూ కేశవ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని తెలియజేస్తూ శాంతియుత నిరసన కార్యక్రమం చేయడం జరిగింది రమణమూర్తి పై బీఆర్కే టికెట్ చానల్లో రమణ మూర్తి ఒక పేపర్లో వచ్చిన కటింగ్ చూపిస్తూ మాట్లాడుతున్న సమయంలో ఒక హిందూ మతోన్మాది ఒక గుండా ఏమి చేయాలని అర్థం కాక వివేక్షణ లేక రమణ మూర్తి ఏమి చెప్తున్నాడో సరిగా వినకుండా కృష్ణుని బొమ్మ తీసి నరేంద్ర మోడీ బొమ్మని పెట్టి చూపించడం హిందువుల యొక్క మనోభావాలు దెబ్బతిన్నాయి అనుచుండగానే ఈ మతోన్మాది రమణమూర్తి పై చెప్పుతో కొట్టడం చాలా చాలా దారుణమైన విషయం అతనిపై కేసు పెట్టి18,07,2026, వరకు అరెస్టు చేయలేదు అంటే ఈ ప్రభుత్వం ఈ పోలీసు వ్యవస్థ ఎవరికోసం పనిచేస్తుందో ఆలోచించాల్సిన అవసరం ఉంది ఒక దుర్మార్గుడు చేసినటువంటి అరాచకత్వాన్ని ప్రజలు ప్రజాస్వామిక వాదులు మేధావులు ఎందరో కౌంటర్ చేస్తూ ఆ ద్రోహిని అరెస్టు చేయాలని చెప్తున్నప్పటికీ నేటికీ అరెస్టు చేయలేదు ఇకనైనా వెంటనే స్పందించి అరెస్టు చేయాలని ప్రజాసంఘాలుగా మేము ఈరోజు నిరసన కార్యక్రమం చేస్తూ వెంటనే అరెస్ట్ చేయాలని తీర్మానించడం జరిగింది ఇందులో పాల్గొన్న వాళ్లు 1, జై భారత్ బీసీ పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షులు వెలిమిచెట్టి వీరన్న 2, ఎన్ , మోహన్ రావు 3, టి, శ్రీనివాసరావు 4,ఎ వసంతరావు 5, ఆర్ , బి , జె, రాజు 6, దానసరి రామ్మూర్తి 7,ఎ, సుధీర్ 8, నాగేశ్వరరావు 9,, వెంకటేశ్వరరావు కెవిపిఎస్ 10 నరసయ్య ,11 కౌసల్య 12,స్త్ర, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## కూరగాయల మార్కెట్‌ను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్



**మంథని జూలై 18 (మీడియా టుడే):**
మంథని మున్సిపల్ పరిధిలోని బొక్కల వాగు కట్టపై తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కూరగాయల మార్కెట్‌ను శనివారం మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మార్కెట్‌లోని వ్యాపారులతో సమావేశమై వారికి అవసరమైన సౌకర్యాలపై చర్చించి వ్యాపారులకు కావలసిన వసతుల కల్పన పై హామీ ఇచ్చారు. ప్రజలకు, వ్యాపారులకు మరింత అనుకూలంగా ఉండేలా అన్ని విధాల చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.
అలాగే మార్కెట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, చెత్తను బయట వేయకుండా మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి అందజేయాలని సూచించారు. స్వచ్ఛత, అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు, వ్యాపారులు అందరూ సహకరించాలని ఆయన కోరారు.

## రాఘవాపురంలో పత్తి వేసిన వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన ఏఈఓ

**మీడియా టుడే, జూలై18/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రాఘవాపురం గ్రామంలో అధిక సాంద్రత పద్ధతిలో పత్తిని సాగు చేసిన చిలుముల నర్సింహారెడ్డి వ్యవసాయ క్షేత్రాన్ని పల్లెర్ల క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారి ముప్పిడీ అనిల్ కుమార్ శనివారం రోజు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు రైతులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు.

## జలమే జీవనాధారం ప్రతి నీటి బొట్టును కాపాడుదాం దేగాంలో జల సిరి గ్రామ సభ



**భైంసా జూలై 18 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**
మండలంలోని దేగాం గ్రామపంచాయతీ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జల సిరికార్యక్రమంలో భాగంగా గ్రామ సభ సమావేశాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి గ్రామ సర్పంచ్ సిరం సుష్మ రెడ్డి అధ్యక్షత వహించారు. సమావేశంలో గ్రామపంచాయతీ కార్యదర్శి, పవార్ విజయ్ కుమార్, ఏపీఓ, స్పెషల్ ఆఫీసర్, ఏఈఓ, పీఎస్, జీపీఓ, ఎఫ్ఏతో పాటు సంబంధిత శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు, యువకులు, ప్రజాప్రతినిధులు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో అధికారులు జల సిరి కార్యక్రమం ముఖ్య ఉద్దేశాలను గ్రామ ప్రజలకు వివరించారు. గ్రామంలో భూగర్భ జలాల స్థాయిని పెంపొందించేందుకు చేపట్టాల్సిన చర్యలు, వర్షపు నీటిని వృథా కాకుండా నిల్వ చేసే విధానాలు, చెరువులు, కుంటలు, కాలువల పరిరక్షణ, ఇంకుడు గుంతల ఏర్పాటు, నీటి వనరుల అభివృద్ధి, నీటి వినియోగంలో మితవ్యయం వంటి అంశాలపై సవివరంగా చర్చించారు. వ్యవసాయ రంగంలో నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించడం, వర్షాధార ప్రాంతాల్లో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం, ప్రతి ఇంటి వద్ద వర్షపు నీటి సంరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా గ్రామాన్ని జలసంపన్నంగా తీర్చిదిద్దవచ్చని అధికారులు పేర్కొన్నారు. జల సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. గ్రామ ప్రజలు కూడా తమ అభిప్రాయాలు, సమస్యలు, సూచనలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వాటిని పరిగణనలోకి తీసుకుని గ్రామ అవసరాలకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేస్తామని అధికారులు తెలిపారు. గ్రామాభివృద్ధికి ప్రతి కుటుంబం సహకరించాలని, జల వనరుల పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని స్పష్టం చేశారు. సమావేశం ముగింపులో జలమే జీవనాధారం ప్రతి నీటి బొట్టును కాపాడుకుందాం అనే నినాదంతో గ్రామ ప్రజలు, అధికారులు, రైతులు, యువకులు కలిసి జల సంరక్షణ ప్రతిజ్ఞ చేశారు. నీటిని పొదుపుగా వినియోగించడం, వర్షపు నీటిని సంరక్షించడం, భూగర్భ జలాలను పెంపొందించేందుకు కృషి చేయడం, గ్రామంలో ప్రతి నీటి వనరును కాపాడడం కోసం అందరూ కలిసి పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, మహిళా సంఘాల సభ్యులు, యువకులు, ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అధికారులు జల సంరక్షణపై అవగాహన పెంపొందించడం ద్వారా భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించవచ్చని పేర్కొన్నారు.

## నిరుపేద దళిత మహిళ భూములపై మాఫియా కన్ను

### తప్పుడు దరఖాస్తులను తిరస్కరించాలని డిమాండ్!

**జేడి మల్లంపల్లి, జూలై 18:(మీడియా టుడే )**
మండలంలోని మహమ్మద్‌గౌస్‌పల్లి గ్రామానికి చెందిన కన్నం సౌందర్య అనే నిరుపేద దళిత మహిళకు చెందిన విలువైన పట్టా భూములను అక్రమంగా దక్కించుకునేందుకు కొందరు కుట్రలు పన్నుతున్నారని, ఆ భూములను ఇతరుల పేరిట రిజిస్ట్రేషన్ చేయవద్దని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ప్రజా సంఘాల జేఏసీ ములుగు జిల్లా చైర్మన్ ముంజాల బిక్షపతి గౌడ్, ప్రముఖ న్యాయవాది కలకోటి మహేందర్, హనుమకొండ జిల్లా జేఏసీ చైర్మన్ మాదాసి సురేష్‌లు బాధిత కుటుంబ సభ్యులతో కలిసి డిప్యూటీ తహసిల్దార్ మమతను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మండలంలోని వివిధ గ్రామాల్లో కన్నం సౌందర్య పేరు మీద విలువైన పట్టా భూములు ఉన్నాయని, అయితే ఆ వివరాలు ఆమెకు కానీ, ఆమె కుటుంబ సభ్యులకు కానీ తెలియకుండానే కొందరు తప్పుడు పత్రాలు సృష్టించారని ఆరోపించారు. సదరు భూములను కాజేయాలనే దురాశతో, బాధిత కుటుంబం ఎవరికీ అమ్మకపోయినా.. కొందరు అక్రమార్కులు సాదా బైనామా కింద తప్పుడు దరఖాస్తులు చేసుకున్నారని మండిపడ్డారు. నిరుపేద దళితుల భూములను లాక్కోవాలని చూస్తున్న వారి దరఖాస్తులను అధికారులు వెంటనే తిరస్కరించాలని డిమాండ్ చేశారు. బాధితురాలికి న్యాయం చేస్తూ ఆ భూములను కన్నం సౌందర్య, ఆమె కుటుంబీకుల పేరుతోనే పట్టా చేసి, తక్షణమే కొత్త పట్టాదారు



పాసుపుస్తకాలు జారీ చేయాలని వారు కోరారు. లేనిపక్షంలో నిరుపేద కుటుంబానికి అండగా పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు మాదాసు జితేందర్, నల్లబెల్లి మేఘంతో పాటు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కానిస్టేబుళ్లు, హోంగార్డుల సమస్యల పరిష్కారానికి ఎస్పీ దర్బార్

### - సిబ్బంది సంక్షేమమే పోలీసు శాఖ ప్రాధాన్యం జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల,





**నిర్మల్, జూలై 18 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**
పోలీసు సిబ్బంది సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్న నిర్మల్ జిల్లా పోలీసు శాఖ, కానిస్టేబుళ్లు, హోంగార్డుల సమస్యలను నేరుగా తెలుసుకుని వెంటనే పరిష్కరించేందుకు ప్రత్యేక దర్బార్ నిర్వహించింది. శనివారం ఉదయం నిర్మల్ జిల్లా పోలీసు ఆర్మ్‌డ్ రిజర్వ్ (ఏఆర్) హెడ్‌క్వార్టర్స్‌లో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ ఆధ్వర్యంలో కానిస్టేబుళ్లు, హోంగార్డులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు వారాంతపు పరేడ్‌ను పరిశీలించిన ఎస్పీ అనంతరం సమావేశమయ్యారు. సమావేశంలో కానిస్టేబుళ్లు, హోంగార్డులు విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న ఇబ్బందులతో పాటు వ్యక్తిగత సమస్యలను జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. వాటిని ఓర్పుగా ఆలకించిన ఎస్పీ, సంబంధిత అధికారులకు సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి పోలీసు ఉద్యోగి శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. మద్యం, బెట్టింగులు, మాదకద్రవ్యాలు వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. విధి నిర్వహణలో గానీ, వ్యక్తిగత జీవితంలో గానీ ఒత్తిళ్లు ఎదురైనా ఆత్మహత్య వంటి తీవ్ర నిర్ణయాలకు పాల్పడకుండా, ఉన్నతాధికారులు లేదా సహచరులతో మాట్లాడి సమస్యలకు పరిష్కారం కనుగొనాలని సూచించారు. అదేవిధంగా కుటుంబ సభ్యులకు తగిన సమయం కేటాయిస్తూ వారి సంక్షేమాన్ని కూడా దృష్టిలో ఉంచుకోవాలని చెప్పారు. ముఖ్యంగా మహిళా హోంగార్డులు, మహిళా పోలీసు సిబ్బంది తమకు ఎదురయ్యే ఎలాంటి సమస్యలైనా నిర్భయంగా అధికారుల దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి జిల్లా పోలీసు శాఖ పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐలు రామ్ నిరంజన్ రావు (అడ్మిన్), శేఖర్, రామకృష్ణ, ఆర్.ఎస్.ఐలు, ఏఆర్ పోలీసు సిబ్బంది, హోంగార్డులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ నిర్వహించిన ఈ దర్బార్ ద్వారా సిబ్బందిలో నూతన ఉత్సాహం నెలకొన్నట్లు పోలీసు వర్గాలు పేర్కొన్నాయి.

## వర్షాలుతక్కువరైతులుమెట్టపంటలవైపుదృష్టిసారించాలి

### శాస్త్రవేత్తలసూచనలప్రకారం సాగువిధానాలుమార్చుకోవాలి

### కూసుమంచిమండలపర్యటనలోమంత్రి పొంగులేటి - రూ4.61కోట్లపనులకు శంకుస్థాపన.చెక్కుల పంపిణీ

**నేలకొండపల్లి జూలై 18 వీడియో టుడే ప్రతినిధి**
ఎల్ నినో ప్రభావంవల్లఈ ఏడాదివర్షాలుతక్కువగా నమోదవుతాయని వాతావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారని, ఈపరిస్థితుల్లోరైతాంగంసాంప్రదాయ సాగు మొండిపట్టు వీడి, మారుతున్న ప్రకృతి సవాళ్లకు అనుగుణంగా అప్రమత్తం కావాలని, అధిక నీటి వినియోగం ఉండే పంటల జోలికి వెళ్లకుండా, తక్కువ నీటి అవసరాలతో చేతికొచ్చే ప్రత్యామ్నాయ మెట్ట పంటల వైపే దృష్టి సారించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చెప్పారు. శనివారం పాలేరునియోజకవర్గ పరిధిలోని కూసుమంచి మండలంలో మంత్రి,జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి విస్తృతంగా పర్యటించారు. మండల పర్యటనలో భాగంగా మంత్రి,పలుచోట్ల శంకుస్థాపనలు చేశారు. మల్లాయిగూడెంలో రూ. 2.52 కోట్లతో పెరికసింగారం ఎన్ఎస్పీ కెనాల్ నుంచి భగవాన్ తండా మీదుగా మల్లాయిగూడెం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు, రూ. 20 లక్షలతో నిర్మించే గ్రామ పంచాయతీ కార్యాలయ భవనానికి భూమిపూజ చేశారు. అనంతరం కోక్యా తండాలో రూ. 1.69 కోట్లతో లింగారం తండా నుంచి లోక్యా తండా ఎన్ఎస్పీ కాలువ వరకు నిర్మించే బీటీ రోడ్డు పనులకు, అగ్రహారంలో రూ. 20 లక్షలతో నిర్మించనున్న పంచాయతీ భవనానికి శంకుస్థాపనలు చేశారు. అనంతరం కూసుమంచిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు మంత్రి చేతుల మీదుగా సంక్షేమ చెక్కుల పంపిణీ జరిగింది. మండల వ్యాప్తంగా 66 మందికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అదేవిధంగా వివిధ అనారోగ్య కారణాలతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న 111 మంది బాధితులకు రూ. 35.16 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల పక్షపాతి అని, ఇప్పటికే 'రైతు భరోసా'అందించిఅన్నదాతలకు అండగా నిలిచామని స్పష్టం చేశారు. మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా శాస్త్రవేత్తల సూచనలను పాటిస్తూ సాగు విధానాల్లో మార్పులు చేసుకోవడం అత్యంత ఆవశ్యకమని అన్నారు. ప్రజాప్రభుత్వం పేదవారికి అండగా పనిచేస్తున్నదని మంత్రి తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్నబియ్యం, కొత్త రేషన్ కార్డుల జారీ చేశామన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ళు



ఇచ్చామని, రెండో విడత ఇందిరమ్మ ఇళ్ళు త్వరలో ఇస్తామని, మూడో, నాలుగో విడతల ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని,అర్హులైన ప్రతిఒక్క కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ళు వస్తాయని మంత్రి చెప్పారు. రైతు భరోసా ఎకరాకు 6 వేలు రైతుల ఖాతాల్లో జమచేశామన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజలకు కావాల్సిన అన్ని మౌళిక వసతుల కల్పన చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, హౌజింగ్ పిడి శ్రీనివాస్, కూసుమంచి మండల తహసీల్దార్ సైదులు, ఎంపిడివో సిలార్ సాహెబ్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పల్లెర్ల చేనేత సహకార సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పొడుగు వెంకటేశం

### ఘనంగా సత్కరించిన మండల పద్మశాలి సంఘం

**మీడియా టుడే, జూలై18/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామం పల్లెర్ల చేనేత సహకార సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన పొడుగు వెంకటేశంని శనివారం రోజు మండల పద్మశాలి సంఘం తరుపున శాలువతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల ప్రధాన కార్యదర్శి గాడిపల్లి ఉదయ్ కుమార్ , కోరటికల్ మాజీ సర్పంచ్ పెండెం పురుషోత్తం , రహీంఖాన్ పేట చేనేత సహకార సంఘం అధ్యక్షులు శ్రీరాముల భావన ఋషి , ఉపాధ్యక్షులు హరీష్ , కార్యదర్శి తాటి లక్ష్మణ్ , కోశాధికారి రెగోటి భారతి పాండురంగం , డైరెక్టర్లు గంజి విజయలక్ష్మి , నరహరి , లక్ష్మీనర్సు , మురళీ కృష్ణ , సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు .



# పత్తిలో అధిక సాంద్రత నాటే విధానంలో అధిక దిగుబడులు పొందవచ్చు

## ఆత్మకూరు(ఎం)మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముప్పిడి అశోక్ కుమార్ బి. ఎస్సీ(అగ్రి)





**మీడియా టుడే, జూలై18/ఆలేరు ఆర్సీ:** తెలంగాణ రాష్ట్రంలో పత్తి ప్రధాన వాణిజ్య పంట. ప్రతి సంవత్సరం సుమారు 45--50 లక్షల ఎకరాలలో పత్తి సాగు జరుగుతోంది. పత్తి సాగుకు లోతైన, అధిక నీటి నిల్వ సామర్థ్యం కలిగిన నల్ల నేలలు అత్యంత అనుకూలమైనవి. అయినప్పటికీ, రాష్ట్రంలో తేలికపాటి ఎర్ర నేలలు మరియు మధ్యస్థ నేలలలో కూడా పత్తి విస్తృతంగా సాగు చేస్తున్నారు.ఇటీవలి కాలంలో వాతావరణ మార్పులు,కూలీల కొరత, సాగు వ్యయాల పెరుగుదల, గులాబీ రంగు కాయ తొలుచు పురుగు ఉధృతి, అధిక శాఖీయ పెరుగుదల వంటి కారణాల వల్ల పత్తి దిగుబడులు ఆశించిన స్థాయిలో రావడం లేదు.ఈ పరిస్థితులను అధిగమించి, ముఖ్యంగా తేలికపాటి మరియు మధ్యస్థ నేలల్లో అధిక దిగుబడులు సాధించేందుకు అధిక సాంద్రత పత్తి సాగు విధానం (హెచ్.డి.పి.ఎస్)ను శాస్త్రవేత్తలు రైతులకు పరిచయం చేసింది. ఈ విధానంలో సాధారణ పద్ధతితో పోలిస్తే ఎకరాకు మొక్కల సంఖ్యను పెంచి, మొక్కల ఎదుగుదలను నియంత్రించడం ద్వారా అధిక దిగుబడులు సాధించే అవకాశం ఉంటుంది.అధిక సాంద్రత పత్తి సాగు అంటే ఏమిటీ?అధిక సాంద్రత పత్తి సాగు (హెచ్.డి.పి.ఎస్) అనేది ఒకే విస్తీర్ణంలో సాధారణ పద్ధతితో పోలిస్తే ఎక్కువ సంఖ్యలో మొక్కలను నాటి, వాటి శాఖీయ పెరుగుదలను నియంత్రించి, అధిక సంఖ్యలో కాయలు ఏర్పడేలా చేసే శాస్త్రీయ సాగు విధానం.ఈ విధానంలో మొక్కలు త్వరగా పూత మరియు కాయల దశలోకి ప్రవేశించి, పంట సమానంగా ఎదుగుతుంది. ఫలితంగా పంట త్వరగా పరిపక్వానికి చేరుకొని, తక్కువ వ్యవధిలోనే అధిక దిగుబడులు మరియు మెరుగైన నాణ్యత గల పత్తిని పొందే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా తేలికపాటి మరియు మధ్యస్థ నేలల్లో ఈ పద్ధతి ద్వారా సాధారణ సాగుతో పోలిస్తే మెరుగైన ఉత్పాదకతను సాధించవచ్చు. హెచ్.డి.పి.ఎస్ కు అనువైన హైబ్రిడ్లు: హెచ్.డి.పి.ఎస్ లో తక్కువ శాఖీయ పెరుగుదల, త్వరగా పరిపక్వత, సమకాలీన కాయల ఏర్పాట్లు, అధిక పీచు నాణ్యత, మంచి కాయల తెరుచుకునే లక్షణాలు కలిగిన హైబ్రిడ్లను మాత్రమే ఎంపిక చేయాలి.ప్రో.జయశంకర్ తెలంగాణ అగ్రి యూనివర్సిటీ పరిశీలనల్లో ఎన్.సి.ఎస్-2778 బి.టి2(అర్మిత), ఎన్.సి.ఎస్-7788 బి.టి2 (విన్నర్), ఎన్.సి.ఎస్-927 బి.టి2 (సిరి) వంటి హైబ్రిడ్లు మంచి ఫలితాలు చూపాయి.సిఫార్సు చేసిన మొక్కల సాంద్రత: 90 ఐ 15 సెం.మీ విత్తన దూరంలో 29,040 మొక్కలు/ఎకరా,90 ఐ 20 సెం.మీ విత్తన దూరంలో 22,338 మొక్కలు/ఎకరా ,90 ఐ 22.5 సెం.మీ విత్తన దూరంలో 19,360 మొక్కలు/ ఎకరా,ఈ విధానం ద్వారా పైన తెలిపిన మొక్కల సాంద్రత ఉంటుంది.మొక్కల ఎదుగుదల నియంత్రణ: అధిక సాంద్రత పత్తి సాగులో మొక్కల మధ్య దూరం తక్కువగా ఉండటం వల్ల మొక్కల మధ్య కాంతి, పోషకాలు మరియు నీటి కోసం పోటీ ఎక్కువగా ఉంటుంది. ఈ పరిస్థితిలో మొక్కలు అధిక శాఖలు, ఆకులు పెంచి ఏపుగా పెరిగే అవకాశం ఉంది. అందువల్ల పెరుగుదల నియంత్రణ అత్యంత ముఖ్యమైన యాజమాన్య ప్రక్రియ అధిక వర్షాల వలన మొక్క శాఖీయ పెరుగుదల ఎక్కువ ఉన్నచో చమత్కార్ (మెపిక్వాట్ క్లోరైడ్ 5% ఏఎస్) ను విత్తిన 45 రోజుల తరువాత 1.0మీ.లి/లీటర్, విత్తిన 65 రోజుల తరువాత 1.5 మీ.లి/లీటర్,తప్పని పరిస్థితుల్లో విత్తిన 85 రోజుల తరువాత పంట శాఖీయ పెరుగుదల ఎక్కువ ఉంటే 1.5మీ.లి/లీటర్ ఉపయోగించాలి.తద్వారా శాఖీయ పెరుగుదల తగ్గి, పూత,కాయల వృద్ధికి అనుకూలంగా మారి అధిక దిగుబడులు పొందే అవకాశం ఉంది.

**హెచ్ డి పి ఎస్ ప్రయోజనాలు:**
హెచ్ డి పి ఎస్ విధానంలో పత్తి సాగు వల్ల ఎకరాకు మొక్కల సంఖ్య ఎక్కువ ఉండడం వలన కలుపు సమస్య తగ్గడంతో పాటు భూమి, నీరు, ఎరువులు వంటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవచ్చు. మొక్కల ఎత్తు నియంత్రణలో ఉండడం వలన, గాలివానల కారణంగా పంట పడిపోవడం కూడా తగ్గుతుంది. ఈ విధానంలో పంట త్వరగా పరిపక్వతకు చేరుకోవడంతో పాటు అధిక దిగుబడి సాధించే అవకాశం ఉంటుంది.ఈ విధానంలో పంటకాలం డిసెంబర్ మొదట్లోనే పూర్తి అవుతునందున గులాబీ రంగు పురుగు(పి.బి. డబ్ల్యూ)ఉధృతిని అరికట్టవచ్చు,ఒకేసారి పత్తి పరిపక్వతకు రావడం వల్ల యాంత్రిక కోతకు అనుకూలంగా ఉంటుంది. ఫలితంగా సాగు వ్యయం తగ్గి, రైతులకు అధిక నికర ఆదాయం లభించే అవకాశాలు పెరుగుతాయి .ముగింపు: మారుతున్న వాతావరణ పరిస్థితులు, పెరుగుతున్న సాగు వ్యయాలు, కూలీల కొరత వంటి సవాళ్ల నేపథ్యంలో అధిక సాంద్రత పత్తి సాగు విధానం (హెచ్.డి.పి.ఎస్) పత్తి సాగులో ఒక శాస్త్రీయ, లాభదాయకమైన ప్రత్యామ్నాయంగా నిలుస్తోంది. ఈ విధానంలో భూమి, నీరు, ఎరువులను సమర్థవంతంగా వినియోగించి, తక్కువ కాలంలో అధిక దిగుబడిని సాధించే అవకాశం ఉంది. అయితే, ఆశించిన ఫలితాలు పొందాలంటే సిఫార్సు చేసిన హైబ్రిడ్, మొక్కల సాంద్రత, సమతుల్య పోషక యాజమాన్యం, మొక్కల ఎదుగుదల నియంత్రణ, సమగ్ర చీడపీడల నిర్వహణ మరియు సరైన సమయంలో వ్యవసాయ పనులను తప్పనిసరిగా చేపట్టాలి. వ్యవసాయ శాఖ మరియు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సిఫార్సులను అనుసరించి హెచ్.డి.పి.ఎస్ ను అమలు చేస్తే రైతులు అధిక దిగుబడి, మెరుగైన నాణ్యత, తక్కువ సాగు వ్యయంతో అధిక ఆదాయాన్ని పొందగలరు. అంటున్నయాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం వ్యవసాయ విస్తరణ అధికారి ముప్పిడి అశోక్ కుమార్, బి.ఎస్సీ(అగ్రి) రైతులకు సూచనలు ఇచ్చారు.

## జై భారత్ రమణమూర్తిపై దాడి చేసిన నిందితున్ని వెంటనే

# అరెస్టు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### అభ్యుదయ వాదులు, మేధావుల మీద జరుగుతున్న దాడులను ఖండించండి

### కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం పిలుపు

**మీడియా టుడే, జూలై18/ఆలేరు ఆర్సీ:** హిందూ ఆధ్యాత్మిక వేత్త, రచయిత మరియు సామాజిక విశ్లేషకుడు, జై భారత్ రమణమూర్తిపై ఒక టెలివిజన్ చర్చ కార్యక్రమంలో జరిగిన భౌతిక దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే నిందితున్ని అరెస్టు చేసి చట్టపరంగా శిక్షించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ , మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, దళిత సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలో మేధావుల పైన, రచయితల పైన, అభ్యుదయ వాదుల పైన జరుగుతున్న దాడులను, హత్యలను ప్రజాతంత్ర వాదులు పెద్ద ఎత్తున ఖండించాలని,వాటినిఎదుర్కోవాలని వారు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కెవిపిఎస్ ఆధ్వర్యంలో రమణమూర్తి దాడిని నిరసిస్తూ " నిరసన" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పౌరుడికి భావ ప్రకటనా స్వేచ్ఛ భారత రాజ్యాంగం కల్పించిన మౌలిక హక్కు అని అన్నారు. సమాజంలో ప్రతి పౌరుడు తమకు నచ్చిన నచ్చని విషయాలను తెలియజేసే అవకాశం ఉన్నదని అలాంటి భిన్నాభిప్రాయాలను హింసతో కాకుండా చర్చల ద్వారా ఎదుర్కోవాలని తెలిపారు. ప్రజాస్వామ్యంలో విమర్శలను సహించే సంస్కృతి మనువాద బిజెపి పరిపాలనలో రోజురోజుకు దిగజారుతుందని ఆవేదన వెలిబుచ్చారు. రమణమూర్తిపై జరిగిన దాడిపై పోలీసులు చట్టప్రకారం విచారించి వాస్తవాలను నిర్ధారించి బాధ్యులపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో రచయితలు , పాత్రికేయులు , కళాకారులు , మేధావులు భయాందోళనలు లేకుండా తమ అభిప్రాయాలను వ్యక్తపరిచే వాతావరణాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. సమాజంలో మత విద్వేషాలు, హింస, అసహనం పెరగకుండా ప్రతి పౌరుడు రాజ్యాంగ విలువలను గౌరవించాలని, అన్ని మతాల పట్ల పరస్పర గౌరవం, శాంతి, సామరస్యాన్ని పాటించాలని వారు పిలుపునిచ్చారు. ప్రజల మధ్య ద్వేషాన్ని రెచ్చగొట్టే చర్యలను ఎవరు చేపట్టిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జై భారత్ రమణమూర్తిపై భౌతిక దాడికి తెగబడ్డ నిందితుని వెంటనే అరెస్టు చేయాలని లేకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో పిఎంసి రాష్ట్ర కన్వీనర్ సురుపంగ శివలింగం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ లింగం, శక్తి మిషన్ జిల్లా అధ్యక్షులు కర్తాల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటికల దేవేందర్, జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి దయ్యాల నర్సింహ, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎండి కౌసర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండ అశోక్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గంధమల్ల మాతయ్య,ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఈర్ల రాహుల్, జిల్లా విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు నల్ల కృష్ణ, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నాగారం శంకర్, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు అందే సాయి, తదితరులు పాల్గొన్నారు.

# గోద్మేగాంలో గ్రామసభ - వనమహోత్సవం నిర్వహణ





**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం జులై18** పిట్లం మండలం గోద్మేగాం గ్రామంలో శుక్రవారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామసభతో పాటు వనమ హోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన గ్రామసభలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (యస్ ఐ ఆర్ ), 16వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం, ఘన వ్యర్థాల నిర్వహణ, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక ( జి పి డి పి )అంశాలపై విస్తృతంగా చర్చించారు. గ్రామ అభివృద్ధికి చేపట్టాల్సిన పనులు, పారిశుధ్య నిర్వహణ, ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పన, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని నిర్ణయించారు. గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములై తమ సూచనలు, సలహాలు అందించాలని అధికారులు కోరారు.అనంతరం వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ పట్లోళ్ల శృతిక సాయినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రతి ఇంటికి ఆరు మొక్కలను పంపిణీ చేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు మరియు ఇతర సంస్థల ఆవరణల్లో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పచ్చదనాన్ని పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణే వనమహోత్సవం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి కుటుంబం పంపిణీ చేసిన మొక్కలను నాటి సంరక్షించాలని, మొక్కలను పెంచడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని సూచించారు.ఈ కార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్ పట్లోళ్ల శృతిక సాయినాథ్ రెడ్డి, ఉప సర్పంచ్ దూదేకుల సలీం, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, యువకులు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డిసెంబర్ నాటికి అందుబాటులోకి 100 పడకల ఏరియా ఆసుపత్రి



**మీడియా టుడే ,ఇల్లెందు :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు పట్టణంలోని జీకే కాలనీలో నిర్మాణంలో ఉన్న 100 పడకల నూతన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి భవనాన్ని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శనివారం సందర్శించి నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా టీజీఎంఐడీసీ అధికారులు ఆసుపత్రి నిర్మాణ పనులు ప్రణాళిక ప్రకారం వేగంగా కొనసాగుతున్నాయని, ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి చేసి ప్రభుత్వానికి అప్పగించేలా చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే కోరం కనకయ్య, డీసీహెచ్ఎస్ డాక్టర్ రవిబాబుతో కలిసి నిర్మాణ పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రి నిర్మాణంలో నాణ్యత ప్రమాణాల్లో ఎలాంటి రాజీ పడకుండా పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రి భవనాన్ని నిర్ణీత గడువులోగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు, డీసీహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హర్షవర్ధన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బోళ్ల సూర్యం, , పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప, కాంగ్రెస్ నాయకులు చల్లా శ్రీనివాస్, తాటి బిక్షం, పడగల నవీన్, ఎం.డి. యాకూబ్, ఉల్లంగి సతీష్, శివరాత్రి ఎల్లయ్యతో పాటు టీజీఎంఐడీసీ డీఈ, ఏఈ, నిర్మాణ కాంట్రాక్టర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

### సోనం వాంగ్ చుక్ దీక్ష విరమించేందుకు కేంద్ర చొరవ చూపాలి



**మీడియా టుడే, జూలై18/ఆలేరు ఆర్సీ:** ఇటీవల కేంద్ర ప్రభుత్వ వైఫల్యంతో నీట్ పరీక్ష లీకేజ్ వల్ల నష్టపోయిన విద్యార్థుల కోసం గత 20 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న పర్యావరణవేత్త సామాజిక ఉద్యమకారుడు సోనం వాంగ్ చుక్ డిమాండ్లకు తలవంచి కేంద్ర ప్రభుత్వ విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి. అలాగే నీట్ పరీక్ష రద్దుచేసి నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం. వెంటనే కేంద్ర మంత్రివర్గం నుంచి విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధానును తప్పించి కేంద్ర ప్రభుత్వం తన నిబద్ధతను చాటుకోవాలని కోరుతున్నాం. లేకుంటే రాబోయే రోజుల్లో విద్యార్థులు నిరుద్యోగులు కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరిస్తున్నాం అని యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల కన్వీనర్ యెలగందుల మహేష్ అన్నారు.

# ధరావత్ తండాకు చెందిన శారీరక వికలాంగుడు స్వామి నాయక్ ప్రతిభకు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రశంసలు



**మీడియా టుడే, జూలై18/ఆలేరు ఆర్సీ:** జనగామ జిల్లా దేవరుప్పుల మండలం ధరావత్ తండాకు చెందిన శారీరక వికలాంగుడు స్వామి నాయక్ అసాధారణ ప్రతిభను యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం లప్పనాయక్ తండలో చూసిన ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అబ్బురపడ్డారు.చేతులు లేకపోయినా, కాళ్ల వేళ్ల సహాయంతో మొబైల్ ఫోన్‌ను చాకచక్యంగా ఆపరేట్ చేయడంతో పాటు, అదే కాళ్ల వేళ్లతో తెల్ల కాగితంపై "తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ శ్రీ బీర్ల ఐలయ్య గారికి ధన్యవాదాలు" అని రాయడం అక్కడ ఉన్న వారందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. స్వామి నాయక్ ప్రతిభను అభినందించిన బీర్ల ఐలయ్య, జనగామ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఆయనకు అవసరమైన ప్రభుత్వ సదుపాయాలు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ఔట్‌సోర్సింగ్ విధానంలో ఉద్యోగ అవకాశం కల్పించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా స్వామి నాయక్‌ను శాలువాతో సన్మానించి, ఆయన ఆత్మవిశ్వాసం, పట్టుదలను బీర్ల ఐలయ్య ప్రశంసించారు.

# పల్లెర్ల పంచాయతీ పాలకవర్గ సభ్యులు సామ నరేందర్ రెడ్డి రేణుక ఎల్లమ్మ తల్లి దేవస్థానంలో ప్రత్యేక పూజలు




**మీడియా టుడే, జూలై18/ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యులు బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు సామ నరేందర్ రెడ్డి-విద్య దంపతుల కూతురు ఈశాని రెడ్డి పుట్టినరోజు సందర్భంగా భువనగిరి రేణుక ఎల్లమ్మ తల్లి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ వారి ఆశీర్వాదం తీసుకున్నారు . అనంతరం రాయగిరి గ్రామ పరిధిలోని సహృదయ అనాథ ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు . ఆశ్రమ నిర్వాహకులు , వృద్ధులు చిన్నారి సామ ఈశాని రెడ్డిని భగవంతుని ఆశీస్సుల్లతో చల్లగా ఉండాలని దీవించారు . ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు .

# అలేరు పట్టణ ప్రజలకు, శ్రీ జగన్నాథ స్వామి భక్తులందరికీ హృదయపూర్వక ఆహ్వానం



**మీడియా టుడే, జూలై18/ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మరియు మున్సిపాలిటీలో ఆదివారం (తేదీ:19 జూలై 2026,) రోజున శ్రీ జగన్నాథ స్వామివారి దివ్య రథయాత్ర మహోత్సవం అత్యంత వైభవంగా జరగనుంది. మధ్యాహ్నం 1:30 గంటలకు హరినామ సంకీర్తన, భజన కార్యక్రమం ప్రారంభమగును .అనంతరం మధ్యాహ్నం 3:00 గంటలకు అలేరు శ్రీ రంగనాయక స్వామి దేవాలయం నుండి శ్రీ జగన్నాథ, బలభద్ర, సుభద్ర అమ్మవార్ల దివ్య రథయాత్ర ఘనంగా ప్రారంభమగును.ఈ దివ్య రథయాత్ర రాత్రి 8:00 గంటలకు దుర్గమ్మ గుడి వద్దకు చేరుకొనును.అక్కడే శ్రీ జగన్నాథ స్వామివారికి మహా హారతి మరియు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారికి హారతి వైభవంగా నిర్వహించబడును. అనంతరం రాత్రి 8:30 గంటలకు భక్తులందరికీ మహాప్రసాద అన్నదాన వితరణ నిర్వహించబడును. కావున భక్తులందరూ కుటుంబ సమేతంగా విచ్చేసి,స్వామివారి రథసేవలో పాల్గొని, మహాహారతి దర్శించుకొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించి, మహాప్రసాద సేవలో భాగస్వాములు కావలసిందిగా మనవి."జగన్నాథుడు అంటే జగత్తుకు నాథుడు. ఆయన రథాన్ని దర్శించినా, రథసేవ చేసినా, భక్తితో నామస్మరణ చేసినా ఆయన కృపకు పాత్రులవుతారు."హరే కృష్ణ హరే కృష్ణ, కృష్ణ కృష్ణ హరే హరే। హరే రామ హరే రామ, రామ రామ హరే హరే॥".

# త్రాగునీరు సమస్యలకు తోడుగా బోరునీరు కూడా కరువు



**మీడియా టుడే, జూలై18/ఆలేరు ఆర్సీ:** బోడుప్పల్ లో జల యుద్ధం. త్రాగు నీరు సమస్యలకు తోడుగా బోరునీరు కూడా కరువు.వర్షాబావం వల్ల నీటి నిలువలు అడగంటి పోతున్న తరుణంలో మంచి నీటి సరఫరాలో అనేక ఇబ్బందులు పైపులైన్ లేకేజీ. పదే పదే మరమ్మత్తులు. ముఖ్యంగా బోడుప్పల్ రా చెరువు లోతట్టు ప్రాంతంలో మంచి నీటి సమస్య కాకుండ బోరునీరు లేకుండా పోతున్న తరుణంలో ప్రజలు అల్లాడుతున్నారు.శనివారం రోజు రా చెరువు ప్రాంత ప్రజలు అన్ని కాలనీల అధ్యక్ష కార్యదర్శులు మహిళలు సుమారుగా వంద మందితో మాజీ కార్పొరేటర్ రసాల వెంకటేష్ కి,డిప్యూటీ కమీషనర్ కి,తహసీల్దార్ కి,జల మండలి అధికారులకు కలిసి అర్జీ పెట్టుకున్నారు.తక్షణమే అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలి ప్రజలంతా ముక్త కంతంతో విజ్ఞప్తి చేసారు.

# పిట్లం మండలంలో ఘన వ్యర్థాల నిర్వహణపై ఎంపీడీఓ సాయన్న తనిఖీ





**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం, జూలై 18:** పిట్లం మండలంలోని గోద్మేగాం, కంబాపూర్ గ్రామ పంచాయతీలను శనివారం ఎంపీడీఓ సాయన్న సందర్శించి ఘన వ్యర్థాల నిర్వహణ అమలును పరిశీలించారు.మొదట గోద్మేగాం గ్రామ పంచాయతీలోని కంపోస్ట్ షెడ్‌ను తనిఖీ చేసి, ఘన వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో సేకరించి వర్గీకరించడం, కంపోస్ట్ తయారీ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరుస్తూ, ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించే విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం కంబాపూర్ గ్రామ పంచాయతీని సందర్శించిన ఎంపీడీఓ సాయన్న, సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం తడి చెత్త, పొడి చెత్త, శానిటరీ చెత్త, ప్రత్యేక జాగ్రత్త చెత్తలను నాలుగు విభాగాలుగా వేరు చేసి గ్రామ పంచాయతీ సిబ్బందికి అందించాలని ప్రజలకు సూచించారు. గ్రామాల్లో పరిశుభ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో చెత్తను వర్గీకరించి అందించాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గోద్మేగాం గ్రామ సర్పంచ్ పట్లోళ్ల శృతిక సాయినాథ్ రెడ్డి, ఉప సర్పంచ్ దూదేకుల సలీం, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, కంబాపూర్ గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నా.

మీడియా టుడే
ఆదివారం, జూలై19, 2026

### 18 ఏళ్లుగా ఇందూరు జిల్లాను ఎడారిగా మారుస్తున్న

# కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు

**బీజేపీ జిల్లా అధ్యక్షులు,దినేష్ పటేల్ కులాచారి**




**నిజామాబాదు జులై 18 (మీడియా టుడే ప్రతినిధి):** భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి మాట్లాడుతూ, గత 18 ఏళ్లుగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల పాలనలో ఇందూర్ జిల్లా సాగునీటి రంగంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని, దీనివల్ల జిల్లా ఎడారిగా మారుతోందని ధ్వజమెత్తారు.తెలంగాణలోని పెద్ద ప్రాజెక్ట్ అయినటువంటి శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు, నిజాంసాగర్ ప్రాజెక్టు గత టిఆర్ఎస్ పది సంవత్సరాల కాలంలో సాగునీరు విషయంలో నిర్లక్ష్యానికి గురైంది. అంతకు ముందు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రాజెక్ట్ 20 21 22 నిర్లక్ష్యానికి గురైంది మళ్ళీ ఇప్పుడు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైంది 30 నెలల నుండి ఒక తట్టేడు మట్టి ఎత్తింది లేదుఅని అన్నారు. ఒక పైపు వేసింది లేదు .ప్యాకేజీ 21లో భాగంగా బినోల నుండి సారంగాపూర్ వరకు 900 కోట్ల రూపాయల వ్యయంతో అండర్ గ్రౌండ్ పంపింగ్ వ్యవస్థను నిర్మించారు. సారంగాపూర్ వరకు పంపులను ట్రయల్ రన్ చేసినప్పటికీ నిరుపయోగంగా ఉంది. ఎస్సారెస్పీలో నీరు అధికంగా ఉన్నప్పుడు సరైన నిర్వహణ లేక పంపులు మునిగిపోయి తీవ్ర నష్టం వాటిల్లుతుందిఅన్నారు.సారంగాపూర్ నుండి కొండెం చెరువు వరకు 9 కిలోమీటర్ల మేర సుమారు 1,200 కోట్ల రూపాయలతో పనులు చేపట్టారు. సారంగాపూర్ నుండి గుత్ప, అలీసాగర్ పరిధిలోని 47 వేల ఎకరాలకు నీరు అందించాలంటే 1,0000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాల్సి ఉంటుంది. కానీ, కెనాల్ సామర్థ్యం సరిపోక ఆ నీరు బ్రిడ్జిని తాకుతోంది. గత 18 ఏళ్లుగా (గత కాంగ్రెస్, 10 ఏళ్ల బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో) ఈ కాలువల అభివృద్ధికి ఎటువంటి చర్యలు చేపట్టలేదు అన్నారు.సారంగాపూర్ నుండి నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని మోపాల్, డిచ్‌పల్లి, ఇందల్వాయి, ధర్పల్లి, జక్రాన్‌పల్లి , సిరికొండ ప్రాంతాల్లోని లక్ష ఎకరాలకు సాగునీరు పైపుల ద్వారా గాని కెనాల్ ద్వారా గాని అందించాలంటే సుమారు 10 టీఎంసీల నీరు అవసరం. అయితే కెనాల్ ద్వారా 47 వేల ఎకరాలకు నీరు అందించడానికి కూడా కెనాల్ సామర్థ్యం సరిపోవడం లేదు. కాబట్టి, కెనాల్‌ను వెడల్పు చేస్తేనే లక్ష ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందిఅన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం దోచుకునేందుకే నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు, ఆర్మూర్ మరియు బాల్కొండ నియోజకవర్గాల్లో మరో లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తామంటూ 18,000 కోట్ల రూపాయలతో కొండెం చెరువు కింది నుండి పైపులైన్ పనులు చేపట్టింది. బైరాపూర్ , మెట్రాజ్ పల్లి వద్ద భారీ పంప్ హౌస్‌లను నిర్మించినప్పటికీ, ఇప్పటివరకు ఒక్క ఎకరానికి కూడా సాగునీరు అందించలేదు.మంచిప్ప, బైరాపూర్, అమ్రాబాద్, కల్పోల్ ఇతర తండాలో ప్రాజెక్టుల వల్ల ఒక్క ఎకరం భూమి కూడా మునగకుండా, బైరాపూర్ పంప్ హౌజ్ ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందించాలని భూపతి రెడ్డి మరియు సుదర్శన్ రెడ్డిని నేను డిమాండ్ చేస్తున్నాను.పైపులైన్ పనులు పూర్తయిన చోట కూడా, కేవలం కమిషన్ల కోసం కాలువల నిర్మాణం పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. గతంలో బాజిరెడ్డి గోవర్ధన్, కవితల మధ్య కమిషన్ల పోరులో ప్రాజెక్ట్ నలిగిపోయి నష్టపోవడం జరిగిందిఅన్నారు. ఇప్పుడు అదే రీతిలో ఎమ్మెల్యేలు భూపతిరెడ్డి, సుదర్శన్ రెడ్డిల మధ్య కమిషన్ల కుమ్ములాటల వల్ల ప్రాజెక్టులు మరోసారి బలి అవుతుంది.నిజామాబాద్ రూరల్, ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గాల్లో రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చి, మాట నిలబెట్టుకోని కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల వైఫల్యం వల్ల ఈ ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోయారు. గత 18 ఏళ్లుగా సాగునీరు అందక వ్యవసాయం దెబ్బతినడంతో, జీవనోపాధి కోసం దాదాపు రెండు లక్షల మంది గల్ఫ్ దేశాలకు వలస వెళ్లి వెట్టిచాకిరి చేస్తున్నారు. ఈ ప్రాంతం అభివృద్ధికి దూరమవ్వడానికి పూర్తిగా ఈ రెండు ప్రభుత్వాల నిర్లక్ష్యమే కారణం.అన్నపూర్ణ లాంటి మన నిజామాబాద్ జిల్లాను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది.నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డికి ప్రాజెక్ట్ 20, 21, 22 గురించి కనీస అవగాహన కూడా లేదు. ఇటువంటి అజ్ఞానంతో ప్రాజెక్ట్ ఎలా ముందుకు తీసుకెళ్తారని ఆయన ప్రశ్నించారు.18 వేల కోట్ల రూపాయల వ్యయంతో వేసిన పైపులైన్లు నేలపాలయ్యాయి. భూమి లోపల పైపులు ఉన్నా, పైన ఒక్క ఎకరానికి కూడా సాగునీరు అందని దుస్థితి నెలకొంది. సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి ఇద్దరికీ కమిషన్లు రావాలనే దురుద్దేశంతోనే, పాత డిజైన్ పేరుతో మళ్ళీ రైతన్నను కాంగ్రెస్ పార్టీ...

## విద్యా భారతి పాఠశాలలో ఘనంగా ఆషాడ మాసం గోరింటాకు వేడుకలు

**కుబీర్, జూలై 18 మీడియా టుడే జిల్లా ప్రతినిధి** కుబీర్ మండలంలోని పల్సి గ్రామంలో ఉన్న విద్యా భారతి పాఠశాలలో శనివారం ఆషాడ మాసం సందర్భంగా సంప్రదాయబద్ధంగా గోరింటాకు కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేయడంతో పాటు వాటి వెనుక ఉన్న శాస్త్రీయతను తెలియజేయాలనే ఉద్దేశంతో పాఠశాల యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమం భాగంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినులకు గోరింటాకు పెట్టి పండుగ వాతావరణాన్ని సృష్టించారు. విద్యార్థినులు ఆనందోత్సాహాలతో గోరింటాకు అలంకరించుకొని సందడి చేశారు. పాఠశాల ఆవరణ అంతా పండుగ శోభను సంతరించుకుంది.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆషాడ మాసంలో వర్షాలు కురవడంతో వాతావరణంలో తేమ పెరిగి, సూక్ష్మ క్రిములు వేగంగా వ్యాప్తి చెందే అవకాశం ఉంటుందని తెలిపారు. గోరింటాకు ఆకులకు సహజసిద్ధమైన ఔషధ గుణాలు ఉన్నాయని, చేతులకు గోరింటాకు పెట్టుకోవడం వల్ల చర్మాన్ని రక్షించడంతో పాటు కొన్ని అంటువ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు దోహదపడుతుందని వివరించారు. అలాగే భారతీయ సంప్రదాయాల్లో ప్రతి ఆచారం వెనుక ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన శాస్త్రీయ కారణాలు దాగి ఉన్నాయని విద్యార్థులకు వివరించి, మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పురంశెట్టి లింగయ్య, ఉపాధ్యాయులు పోతన్న, మధుసూదన్, ప్రవీణ్ కుమార్, రాజు, దేవకి, శ్రీవిద్య, కవిత, రాణి, సరోజన, గంగామణి, సరస్వతి, శృతిక, నేహ, పద్మ, గంగవేణి, లక్ష్మితో పాటు విద్యార్థినులు,



విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల ఆసక్తి పెంపొందడంతో పాటు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది.

## మాకు కూడా ఒరేయ్ గుండుగా, అరేయ్ బట్టబాస్,ఒరేయ్ అరవింద్ అని మాట్లాడటం వచ్చు

**డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ**



**నిజామాబాదు జులై 18 (మీడియా టుడే ప్రతినిధి):** ఈ రోజు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నగర డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ విలేకరుల సమావేశం నిర్వహించాలీ.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రామ్ భూపాల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ...నిజామాబాద్ జిల్లాలో ఎంపీ అరవింద్ నిర్వహించిన 'రణభేరి' కార్యక్రమం ఒక అట్టర్ ఫ్లాప్ షో, అది ప్రజల కోసం పెట్టిన రణభేరి కాదు, ఆయన రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి, ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ఆడిన డ్రామా,రణభేరి వేదికగా ఆయన మాట్లాడిన మాటలు, చేసిన ఆరోపణలు పూర్తిగా హాస్యాస్పదం"అన్నారు."అరవింద్ గత ఎన్నికల్లో బాండ్ పేపర్ రాసి ఇచ్చి పసుపు బోర్డు తెస్తానని రైతులను మోసం చేశారు. ఇప్పటివరకు పూర్తిస్థాయిలో నిజామాబాద్ పసుపు రైతులకు జరిగిన న్యాయం ఏంటి? బోర్డు పేరుతో కాలయాపన చేయడం తప్ప, రైతులకు కనీస మద్దతు ధర కల్పించడంలో మీరు పూర్తిగా విఫలమయ్యారు. రణభేరి సభలో రైతుల కష్టాల గురించి మాట్లాడే అర్హత మీకు లేదు."అన్నారు.నిజామాబాద్‌పార్లమెంట్ నియోజకవర్గానికి ఎంపీగా మీరు తెచ్చిన నిధులు ఎన్ని? కేంద్రం నుంచి జిల్లాకు సాధించిన ప్రత్యేక నిధులు లేదా ప్రాజెక్టులు ఏమైనా ఉన్నాయా? స్థానిక సమస్యలను గాలికొదిలేసి, కేవలం ప్రతిపక్షాలపై, స్థానిక నాయకులపై వ్యక్తిగత దూషణలు చేయడమే మీ రణభేరి ముఖ్య ఉద్దేశమా?అన్నారు. నిజామాబాద్ జిల్లా ప్రశాంతతకు మారుపేరు. రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తే ప్రజలు ఊరుకోరు. మీ రణభేరి ప్రసంగాల్లో అంతా రెచ్చగొట్టే ధోరణి తప్ప, ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి ఎక్కడా కనిపించలేదు."ఇప్పటికైనా అరవింద్ అబద్ధాలు ప్రచారం చేయడం ఆపాలి. ఇందూర్ ప్రజలు చాలా చైతన్యవంతులు. మీ డ్రామాలను, ఎన్నికల స్టంట్లను గమనిస్తూనే ఉన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలే మీకు తగిన బుద్ధి చెప్తారు. కేవలం ప్రెస్ మీట్లకు, సోషల్ మీడియా హంగామాకు పరిమితం కాకుండా చేతల్లో అభివృద్ధి చూపించాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు..మాకు కూడా ఒరేయ్ గుండుగా, అరేయ్ బట్టబాస్,ఒరేయ్ అరవింద్ అని మాట్లాడటం వచ్చు కానీ దివంగత నేత డి శ్రీనివాస్ శిష్యరికంలో ఎదిగిన మాకు విలువలతో కూడిన సంస్కారం అలవర్చుకున్నామని ,ఆయన కొడుకైన నువ్వు ఏం నేర్చుకున్నావన్నారు. గాంధేయవాదం మా సిద్ధాంతం అని,మా కార్యకర్తల ఓపికను పరిశీలంచకు ఓపిక నశించేంత వరకు చూడకు,రోడ్లపై తిరిగితే రాళ్లతో కొట్టే రోజులు వస్తాయని హెచ్చరించారు.చాత్రోస్ కి గూంజ్ ద్వారా మేము విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ వారికి బరోసా అందిస్తుంటే మీరు రణబేరి పేరుతో విద్యార్థులను అయోమయం చేస్తూ వారికి అభద్రత భావాన్ని కల్పిస్తూ చదువును నాశనం చేస్తున్నారు.నీట్ పేపర్ లీక్ ద్వారా మా జీవితాలు నాశనం అవుతున్నాయి అని వేలాదిమంది విద్యార్థులు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ధర్నాలు చేస్తుంటే దానిపై మాట్లాడకుండా ఇక్కడ విద్యార్థుల పక్షాన ఉన్నట్టు డ్రామాలు మానుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి రామ్ భూపాల్ మాట్లాడుతూ ఒక సంస్కారం లేని వ్యక్తి నిజామాబాద్ కు ఎంపీ గా వుండటం మన దృశ్యమని,రాష్ట్రం మొత్తం అరవింద్ పిచ్చి పనులకు చూసి నవ్వుతున్నారని అన్నారు. 7 సంవత్సరాలుగా కేంద్ర నుండి నిధులు తీసుకురాకుండా 6నెలలకు ఒకసారి వచ్చి ఏదో ఒక సమావేశం నోటికి వచ్చింది మాట్లాడటం అరవింద్ కు అలవాటు అయ్యిందాన్నారు. కేంద్ర నుండి నిధులు తీసుకోరని నువ్వు రాష్ట్ర అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్తూ రాష్ట్ర కేంద్ర నుండి నిధులు తేవడానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని విమర్శించడం సిగ్గు చేటు అన్నారు.2004 నుండి 2014 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు జరిగిన అండర్గ్రౌండ్ డ్రైనేజ్ పనులే తప్ప బీజేపీ తట్టెడు మట్టి ఇతలేదన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్,డిసిసి కార్పొరేషన్ ఉపాధ్యక్షులు విజయపాల్ రెడ్డి, సయ్యద్ సలీం,జెండా గుడి ఛైర్మన్ లవంగ ప్రమోద్,నగర యూత్ అధ్యక్షులు మెయిన్,అధికార ప్రతినిధి గోవర్ధన్,కార్యదర్శులు హర్షద్,వహీద్, ఆకుల వెంకటేష్ , తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ నూతన మండల అధ్యక్షుడిగా సిందే గజానంద్‌కు ఘన సన్మానం

**- పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి పిలుపు**



**భైంసా, జూలై 18: మీడియా టుడే జిల్లా ప్రతినిధి** :మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన కుంభీ గ్రామానికి చెందిన సిందే గజానంద్ ను ముధోల్ మాజీ శాసనసభ్యులు విఠల్ రెడ్డి ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకానికి అనుగుణంగా ప్రజలకు సేవ చేస్తూ, కాంగ్రెస్ పార్టీని మండలంలో మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి మాట్లాడుతూ, భైంసా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు సిందే గజానంద్‌కు అప్పగించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మండల స్థాయిలో పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.మండల అధ్యక్ష పదవిని కేటాయించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్లకు భైంసా మండలం తరఫున మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేర్చేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతులు, విద్యార్థులు, మహిళలు, పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాల గురించి ప్రజలకు వివరించి, వాటి ప్రయోజనాలను అందరికీ చేరేలా చూడాలని సూచించారు. పభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం ద్వారా కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొని నూతన మండల అధ్యక్షుడు సిందే గజానంద్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి

**-జిల్లా కలెక్టర్ దివాకర టిఎఎస్**

**-గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ప్రారంభించనున్న ముఖ్యమంత్రి**

**-ప్రోటోకాల్‌కు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి**

**-మినిట్ టు మినిట్ కార్యక్రమ షెడ్యూల్‌ను ఖచ్చితంగా అమలు చేయాలి**

**-వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా పార్కింగ్ ప్రణాళిక రూపొందించాలి**

**-అంజనాపురంలో ముఖ్యమంత్రి పర్యటన సభా ప్రాంగణాన్ని, హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఖమ్మం జిల్లాకు విచ్చేయనున్న నేపథ్యంలో ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు .వైరా నియోజకవర్గం కొణిజెర్ల మండలం అంజనాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి విచ్చేయనున్న సందర్భంగా పర్యటన ఏర్పాట్లు సభా ప్రాంగణం, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రాంతాలు, ఇతర ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం పరిశీలించి గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ, సంబంధిత శాఖల అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూకార్యక్రమంలో ప్రోటోకాల్‌కు అనుగుణంగా సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, ప్రతి గ్యాలరీకి స్పష్టమైన గుర్తింపు బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మీడియా ప్రతినిధుల కోసం ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేయాలని, వీఐపీ పాస్‌లను అవసరానికి మించి జారీ చేయరాదని స్పష్టం చేశారు. సభా వేదికను సుమారు 100 మంది బరువును తట్టుకునే విధంగా నిర్మించాలని, అయితే ప్రోటోకాల్ ప్రకారం డయాస్‌పై సీట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మినిట్ టు మినిట్ కార్యక్రమ షెడ్యూల్ ను ముందుగానే సిద్ధం చేసి, ప్రతి శాఖ అదే ప్రకారం బాధ్యతలు నిర్వహించేలా చూడాలని సూచించారు .ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పోలీసు శాఖ అత్యంత పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, హెలిప్యాడ్, సభా ప్రాంగణం, రాకపోకల మార్గాలు, పార్కింగ్ ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. మీడియా, అధికారులు, వీఐపీలు, వీవీఐపీలకు వేర్వేరు ప్రవేశ మార్గాలు ఏర్పాటు చేయాలని, సభా ప్రాంగణంలో అవసరమైన బారికేడింగ్‌ను పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రభుత్వ వాహనాలు, వీఐపీ వాహనాలు, ఇతర వాహనాలకు వేర్వేరుగా పార్కింగ్ ప్రాంతాలు ఏర్పాటు చేయాలని సూచించారు.గోద్రెజ్ సంస్థ తరఫున కార్యక్రమంలో ప్రసంగించే ప్రతినిధి వివరాలను ముందు గానే ఖరారు చేసి సంబంధిత అధికారులకు తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఆడియో, వీడియో ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు ఉండకూడదని, గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ వీడియోతో పాటు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన వీడియోలను కార్యక్రమంలో ప్రదర్శించే అంశాన్ని రెవెన్యూ డివిజనల్ అధికారి తుది నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ప్రారంభోత్సవ సభకు హాజరయ్యేవారందరికీ స్పష్టంగా కనిపించేలా అవసరమైన ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.సభా ప్రాంగణంలో పారిశుద్ధ్య నిర్వహణను జిల్లా పంచాయతీ అధికారి నిరంతరం పర్యవేక్షించాలని, ముఖ్యమంత్రి, మంత్రులకు అందించే ఆహార నాణ్యతను ఆహార తనిఖీ అధికారి స్వయంగా తనిఖీ చేసి ధృవీకరించాలని ఆదేశించారు. కార్యక్రమానికి అవసరమైన సురక్షిత త్రాగునీటిని ఆర్‌డబ్ల్యూఎస్ కార్యనిర్వాహక ఇంజనీర్ సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని సూచించారు.ప్రోటోకాల్‌కు అనుగుణంగా వైద్యులు, పారామెడికల్ సిబ్బంది, అత్యవసర వైద్య బృందాలు, అంబులెన్స్‌లు, అవసరమైన వైద్య పరికరాలు సిద్ధంగా ఉండేలా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమం అంతటా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా తగినంత ఇంధనంతో స్టాండ్‌బై జనరేటర్లను కూడా సిద్ధంగా ఉంచాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.గోద్రెజ్ అగ్రోవెట్ సంస్థ ప్రతినిధులతో అన్ని శాఖల అధికారులు నిరంతరం సమన్వయం చేసుకుంటూ తమకు అప్పగించిన బాధ్యతలను వ్యక్తిగతంగా పర్యవేక్షించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్, పోలీసు అధికారులు, ఆర్ అండ్ బి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముహమ్మద్ ముజాహిద్, డివైఎస్ఓ సునీల్ రెడ్డి, ఫుడ్ సేఫ్టీ అధికారి, డీపీఓ రాంబాబు, ఉద్యానవన శాఖ అధికారి అనిత, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, గోద్రెజ్ అగ్రోవెట్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## బాసర అభివృద్ధికి ఊపిరి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**- ఇరిగేషన్ ప్రారంభం 2,500 ఎకరాలకు సాగునీరు- జ్ఞాన సరస్వతి ఆలయ నిర్మాణ పనుల పరిశీలన**

**- పాఠశాలల్లో అదనపు తరగతి గదుల తనిఖీ**



**బాసర, జూలై 18 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:** బాసర మండలంలో సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ శనివారం బాసర లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని ప్రారంభించారు. లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా బాసర పరిసర ప్రాంతాల్లోని 2,500 ఎకరాలకు పైగా వ్యవసాయ భూమికి సాగునీరు అందనున్నట్లు ఎమ్మెల్యే రామారావు పటేల్ తెలిపారు. తక్కువ వర్షపాతం కారణంగా ఇబ్బందులు పడుతున్న రైతులకు ఈ పథకం ఎంతో మేలు చేస్తుందని, రైతులు సకాలంలో పంటలు సాగు చేసుకుని అధిక దిగుబడులు సాధించే అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.అనంతరం బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఆలయ నిర్మాణాన్ని నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేలా పనులు చేపట్టాలని సూచించారు.తదుపరి బాసర మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను సందర్శించి, అక్కడ నిర్మిస్తున్న అదనపు తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని, విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులు, అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, సంబంధిత శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**యాచారం, జూలై 18(మీడియా టుడే):** విద్యుత్ మరమ్మతులు,విద్యుత్ లైన్లకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు పనుల నేపథ్యంలో ఆదివారం ఉదయం 9:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు యాచారం విద్యుత్ శాఖ ఏఈ సుధీర్ తెలిపారు.33 కేవీ తమ్మాలనిగూడ సబ్‌స్టేషన్, మేడిపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ కిసాన్ ఆగ్రో ఫీడర్, మేడిపల్లి ఇండస్ట్రియల్ ఫీడర్ పరిధిలో ఈ విద్యుత్ అంతరాయం కొనసాగుతుందని తెలిపారు. దీంతో ఈ ఫీడర్ల పరిధిలోని పౌల్ట్రీ ఫారాలు, క్రషర్లు, టవర్ లైన్లు విద్యుత్ సరఫరా లేకుండా ఉంటాయని పేర్కొన్నారు.అందువల్ల విద్యుత్ వినియోగదారులు, రైతులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఏఈ సుధీర్ విజ్ఞప్తి చేశారు.

# ధార్మిక క్షేత్రాల అభివృద్ధికి పెద్దపీట

## రూ. 100 కోట్ల నిధుల కేటాయింపు

## ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 18):** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మద్దిమడుగు శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవస్థానంలో సంతు సేవాలాల్ మహారాజ్ విగ్రహ ఏర్పాటుతో పాటు, సేవాలాల్ దేవస్థాన అభివృద్ధి కొరకై రూ. 100 కోట్ల భారీ నిధులను ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారులు శ్రీ వేం నరేందర్ రెడ్డి మంజూరు చేసినందుకు వారికి టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ హృదయపూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ నిధుల కేటాయింపుతో మద్దిమడుగు క్షేత్రం మరింత ఆధ్యాత్మిక శోభతో విరాసిల్లడమే కాకుండా, గిరిజన సోదరుల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ మహారాజ్ భవ్య మందిర నిర్మాణానికి ఎంతో దోహదపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో చందు తదితర నాయకులు పాల్గొన్నారు.

# పోలీస్ జాగిలాల కోసం నూతన భవనాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ

## పోలీసు వ్యవస్థలో జాగిలాల పాత్ర కీలకం



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 18):** నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన పోలీస్ జాగిలాల (డాగ్ స్క్వాడ్) భవనాన్ని శుక్రవారం సాయంత్రం జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ప్రారంభించారు. అత్యాధునిక వసతులతో ఈ నూతన కేంద్రాన్ని నిర్మించారు, నూతన భవనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లాలో ఉన్న పోలీస్ జాగిలాల (జాగిలాల రకాలు, వాటి విధులు, శిక్షణ వివరాలు) రికార్డులను, ప్రస్తుత స్థితిగతులను రిజర్వ్ ఇన్స్పెక్టర్ (ఆర్ ఐ) జగన్ ఎస్పీ కి వివరించారు.జిల్లాలో ఉన్న పోలీస్ జాగిలాల వివరాలు:1. బ్రూనో 2. బోల్ట్ 3. ధ్రువ 4.టీనా 5. జాస్మిన్ 6. రాడో 7.రాణా:అనంతరం జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ ఈ జాగిలాలు నేరాల అన్వేషణలో, నిందితులను పట్టుకోవడంలో, అలాగే విస్ఫోటక పదార్థాల గుర్తింపు, వీఐపీల బందోబస్తు తదితర క్లిష్టమైన రక్షణ విభాగాల్లో పోలీస్ జాగిలాల పాత్ర ఎంతో కీలకమైనదని, వీటికి అనువైన వాతావరణం, మెరుగైన వసతులు కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ నూతన భవనాన్ని అత్యాధునిక సౌకర్యాలతో అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ డిఎస్పి శ్రీనివాస్, సిఐ అశోక్ రెడ్డి , కొల్లాపూర్ సిఐ శంకర్, రిజర్వు ఇన్స్పెక్టర్ జగన్, రాఘవరావు, ఆర్ఎస్ఐలు ప్రశాంత్, శివాజీ, కళ్యాణ్, గౌస్ పాషా,రామ్ రెడ్డి, సిబ్బంది మరియు డాగ్ స్క్వాడ్ హ్యాండ్లర్లు పాల్గొన్నారు.

# గ్రామస్తుల దశాబ్దాల కల సాకారం

# ఎంపేడు లో సీసీ రోడ్డు నిర్మాణం ప్రారంభం

## టెంకాయ కొట్టి పనులు ప్రారంభించిన సర్పంచ్ హారిక



**భూపాలపల్లి/ టేకుమట్ల మీడియా టుడే 1 8** టేకుమట్ల మండలం ఎంపేడు గ్రామంలో గ్రామస్తుల ఎన్నో రోజుల కల ఎట్టకేలకు సాకారమైంది.గ్రామంలోని స్థానిక రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం నుండి కాదాసీ ఓదెలు ఇంటి వరకు నూతనంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టారుభూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ రోడ్డు నిర్మాణ పనులు విజయవంతంగా ప్రారంభమయ్యాయి.గత కొంతకాలంగా ఈ మార్గంలో సరైన రోడ్డు సౌకర్యం లేక గ్రామస్తులు, భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు.ఎట్టకేలకు సతీష్ గౌడ్ చొరవతో రోడ్డు పనులు ప్రారంభం కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఎన్నో ఏళ్లుగా నలుగుతున్న సమస్యకు ఇప్పుడు పరిష్కారం లభించిందని, ఆనందం వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యే సత్యనారాయణ రావు కోటగిరి సతీష్ గౌడ్ కి ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారుఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ నేరెళ్ల తిరుపతి గౌడ్. వార్డు మెంబర్ రావుల కిషోర్.వార్డ్ మెంబర్ బొల్లి పైడి.దేశిని సాయి కిరణ్.శ్రీపతి రవి.నల్లగొని మణికంఠ గౌడ్.నేరెళ్ల వెంకటేష్.నేరెళ్ల రమాకాంత్.ఇసంపల్లి హరితేజ. గ్రామ ప్రజలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# నల్లమల అడవి ప్రాంతంలోని శ్రీశైలం వెళ్లే ప్రధాన రహదారి పై పెద్దపులి ప్రత్యక్షం వాహనదారులు ఉత్కంఠం



**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జులై 18):** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ టైగర్ రిజర్ పరిధిలోని శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారిపై శుక్రవారం సాయంత్రం పెద్దపులి ప్రత్యక్షమై వాహనదారుల్లో ఉత్కంఠత నెలకొల్పింది. అమ్రాబాద్ మండలం మన్ననూర్ నుంచి శ్రీశైలం వైపు వెళుతున్న వాదనదారులకు రహదారిపై పెద్ద పులి సంచరిస్తూ కనిపించి కొద్దిసేపు రోడ్డుపైనే నడుస్తూ కనిపించిన పెద్దపులిని చూసి ప్రయాణికులు తమ వాహనాలను నిలిపి దూరం నుంచి వీక్షించారు. అనంతరం పెద్దపులి అడవి ప్రాంతంలోకి వెళ్లిపోవడంతో వాహనదారులు పిలుచుకున్నారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ప్రాంతంలో అడవి జంతువులు సంచరించడం సహజమే అయినప్పటికీ రహదారిపై పెద్దపులి కనిపించడం అరుదైన ఘటనగా స్థానికులు చర్చించుకుంటున్నారు. ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు వేగ నియంత్రణ పాటిస్తూ అటవీ శాఖ సూచనలు తప్పనిసరిగా అనుసరించాలని అధికారులు సూచిస్తున్నారు.

# తాండూర్ నియోజక వర్గంలో 290 కోట్ల వ్యయంతో రోడ్ల నిర్మాణాలు

## వికారాబాద్ జిల్లాకు రోడ్ల అభివృద్ధికి గాను 900 కోట్ల రూపాయల నిధులు


## ప్రజా పాలన లో భాగంగా 30 మాసాల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు - మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి





**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జులై 18:** వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజక వర్గంలో 290 కోట్ల వ్యయంతో రోడ్ల నిర్మాణాలు, బలోపేతం చేయడానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శాసనమండలిలో చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యేలు బుయ్యని మనోహర్ రెడ్డి, కాలె యాదయ్య, జిల్లా కలెక్టర్ దీపక్ తివారీలతో కలిసి రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం కందనెల్లి జెపిఆర్ గార్డెన్ లో జరిగిన సభలో రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్రంలో రోడ్ల నిర్మాణాల నిమిత్తం అత్యధిక నిధులను కేటాయించి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా తాండూరు నియోజకవర్గానికి 290 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. రోడ్ల సౌకర్యం మెరుగ్గా ఉంటే పరిశ్రమలు, వ్యాపారాలు వృద్ధి చెందుతాయని అలాగే ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని ఆయన అన్నారు. మంజూరు అయిన పనులు వెంటనే చేపడతామని ఆయన అన్నారు. ప్రజా పాలన లో భాగంగా 30 మాసాల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా అర్హుడైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు సన్న బియ్యాన్ని ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. 500 రూపాయల సబ్సిడీతో గ్యాస్ సిలిండర్లను ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.మహిళల ఆర్థిక అభివృద్ధికి మహిళా సంఘాలకు 10 లక్షల రూపాయల వరకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరుగుతుందని మంత్రి తెలిపారు. రైతు భరోసా కింద తొమ్మిది రోజుల్లోనే 900 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలకు జమ చేయడం జరిగిందని ఆ నీ సందర్భంగా తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలను పటిష్ట పరిచే దిశగా యంగ్ ఇండియా పాఠశాలలను స్థాపించడం జరుగుతుందని మంత్రి అన్నారు. కోర్టు కేసు పరిష్కారం అయిన వెంటనే 94 కోట్ల వ్యయంతో రైల్వే ఓవర్ వే బ్రిడ్జి పనులను 18 వారాల్లో చేపడతామని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... ఆర్థిక వ్యవస్థను మెరుగుపరుస్తూనే వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. 261 కోట్ల వ్యయంతో ప్రధాన రహదారులను నిర్మించేందుకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. రవాణా వ్యవస్థ మెరుగుపరిస్తేనే అభివృద్ధి సాధ్యమని మంత్రి అన్నారు.కాగ్న నదిలో మురుగునీరు కలవకుండా 30 కోట్లను మంజూరు చేసి పనులు మొదలు పెట్టడం జరిగిందని మంత్రి అన్నారు.రైతులకు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రూపాయలను మాఫీని ప్రభుత్వం చేపట్టిందన్నారు. గ్రూప్-1, గ్రూప్-2 తదితర పరీక్షలు నిర్వహించి 70 వేల మందికి ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పించదని మందు తెలిపారు.విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తూనే ఉదయం అల్పాహారం సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని ఆయన అన్నారు.తాండూర్ మున్సిపల్ పరిధిలో 571 మంది అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా డబుల్ బెడ్ రూమ్ లను కేటాయించడం జరిగిందని మంత్రి తెలిపారు మంత్రి తెలిపారు.అంతర్గత మురుగు కాలువల సమస్యలపై ప్రణాళికలు సిద్ధం చేస్తే అనుమతులు ఇస్తామని మంత్రి అన్నారు.శాసన మండలి చీఫ్ విప్ పి.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వం పేదల అభ్యున్నతి కృషి చేస్తూ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేయబడుతుందన్నారు. వికారాబాద్ రంగారెడ్డి జిల్లాల రోడ్ల అభివృద్ధికి అధిక నిధులు ఇచ్చారని, రోడ్ల అభివృద్ధితో రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని ఆయన అన్నారు. కర్ణాటక సరిహద్దు రోడ్లకు నిధులను కేటాయించి అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు.స్థానిక శాసనసభ్యులు బుయ్యాని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.... తాండూర్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ద్వారా అధిక నిధులను తీసుకురావడం జరుగుతుందన్నారు. మైనార్టీ సంక్షేమం కోసం 75 కోట్ల వ్యయంతో ఏటీసీని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని గత సంవత్సరం 165 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. బషీరాబాద్ రోడ్ల అభివృద్ధియే కాకుండా 30 పడకల ఆసుపత్రి, జూనియర్ కళాశాలలను మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఉమాశంకర్ ప్రసాద్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఇ.వెంకటాచారి, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూరు, ఆర్డిఓ అనిత, ఆర్ అండ్ బి ఎస్.ఇ వసంత నాయక్, ఆర్య వైశ్య కార్పొరేషన్ సంస్థ చైర్ పర్సన్ కల్వ సుజాత, మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి, కందనెల్లి సర్పంచ్ యాదమ్మ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాకవి అందెశ్రీ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నివాళులర్పించారు

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జులై 18:** "జయ జయహే తెలంగాణ" గీతంతో తెలంగాణ ఆత్మగౌరవాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి, తన కలాన్ని ఉద్యమ జెండాగా మలిచి తెలంగాణ ఉద్యమానికి ప్రాణం పోసిన ప్రజాకవి అందెశ్రీ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించారు.తెలంగాణ నేల ఆత్మను, ప్రజల ఆకాంక్షలను, ఉద్యమ స్ఫూర్తిని అక్షరాల్లో ఆవిష్కరించిన అరుదైన కవి అందెశ్రీ అని ముఖ్యమంత్రి కొనియాడారు. ఆయన కలం నుంచి జాలువారిన ప్రతి పదం తెలంగాణ ఉద్యమ చరిత్రలో చెరగని ముద్రగా నిలిచిందని, ప్రతి గేయం ప్రజల హృదయాల్లో ఆత్మగౌరవ జ్యోతిని వెలిగించిందని పేర్కొన్నారు. అందెశ్రీ సాహిత్యం కేవలం కవిత్వం మాత్రమే కాదని, అది తెలంగాణ అస్తిత్వానికి ప్రతీకగా, స్వాభిమానానికి స్వరంగా, భావితరాలకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచిందని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణ పట్ల ఆయనకున్న అచంచలమైన అంకితభావం, ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధత, సమాజానికి ఆయన అందించిన సాహిత్య సంపద చిరకాలం మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.తెలంగాణ చరిత్ర ఉన్నంతకాలం ప్రజాకవి అందెశ్రీ పేరు,ఆయన సాహిత్యం, ఆయన ప్రబోధించిన ఆత్మగౌరవ సందేశం ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి, తరతరాలను చైతన్యపరుస్తూనే ఉంటాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.




# "ప్రజా భద్రత పోలీసు బాధ్యత"



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 18):** నాగర్ కర్నూల్ జిల్లా ఎస్.పి. శ్రీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఐపీస్ ఆదేశాల మేరకు అచ్చంపేట పోలీసు స్టేషన్ పరిధిలోని పుల్జాల గ్రామంలో " శి టీం, ఆధ్వర్యంలో సామాజిక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ప్రజాభద్రత--పోలసు బాధ్యత" అనే ఈ కార్యక్రమంలో భాగంగా అచ్చంపేట ఇన్స్పెక్టర్ నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో మానవ అక్రమ రవాణా, నిర్బంధ కార్మిక వ్యవస్థ, అక్రమ దత్తత వంటి సమాచారం ఉన్నయెడల తప్పనిసరి పరిస్థితుల్లో 100 నంబరుకు సమాచారం ఇచ్చి సహాయం పొందాలని సూచించారు."సైబర్ మోసాలకు లొంగకండి, ఆశలకు బలి కాకండి. ఒకవేళ సైబర్ మోసానికి గురై నష్టపోయినప్పుడు సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 సంప్రదించి సహాయం పొందండి అన్నారు."డ్రగ్స్, గంజాయి, మద్యం, పేకాట -- ఇవి జీవితాలను నాశనం చేస్తాయి."డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాల తయారీ సరఫరా వినియోగం ఎక్కడైనా జరుగుతుంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని.సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు."రోడ్డు భద్రత పాటించాలి -- మద్యం సేవించి వాహనాలు నడపకండి ."యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి. వారికి పెద్దలు ఆదర్శంగా ఉండి నాగర్ కర్నూల్ జిల్లాను నేర రహిత జిల్లాగా మార్చాలన్న జిల్లా ఎస్పీ శ్రీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఐపీస్ సంకల్పాన్ని వివరించారు. ప్రజలతో పోలీసుల భాగస్వామ్యం ద్వారా సమాజ శాంతిభద్రతలు మెరుగుపడతాయని, సమస్యలు ఉన్నచో నిర్భయంగా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. అదేవిధంగా షి టీమ్ ఇంచార్జ్ విజయలక్ష్మి (ఏ ఎస్) మాట్లాడుతూ బాలబాలికలు చదువుపై దృష్టి పెట్టి, విలువలతో కూడిన జీవనవిధానంతో, క్రమశిక్షణతో కృషి చేయడం వలన ఉత్తమ భవిష్యత్తు లభిస్తుందని విద్యార్థులకు సూచించారు. రకరకాల పద్ధతులలో మాయమాటలు చెప్పి పిల్లలను, అమ్మాయిలను, యువతను, మహిళలను అక్రమ రవాణా చేసే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని, అలాంటి అనుమానితులు ఉంటే వెంటనే సంబంధిత పోలీసులకు, దయల్-100 లేదా శి టీం నం; 8712657676 కు ఫోన్ చేసి తెలియజేయాలని తెలిపారు.మన జిల్లా ప్రజలు ముఖ్యంగా యువత, విద్యార్థులు, బాలబాలికలు గొప్పగా ఎదగాలన్న జిల్లా ఎస్.పి. శ్రీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ గారి సందేశాన్ని పోలీసులు వినిపించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.పోలీసు కళాబృందం సభ్యులు ఆటపాటలతో వివిధ సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు.గంజాయి మొదలగు మత్తు పదార్థాల అక్రమ రవాణా మరియు వినియోగం వలన భవిష్యత్తులో యువత ప్రమాదంలో పడుతుందని, మత్తు పదార్థాల బారిన పడి ఎంతోమంది యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని, కొంతమంది యువత జల్సా జీవితంతో పాటు సులభంగా డబ్బు సంపాదన కోసం అక్రమ మార్గంలో గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలను(డ్రగ్స్) విక్రయిస్తూ అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని తెలిపారు. అలాంటి నేరస్తులతో పాటు, మత్తు పదార్థాలను వినియోగించే వ్యక్తులకు చట్టపరమైన శిక్షలు తప్పవని, సమాజంలోని మనందరం కలిసికట్టుగా పనిచేస్తూ భవిష్యత్తులో నాగర్ కర్నూల్ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చాలన్న జిల్లా ఎస్.పి. శ్రీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ సంకల్పాన్ని తెలియజేశారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు అమ్మకాల సమాచారాన్ని సంబంధిత పోలీసు స్టేషన్ కు గానీ, జిల్లా పోలీస్ కి గానీ లేదా 1908 సమాచారం ఇవ్వగలరని చెప్పారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని అన్నారు.అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి మీ పేరు మీద మా యాప్ లో లోన్ వచ్చిందని లేదా మీకు క్యూఆర్ కోడ్ పంపించి దానిని స్కాన్ చేస్తే మీకు డబ్బులు వస్తాయని చెప్పిన యెడల నమ్మకండి. అది సైబర్ మోసం అని తెలుసుకోండి. ఇంటర్నెట్లో ఓటీపీ నంబర్ గానీ బ్యాంక్ కార్డ్స్ నంబర్ గానీ ఎవరికీ పంపవద్దని, ఒకవేళ ఎవరైనా సైబర్ నేరానికి గురైనట్లయితే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్ 1930 కి లేదా నాగర్ కర్నూల్ జిల్లా పోలీసుకి లేదా సంబంధిత పోలీసు స్టేషన్ కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.బాల్య వివాహాల వలన అనేక అనర్థాలుజరగుతున్నాయని, ఎవరూ బాల్య వివాహాలు చేసుకోవద్దని, ఎవరైనా అలా చేయాలని ప్రయత్నించినచో చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్-1098 కు ఫోన్ చేయాలని కోరారు. అలాగే యువత సామాజిక మాధ్యమాలు, మొబైల్ ఫోన్లు, మద్యం వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని మైనర్లు, లైసెన్సు లేనివారు, మద్యం తాగినవారు ఎలాంటి వాహనం నడపకూడదని, రోడ్డు ప్రమాదాల వలన అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, వాటిని మనందరం నివారించేందుకు కృషి చేద్దామని తెలిపారు. రకరకాల పద్ధతులలో మాయమాటలు చెప్పి పిల్లలను, అమ్మాయిలను, యువతను, మహిళలను అక్రమ రవాణా చేసే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని, అలాంటి అనుమానితులు ఉంటే వెంటనే సంబంధిత పోలీసులకు, దయల్-100 లేదా శి టీం నం; 8712657676 కు ఫోన్ చేసి తెలియజేయాలని తెలిపారు.మన జిల్లా ప్రజలు ముఖ్యంగా యువత, విద్యార్థులు, బాలబాలికలు గొప్పగా ఎదగాలన్న జిల్లా ఎస్.పి. శ్రీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ గారి సందేశాన్ని పోలీసులు వినిపించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.షి టీం ఏ ఎస్ ఐ శ్రీమతి విజయలక్ష్మి, పద్మ (హెడ్ కానిస్టేబుల్), కానిస్టేబుల్ వెంకటేష్ నాయక్, మల్లేష్, సైబర్ క్రైమ్ కానిస్టేబుల్ రవి కుమార్, ఎ హెచ్ టి యు టీమ్ సభ్యులు, కళాబృందం సభ్యులు బుద్దుల భాస్కర్ ఢ టీమ్, అచ్చంపేట పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ తిరుపతి నాయక్, లక్ష్మయ్య, పాల్గొన్నారు.

## నీట్-యూజీ (NEET-UG) పరీక్షల్లో తెలంగాణ సాంఘిక సంక్షేమ

# గురుకుల విద్యా సంస్థల (TGSWREIS) విద్యార్థుల ప్రతిభ

## విద్యార్థులను అభినందించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జులై 18:** నీట్‌లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ విద్యా సంస్థల (ɿ+టాఔ=జుXా) ఆధ్వర్యంలోని గురుకుల పాఠశాలల విద్యార్థులను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభినందించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఉన్నతాధికారులతో కలిసి విద్యార్థులు ఎంసీ ఆర్‌హెచ్‌ఆర్‌డీ బోధి పెవిలియన్‌లో ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు.



## 20వ తేదీ నాటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

**నిజామాబాదు జులై 18 (మీడియా టుడే ప్రతినిధి):**



ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు వేయడం జరిగిందని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. కీలక అంశాలపై ఉమ్మడి జిల్లా సమీక్షా సమావేశం ఉండడంతో ఈ నెల 20న జరగాల్సిన ప్రజావాణిని రద్దు చేశామని అన్నారు. ఈ నెల 27వ తేదీ నుంచి తిరిగి యధావిధిగా ప్రతి సోమవారం ప్రజావాణి కొనసాగుతుందని తెలిపారు.

## ఆర్మూర్ కోర్టులో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహణ

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 18 :**



తెలంగాణ రాష్ట్ర హైకోర్టు సహకారంతో జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ నేషనల్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక లోక్ అదాలత్ ను ఆర్మూర్ న్యాయస్థానంలో నిర్వహించడమైనది. ఈ లోక్ అదాలత్ లో కక్షిదారుల పరస్పర అంగీకారంతో పలు కేసులను పరిష్కరించడమైనది. ఈ యొక్క లోక్ అదాలత్ కు న్యాయమూర్తులు గా సీనియర్ సివిల్ జడ్జి పి.శ్రీదేవి, జూనియర్ సివిల్ జడ్జి నెల్లి సరళ రాణి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి పి. భవ్యశ్రీ, ఈ కేసుల పరిష్కారంలో ఇరుపక్షాలతో చర్చించి రాజీ కుదుర్చడమైనది. ఈ యొక్క ప్రత్యేక లోక్ అదాలత్ కు సభ్యులుగా ఆర్మూర్ కోర్టు న్యాయవాదులైన ఎండి. శిబ్బుతుల్లా ఖాన్ సీనియర్ సివిల్ కోర్టుకు, ఐనారి అశోక్ జూనియర్ సివిల్ కోర్టుకు, జెస్సు అనిల్ కుమార్ అదనపు జూనియర్ సివిల్ కోర్టు కు సేవలను అందించారు.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ పిలుపుమేరకు సోనం వాంగ్చుక్ దీక్షకు టీఆర్పీ మద్దతు

### పి ఆర్ పి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్

**భూపాలపల్లి/ మీడియా టుడే 18**



భూపాలపల్లి జిల్లా తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఆధ్వర్యంలో సోనం వాంగ్చుక్ చేపట్టిన నిరాహార దీక్షకు సంఘీభావం తెలుపుతూ భూపాలపల్లిలోని అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ను పూర్తిగా రద్దు చేసి, దాని స్థానంలో నేషనల్ ఎడ్యుకేషన్ కమిషన్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ హక్కుల నేత, శాస్త్రవేత్త సోనం వాంగ్చుక్ గత 20 రోజులుగా నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారని తెలిపారు. ఆయన ఆరోగ్యం రోజురోజుకు క్షీణిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 20వ తేదీ నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కాక్రోచ్ జనతా పార్టీ ఇచ్చిన "చలో సంసద్" పిలుపునకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సంపూర్ణ మద్దతు ప్రకటించారని తెలిపారు. ఆయన పిలుపు మేరకు భూపాలపల్లిలో ఈ సంఘీభావ ర్యాలీ నిర్వహించి, సోనం వాంగ్చుక్ డిమాండ్లకు టీఆర్పీ పూర్తి మద్దతు ప్రకటించినట్లు రవి పటేల్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యువ సంగ్రామ సదస్సు విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ సబితా ఇంద్రారెడ్డి కృతజ్ఞతలు

**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 18 న్యూస్**



బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన "యువ సంగ్రామ సదస్సు"ను విజయవంతం చేసిన నిరుద్యోగ యువతీ యువకులకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, ప్రజాప్రతినిధులకు మరియు ప్రతి బీఆర్ఎస్ కుటుంబ సభ్యునికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మీ అపూర్వ స్పందన, అచంచలమైన మద్దతు, క్రమశిక్షణతో పాల్గొనడం ఈ సభను చారిత్రాత్మక విజయంగా నిలిపాయి. యువత హక్కుల కోసం, వారి భవిష్యత్తు కోసం జరిగిన ఈ మహాసభకు మీ అందరి సహకారం మరువలేనిది. యువత ఆకాంక్షల సాధన కోసం మా పోరాటం నిరంతరం కొనసాగుతుంది. జై తెలంగాణ! జై బీఆర్ఎస్! యువతకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి గారు మాజీ మంత్రి । మహేశ్వరం ఎమ్మెల్యే

## పోలీసులలో వృత్తి నైపుణ్యాన్ని మరింత పెంపొందించేందుకే పోలీసు డ్యూటీ మీట్‌ల నిర్వహణ

### జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్, ఐపీఎస్

**సంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిధి, జూలై 18.**



జోనల్ డ్యూటీ మీట్‌లో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బంది, డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోసల్ బృందాలను రాష్ట్ర స్థాయి డ్యూటీ మీట్‌కు ఎంపికరాష్ట్ర స్థాయి డ్యూటీ మీట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి తమ జిల్లాలకు మంచి పేరు తీసుకురావాలి. జిల్లా స్థాయి పోలీసు డ్యూటీ మీట్‌లో ప్రతిభ కనబరిచిన సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు చెందిన పోలీసు అధికారులు, సిబ్బంది, డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోసల్ టీమ్‌లకు ఈ సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన జోనల్ పోలీసు డ్యూటీ మీట్‌ను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.. జిల్లా స్థాయి పోలీసు డ్యూటీ మీట్ నందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్ర స్థాయి డ్యూటీ మీట్ కు ఎంపిక చేయడానికి, జోన్-ఎ× (చార్మినార్) లో కమిషనరేట్స్ మినహా సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాకు చెందిన 43-మంది అధికారులు, సిబ్బందికి, డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోసల్ టీంలకు ఈ రోజు జోనల్ స్థాయి డ్యూటీ మీట్ నిర్వహించడం జరిగిందని, ఈ జోనల్ డ్యూటి మీట్ నందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఆగస్టు మొదటివారంలో మేడ్చల్ లో నిర్వహించే రాష్ట్ర స్థాయి డ్యూటి మీట్ కు ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. పోలీసుల ప్రతిభను వెలికి తీయడానికే పోలీసు డ్యూటి మీట్.. నిర్వహించడం జరుగుతుందని ఈ డ్యూటీ మీట్ నందు సైంటిఫిక్ ఎవిడెన్స్, నేరం జరిగిన తర్వాత నేరస్థలాన్ని ఏ విధంగా ప్రొటెక్ట్ చేయాలి, నేరస్థలం నందు క్లూస్ ఏ విధంగా సేకరించాలి, కంప్యూటర్ పరిజ్ఞానం, మరియు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ పని తీరుపై పరీక్షలు నిర్వహించడం జరిగిందని అన్నారు. రాష్ట్ర స్థాయి డ్యూటీ మీట్ నందు సత్తా చాటి, అనంతరం నవంబర్ లో జరిగే నేషనల్ స్థాయి డ్యూటి మీట్ కు అర్హత సాధించాలి అన్నారు. దర్యాప్తు (ఇన్వెస్టిగేషన్) అనేది పోలీసుల పనితీరుకు అద్దం పట్టే కీలక అంశమని, ఈ డ్యూటీ మీట్ ద్వారా దర్యాప్తులోని మెళకువలను మరింత సమర్థవంతంగా నేర్చుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రతి కేసును శాస్త్రీయ పద్ధతిలో, నాణ్యమైన దర్యాప్తుతో ఛేదించినట్లయితే ప్రజల్లో పోలీసు శాఖపై విశ్వాసం మరింత పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ డియస్పి సురేందర్ రెడ్డి, ఎ.ఆర్.డియస్పి నరేందర్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్స్ రమేష్, యస్.బి ఇన్స్పెక్టర్స్ సదా నాగరాజు, డ్యూటి మీట్ అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సుస్థిర వ్యవసాయం దిశగా రైతులు అడుగులు వేయాలి

### కలెక్టర్ ప్రతిమా సింగ్ - వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగుతో అధిక ఆదాయం సాధ్యం



**మెదక్ జిల్లా మీడియా టుడే జులై 18**

మెదక్ జిల్లా రైతులందరూ సుస్థిర వ్యవసాయం వైపు అడుగులు వేస్తూ, వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు చేపట్టి అధిక ఆదాయం పొందాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు. శంకరంపేట(ఆర్) మండలం సూరారం గ్రామంలో రైతులు సత్యనారాయణ, రాజు, జగదీశ్ సాగు చేసిన మూడేళ్ల ఆయిల్ పామ్ తోటను శనివారం సందర్శించిన కలెక్టర్, తొలి దిగుబడి కోతను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 2023-24 నుంచి ఇప్పటివరకు 1,857 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరిగిందని తెలిపారు. 2026-27 సంవత్సరానికి 2,500 ఎకరాల లక్ష్యం నిర్దేశించగా, ఇప్పటివరకు 693 ఎకరాల్లో భూమి సిద్ధం చేసి, 354 ఎకరాల్లో తోటలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఆయిల్ పామ్‌కు ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తోందని, మొక్కలపై రాయితీతో పాటు నాలుగేళ్లపాటు తోట నిర్వహణ, అంతర పంటల సాగుకు ఆర్థిక సాయం నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తుందని తెలిపారు. అలాగే ఒక్కో రైతుకు 12.50 ఎకరాల వరకు డ్రిప్ ఇరిగేషన్ పరికరాలపై రాయితీ అందుబాటులో ఉంటుందని చెప్పారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన నాలుగేళ్ల తర్వాత ఎకరానికి 10--12 టన్నుల దిగుబడి వస్తుందని, ప్రస్తుతం టన్ను ధర రూ.23,852 ఉండటంతో ఎకరానికి ఏడాదికి సుమారు రూ.2.38 లక్షల ఆదాయం, ఖర్చులు పోను రూ.2 లక్షల వరకు నికర లాభం పొందవచ్చని వివరించారు. ఒక ఎకరం వరి సాగుకు అవసరమైన నీటితో ఐదు ఎకరాల ఆయిల్ పామ్ సాగు చేయవచ్చని, ఈ పంటను సంబంధిత కంపెనీలు నేరుగా కొనుగోలు చేయడం వల్ల మధ్యవర్తుల సమస్య ఉండదని తెలిపారు. తొలి నాలుగేళ్లలో అంతర పంటల ద్వారా ఆదాయం పొందవచ్చని, అనంతరం కోకో, వక్క వంటి నీడను తట్టుకునే పంటలు సాగు చేసి అదనపు ఆదాయం పొందవచ్చని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి ప్రతాప్ సింగ్, శంకరంపేట(ఆర్) వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, లివ్ పామ్ రిసోర్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు, మైక్రో ఇరిగేషన్ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

### ప్రెసిడెన్సీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో ప్రజాస్వామ్య పద్ధతిలో

# ఘనంగా విద్యార్థి నాయకుల ఎన్నికలు

**మీడియా టుడే,జూలై 18/ఆలేరు ఆర్సీ:**

ప్రెసిడెన్సీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌కు చెందిన ప్రెసిడెన్సీ హై స్కూల్, తాతానగర్, అకాడెమిక్ హైట్స్ స్కూల్, జగదేవ్‌పూర్ రోడ్, భువనగిరి, ప్రెసిడెన్సీ స్కూల్, గంజ్ ప్రాంగణాలలో శనివారం విద్యార్థి నాయకుల ఎన్నికలు అత్యంత ఉత్సాహభరితంగా, ప్రజాస్వామ్య స్ఫూర్తితో నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికల్లో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులు వివిధ పదవులకు తమ నామినేషన్లు దాఖలు చేశారు. ఎన్నికల ముందు అభ్యర్థులు తమ మేనిఫెస్టోలను విడుదల చేసి, తోటి విద్యార్థులను కలిసి ప్రచారం నిర్వహించారు. విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, బాధ్యత, ప్రజాస్వామ్య విలువలు, సేవాభావాన్ని పెంపొందించే లక్ష్యంతో ఈ ఎన్నికలు నిర్వహించబడ్డాయి. ఎన్నికల్లో క్రింది పదవులకు పోటీ జరిగింది: స్కూల్ ప్రెసిడెంట్ (బాలురు),స్కూల్ ప్రెసిడెంట్ (బాలికలు),స్కూల్ గవర్నర్,హెడ్ బాయ్,హెడ్ గర్ల్, డిప్యూటీ హెడ్ బాయ్, డిప్యూటీ హెడ్ గర్ల్,హౌస్ కెప్టెన్లు,వైస్ హౌస్ కెప్టెన్లు, డిసిప్లిన్ కెప్టెన్,కల్చరల్ కెప్టెన్, స్పోర్ట్స్ కెప్టెన్, ఎన్విరాన్‌మెంట్ కెప్టెన్, అకాడమిక్ కెప్టెన్,1వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది అందరూ తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా, ఉత్సాహవంతంగా సాగి 98 శాతం పోలింగ్ నమోదు కావడం విశేషం. పోలింగ్ ముగిసిన అనంతరం, అన్ని అభ్యర్థుల సమక్షంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రారంభించారు. ఎన్నికల మొత్తం ప్రక్రియ సీసీటీవీ నిఘా పర్యవేక్షణలో, పూర్తి పారదర్శకతతో, నిష్పాక్షికంగా నిర్వహించబడింది. ఈ ఎన్నికలలో చైర్‌పర్సన్ తీగల జయలక్ష్మి, అడ్మిన్ డైరెక్టర్ మహిపాల్ రెడ్డి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది కూడా తమ ఓటు హక్కును వినియోగించి విద్యార్థులను ప్రజాస్వామ్య విలువల వైపు ప్రోత్సహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ తీగల జయలక్ష్మి మాట్లాడుతూ, "విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు,బాధ్యతాయుతమైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం, జట్టుగా పనిచేసే నైపుణ్యం, ప్రజాస్వామ్య విలువల పట్ల గౌరవం పెంపొందించేందుకు ఇలాంటి ఎన్నికలు ఎంతో ఉపయోగపడతాయి. నేటి విద్యార్థులే రేపటి సమాజ నాయకులు. అందుకే పాఠశాల స్థాయి





నుంచే ప్రజాస్వామ్య వ్యవస్థను అనుభవపూర్వకంగా నేర్పించడం మా లక్ష్యం" అని తెలిపారు. అడ్మిన్ డైరెక్టర్ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, "విద్యార్థులు ఎంతో క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా ఎన్నికల ప్రక్రియలో పాల్గొనడం అభినందనీయం. అభ్యర్థులు కూడా ఆరోగ్యకరమైన పోటీతో తమ ప్రచారాన్ని నిర్వహించడం ఆదర్శప్రాయమైంది. విజేతలతో పాటు పోటీ చేసిన ప్రతి విద్యార్థి నాయకత్వ లక్షణాలను ప్రదర్శించినందుకు అభినందనలు" అని పేర్కొన్నారు. పాఠశాల యాజమాన్యం ఈ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, ఎన్నికల కమిటీ సభ్యులు మరియు బాధ్యతాయుతంగా పాల్గొన్న విద్యార్థులందరినీ అభినందించింది.

# కేంద్ర విద్యా శాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలి

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్




**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జులై 18):**

సోనం వాంగ్ చుక్ సామాజికవేత్త నేటికీ 20 రోజులకు చేరిన నిరాహార దీక్ష చేపట్టిన కేంద్ర ప్రభుత్వం కు చలనం లేదని. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రసాద్ వెంటనే రాజీనామా చేయాలి, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం చారగోండ మండలం కేంద్రంలోని హమాలీ కార్మికుల,సిరసనగండ్ల గ్రామంలో తెలంగాణ భవన నిర్మాణ కార్మికుల సంఘం ఏఐటియుసి అనుబంధ కార్మిక సంఘం గ్రామ శాఖ సమావేశం నిర్వహించారు, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల చట్టాలను రద్దు చేస్తూ కార్మికులకు పోట్ట గొడుతున్నారని కేంద్ర ప్రభుత్వం కార్మికులకు కర్షకులకు, అసంఘటిత, రంగ కార్మికులకు చాలా రకాలుగా బెనిఫిట్స్ ను రద్దు చేసే విధంగా ఉన్నాయని అన్నారు, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మార్చడం కోసం ఎన్నో ప్రయత్నాలు జరుగుతున్నాయి తప్ప కార్మిక వర్గానికి ఇలాంటి ఉపయోగం లేదని అన్నారు, 1886 మే 1 తారీఖున ఆవిర్భవించిన ఏఐటియుసి కార్మిక సంఘం దేశంలోని మొదటి మొట్టమొదటి కార్మిక సంఘంగా అవతరించి భారతదేశంలో అనేక పోరాటాల ద్వారా కార్మికుల నాయకుల ప్రాణ త్యాగాలు చేసి 44 చట్టాలను సాధిస్తే ఇప్పుడు ఉన్న కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి ఎనిమిది గంటల , పని దినాన్ని కార్మిక చట్టాలు అమలు చేస్తే, ఇప్పుడు ఉన్న ప్రభుత్వం కార్మికుల పని 12 గంట మళ్లీ పెంచిందన్నారు, వెనకటి రోజులను గుర్తుచేసేలా ఉన్నాయని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదని, కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేస్తానని చెప్పారు, కానీ ఇంతవరకు అమలు చేయలేదని, పర్మినెంట్ చేయలేదని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం దేశ రాజధాని అయినటువంటి న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ పార్టీ, అండ్ సామాజికవేత్త సోనం వాంగ్ చుక్ నేటికీ 20 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్నప్పటికీ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రసాద్, రాజీనామా చేయకుండా,నీట్ విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతూ ఆత్మ హత్యలు చేసుకుంటున్న చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న ఎన్డీఏ బిజెపి కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని, రానున్న రోజుల్లో మరింత ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని, హిందూ మతం ముసుగులో చూసి చూడనట్లు వివరిస్తే రానున్న భవిష్యత్తులో పాతాళ లోకానికి పడిపోయే ప్రమాదం ఉంది కనుక ముందు జాగ్రత్త చర్యగా కేంద్ర ప్రభుత్వం ధర్మేంద్ర ప్రసాదు రాజీనామా చేయించి నిరాహార దీక్షను విరమింపజేసి భారతదేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఏఐటియుసి డిమాండ్ చేస్తున్నది, భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వ పథకాలను అదేవిధంగా కార్మికుల విద్యార్థులకు కార్పొరేట్ విద్యను కార్పొరేట్ వైద్యాన్ని అందించాలని డిమాండ్ చేశారు, తాడూరు మండల కేంద్రంలో ఈనెల 26న జరిగే నాగర్ కర్నూల్ జిల్లా 3వ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు సిహెచ్ శ్రీనివాసులు, ఏఐటీయూసీ చారగొండ మండల కార్యదర్శి మొగిల్లా శ్రీనివాసులు,సిరిసనగండ్ల గ్రామ భవన నిర్మాణ కార్మికులు కొండల్, నరేష్ ఏం జంగయ్య, రమేష్, చారగొండ ఏఐటీయూసీ మండల కార్యదర్శి మొగిలి శ్రీనివాసులు, చారగొండ గ్రామ హమాలీ కార్మికులు గోరేటి రాములు, కీసరి వెంకటయ్య, బి.రామకృష్ణ ఎరుకల సైదులు, గోరటి గణేష్,తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ ఎప్పుడు వస్తుందో ఏప్పుడు పోతుందో తెలవదు

**సమయపాలన లేకుండా ఎప్పుడు పడితే అప్పుడే కరెంట్ తీయడం**

**రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆలేరు ఏడీఈ ఆఫీసు ముందు ధర్నా**

**వినతిపత్రం అందచేసిన బిజెపి జనరల్ సెక్రటరీ ఎలగల వెంకటేష్**

**మీడియా టుడే, జూలై18/ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో శనివారం రోజున రైతులు ఎదుర్కొంటున్న కరెంటు లో వోల్టేజ్ సమస్యల వలన మోటార్లు ఆటోమెటిక్ షాటర్లు కాలిపోవడం జరుగుతున్నాయని, ఈ రేవంత్ రెడ్డి కాంగ్రెసు ప్రభుత్వం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారనీ, విద్యుత్ అధికారులు సమయపాలన లేకుండా ఎప్పుడు పడితే అప్పుడు కరెంటు తీయడం వలన కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియదు. కరెంటు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను చూసి భారతీయ జనతా పార్టీ జనరల్ సెక్రెటరీ ఎలగల వెంకటేష్ ఆధ్వర్యంలో శనివారం రోజు ఆలేరులోని ఏడిఈ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం చేసి వినతి పత్రం అసిస్టెంట్ ఏఈకి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కార్యదర్శి కమిటీకారీ కృష్ణ,జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం రాజు గౌడ్,జిల్లా కౌన్సిల్ మెంబర్ వడ్డమాని నరేందర్, పట్టణ ఉపాధ్యక్షుడు సుక్కరాజు, బోడపట్ల రాజశేఖర్, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షుడు పూల హనుమంత్, శక్తి కేంద్రం ఇంచార్జి చిలుగురి నర్సిరెడ్డి, బీజేవైఎం జిల్లా నాయకుడు కంతుల శంకర్ , బూత్ అధ్యక్షులు గుర్రం నరసింహులు, బీజని కొమురయ్య, బందెల విష్ణు, చీర శ్రీనివాస్ పరమని స్వామి, తదితరులు పాల్గొన్నారు.



## శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు

**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ జూలై 18**

శిల్పారామం మాదాపూర్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఈరోజు బెంగళూరు నుండి విచ్చేసిన భరతనాట్య కళాకారిణి శ్రీమతి సురభి చంద్రశేఖర్ తన ప్రదర్శనలో సరస్వతి పుష్పాంజలి, దుర్గ దేవి స్తుతి, పదం, దేవర్ణమా బృందావ తిల్లాన అంశాలను ప్రదర్శించి మెప్పించారు. కూచిపూడి నృత్య ప్రదర్శనలో తాండవం ది స్కూల్ అఫ్ కూచిపూడి నాట్య గురువులు శ్రీమతి డాక్టర్ మనోజ శిష్య బృందం ప్రదర్శనలో మూషికవాహన, వినాయక స్తుతి, అన్నమాచార్య కీర్తన, తారంగం, నటరాజ స్థిరం, శివ పంచాక్షరీ, నర్తన



గణపతి, భామాకలాపం అంశాలను కళాకారులూ హాసిని, చైత్ర, షణ్ముఖ ,లాస్య, నిత్య, తన్విక, శ్రావ్య, అక్షిత, భవ్య మొదలైనవారు ప్రదర్శించి మెప్పించారు. యోగ ఆచార్యులు జగన్ గురూజీ మరియు డాక్టర్ శ్రీనివాస వార ప్రసాద్ ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

# తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలి

**--ప్రభుత్వం ఉద్యమ నాయకులని విస్మరించవద్దు**

**-హైదరాబాద్‌లో కమిటీకి సమస్యలపై వినతిపత్రం సమర్పించిన మెడికల్ జేపీసీ నాయకులు**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** హైదరాబాద్‌లోని తెలంగాణ అమర జ్యోతి ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన తెలంగాణ ఉద్యమకారుల సంప్రదింపుల కమిటీ సమావేశంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యమకారులు పాల్గొని, గత ప్రభుత్వంలో మాదిరిగా తెలంగాణ ఉద్యమకారులను విస్మరించవద్దని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఐనా ఉద్యమ కారులను గుర్తించాలని వారి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కమిటికి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పిట్టల నాగేశ్వరరావు ,అనంతారపు వెంకటాచారి సమర్పించారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అర్హులైన ఉద్యమకారులందరికీ పారదర్శకంగా గుర్తింపు కల్పించి,వారికి ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు, గౌరవం అందేలా చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి పోలు రాజు తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం నియోజకవర్గంలో ముమ్మరంగా 'ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ' (SIR) కార్యక్రమం



**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 18 న్యూస్,**

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి: కేఎల్ఆర్, డీబీఆర్ ప్రజల కోసం హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయాలి.తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ౖూజజ) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ' (ూ×=) కార్యక్రమం మహేశ్వరం నియోజకవర్గంలో ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (ఖూ=) గారు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి (ఐదీ=) గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత కొన్ని రోజులుగా నియోజకవర్గంలో జరుగుతున్న 'సార్' (ూ×=) కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని, విజయవంతం చేస్తున్న బూత్ లెవెల్ ఏజెంట్లు (దీూూ), బి.ఎల్.ఓ (దీూ)లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారికి సహాయపడే విధంగా ప్రత్యేక హెల్ప్ డెస్క్‌లను ప్రారంభించాలని డీబీఆర్ గారు సూచించారు. దీూూ నాయకులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఓటర్ల నమోదు ప్రక్రియను సులభతరం చేయాలని కోరారు.నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటర్ల జాబితాలో తప్పుల సవరణకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కేఎల్ఆర్ మరియు డీబీఆర్ గారు ప్రజలకు పిలుపునిచ్చారు.

## ఘనంగా ప్రజాకవి అందెశ్రీ 65వ జయంతి



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 18 :**

భీంగల్ పట్టణానికి చెందిన కొరవి గోపరాజు సాహిత్య సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రముఖ కవి కంకణాల రాజేశ్వర్ ఆధ్వర్యంలో ప్రముఖ వాగ్గేయకారుడు, ప్రజాకవి, సహజ కవి, ప్రకృతి కవి, ఉత్తమ గీత రచయిత, నంది అవార్డు గ్రహీత, తెలంగాణ మాతృ గీత రచయిత డాక్టర్ అందెశ్రీ 65వ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అందెశ్రీ చిత్రపటానికి కంకణాల రాజేశ్వర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కంకణాల రాజేశ్వర్ మాట్లాడుతూ అందెశ్రీ సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం రేబర్తి గ్రామంలో అందె ఎల్లమ్మ బుడ్డయ్య దంపతులకు 1961 జూలై 18న జన్మించారు. పశువుల పాలేరు నుండి ప్రజాకవిగా ఎదిగి తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతం జయ జయహే తెలంగాణ, జననీ జయకేతనం ను రచించారు. తెలంగాణ ఉద్యమానికి చేసిన సేవల్ని కొనియాడారు. ఎలాంటి విద్యను అభ్యసించకుండా మూడు వేల కవితలు, సినిమా పాటలు రాశారు. కాకతీయ విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ పొందారు. తెలంగాణ ఉద్యమానికి అందెశ్రీ చేసిన సేవలను గుర్తించి 2025 జూన్ 25న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో అందెశ్రీకి ఒక కోటి రూపాయల నగదు బహుమతిని ప్రదానం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సర్వసమాజ్ ఉపాధ్యక్షుడు తీగల రఘు, దప్పు ప్రశాంత్, నిచ్చెమెల్ల మహేష్, కొండ సాయికిరణ్, గజ్జెల విగ్నేష్ భరత్, సున్నపు సాయి కుమార్ పాల్గొన్నారు.

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వర్షాభావ పరిస్థితులు, సన్నద్ధతపై సమీక్ష నిర్వహించనున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

**ఉమ్మడి ఆదిలాబాద్‌లో ఈ నెల 20న మంత్రి జూపల్లి సమీక్ష**



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాబాద్ జూలై 18**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నాలుగు జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో ఉట్నూరులో సమావేశం ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలను ముమ్మరం చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, మద్యనిషేధం ఒ ఎక్సైజ్ శాఖ మంత్రి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ నెల 20న ఉట్నూరులో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నాలుగు జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. వర్షాభావ పరిస్థితులు, ప్రత్యామ్నాయ ప్రణాళికల అమలుకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేయనున్నారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగే సమీక్షలో ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, శాఖల సమన్వయం, అత్యవసర కార్యాచరణపై సమగ్రంగా చర్చించనున్నారు.వ్యవసాయం, ఉద్యానవనం, మార్క్‌ఫెడ్, సాగునీటి శాఖ, మిషన్ భగీరథ, మున్సిపల్, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖ (టీజీఎన్‌పీడీసీఎల్), అటవీ, పౌర సరఫరాలు, వైద్య ఆరోగ్య, మహిళా–శిశు సంక్షేమ శాఖల అధికారులు సమావేశంలో పాల్గొని తమ శాఖల సన్నద్ధతపై వివరాలు సమర్పించనున్నారు.

# చిన్నమ్మారు లిఫ్ట్ ఇరిగేషన్ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి కాపర్ వైర్ చోరీ

**ఘటన స్థలాన్ని పరిశీలించిన బీజేపీ నాయకులు**



**చిన్నంబావి, మీడియాటుడే న్యూస్ జూలై 17**

చిన్నంబావి మండల కేంద్రంలోని పెద్దమారూర్ గ్రామ సమీపంలో చిన్నమారూర్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి చెందిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి గుర్తుతెలియని దుండగులు కాపర్ వైర్ చోరీ చేసిన ఘటన స్థలాన్ని బీజేపీ నాయకులు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని వెంటనే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య మాట్లాడుతూ, ఇదే ప్రాంతంలో గతంలో కూడా రెండుసార్లు చోరీలు జరిగాయని, ఇది మూడో ఘటన అని తెలిపారు. వరుస దొంగతనాలు జరుగుతున్నప్పటికీ అధికారులు, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. దొంగలను గుర్తించి వెంటనే అరెస్టు చేసి రైతుల ఆస్తులకు రక్షణ కల్పించాలని కోరారు.నాగర్‌కర్నూల్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి జగ్గారి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, చిన్నమారూరు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ నిర్లక్ష్యం చేశాయని విమర్శించారు. భారీ వ్యయంతో నిర్మించిన లిఫ్ట్ ఇరిగేషన్ వ్యవస్థ నిర్వహణలో అధికారులు విఫలమయ్యారని అన్నారు. గతంలో లిఫ్ట్‌కు కొత్త మోటార్లు అమర్చినప్పటికీ పాత మోటార్లు, ఇతర సామగ్రి ఏమయ్యాయో ప్రభుత్వం ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. దాదాపు రూ.2 కోట్ల విలువైన సామగ్రి గల్లంతైందని ఆరోపిస్తూ దీనిపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. అలాగే లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాంతంలో రక్షణ వ్యవస్థ లేకపోవడం వల్లే ఇలాంటి చోరీలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. వెంటనే కాంపౌండ్ వాల్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, వాచ్‌మెన్‌లను నియమించి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. త్వరలోనే లిఫ్ట్‌ను పూర్తిస్థాయిలో పునరుద్ధరించి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తాలూకా కన్వీనర్ మేకల శ్రీనివాసులు మాట్లాడుతూ, చిన్నమారూరు లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారిందన్నారు. చోరీకి పాల్పడిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భారీ నీటిపారుదల శాఖకు అప్పగించిన తర్వాత కూడా సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఈ ఘటన జరిగిందని అన్నారు. సీసీ కెమెరాలు, ప్రహరీ గోడ, భద్రతా సిబ్బంది ఏర్పాటు చేసి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య. జనరల్ సెక్రెటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి.తాలూకా కన్వీనర్ శ్రీనివాసులు. జిల్లా మోర్చా ఓబిసి కార్యదర్శి మేకల చెన్నయ్య. బిజెపి సీనియర్ నాయకులు చిన్నమారు దాసరి నారాయణ. చిన్నంబావి మండల ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్. బిజెపి సీనియర్ నాయకులు గోపి నాయుడు. చిన్నంబావి మండల ఓబిసి కార్యదర్శి జింకల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాల్లో పోలీసుల కమ్యూనిటీ కనెక్ట్

**- నిత్యావసర వస్తువుల పంపిణీ**

**- గిరిజన సంక్షేమానికి పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా**



**మణుగూరు– కరకగూడెం,జులై 18 (మీడియా టుడే):** గిరిజన గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని కరకగూడెం పోలీసులు తెలిపారు. కరకగూడెం పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించి, హైదరాబాద్‌కు చెందిన రాబిన్ హుడ్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో గిరిజన కుటుంబాలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో భాగంగా నీలాద్రిపేట, గండి, అశ్వాపురంపాడు, గుత్తికోయ గ్రామాల్లోని గిరిజన కుటుంబాలకు నిత్యావసర సరుకులు, చీరలు, సోలార్ విద్యుత్ లైట్లు, మహిళలకు అవసరమైన వస్తువులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడిన పోలీసులు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో తాగునీరు, రహదారులు, విద్య, ఆరోగ్యం తదితర అంశాలకు సంబంధించిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.అనంతరం గ్రామస్తులకు మద్యపానం, ఇతర దురలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రతి కుటుంబం తమ పిల్లలను తప్పనిసరిగా పాఠశాలలకు పంపించి విద్యాభ్యాసం కొనసాగించేలా చూడాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో శాంతి, సామరస్య వాతావరణం నెలకొనేలా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు.సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా గిరిజన ప్రాంతాల ప్రజలకు మరింత చేరువ కావాలన్న ఉద్దేశంతో ఇటువంటి కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమాలు కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏడుల్ల బయ్యారం సీఐ వి. వెంకటేశ్వరరావు, కరకగూడెం ఎస్సై పి.వి.ఎన్. రావు, రాబిన్ హుడ్ స్వచ్ఛంద సంస్థ సేవకులు భూసారపు రమేష్, పోలీసు సిబ్బంది, స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# సోనమ్ వాంగ్‌చుక్ దీక్ష ను పోలీసులు భగ్నం చేయడాన్ని నిరసిస్తూ ర్యాలీ

**నిజామాబాద్ నగరంలో పి డి ఎస్ యూ**



నిజామాబాదు జులై 18 (మీడియా టుడే ప్రతినిధి): సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ గత 20 రోజులుగా నీట్ పరీక్ష పేపర్ లీక్, సి బి ఎస్ సి పరీక్షల అవకతవకలపై వ్యతిరేకంగా ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర శాంతియుతంగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తుంటే పోలీసులు దీక్షను భగ్నం చేయడానికి నిరసిస్తూ , కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరి నశించాలని పిడిఎస్యూ నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలో ర్యాలీ,నిరసన కార్యక్రమం చేశారు .ఈ సందర్భంగా పిడి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్,నగర అధ్యక్షులు సిర్రం పవన్ కుమార్ లు మాట్లాడుతూ సోనమ్ వాంగ్‌చుక్ గత 20 రోజులుగా దేశంలో జరుగుతున్న వివిధ ప్రశ్నాపత్రాల లీక్ లను అరికట్టాలని, దీనికి కేంద్ర విద్యా శాఖ మంత్రి బాధ్యతగా వ్యవహరించి రాజీనామా చేయాలని ఢిల్లీలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నాడనీ దీక్షకు పి డి ఎస్ యూ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని నేడు ఉదయం ఆయన దీక్షను పోలీసులు భగ్నం చేశారు, దేశవ్యాప్తంగా సోనమ్ వాంగ్‌చుక్ కు అన్ని రకాల విద్యార్థి సంఘాలు, మేధావుల నుంచి, ఇతర రాజకీయ పార్టీల నుంచి మద్దతు వస్తున్నా కూడా కేంద్ర ప్రభుత్వం తన ఫాసిస్టు పోకడలకు అద్దం పడుతుందనీ అన్నారు, ఈ పరీక్ష ప్రశ్నాపత్రాల లీకుల వలన దేశవ్యాప్తంగా లక్షలాది విద్యార్థులకు అన్యాయం జరిగిన పదుల సంఖ్యలో విద్యార్థులు చనిపోయిన కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు.తక్షణమే కేంద్ర ప్రభుత్వం బాధ్యులపై తక్షణమే శిక్షించాలని, విద్యార్థుల భవిష్యత్తు కోసం, విద్యావ్యవస్థలో మార్పు తీసుకురావాలని, ఈ దేశంలో సురక్షితమైన, నమ్మకమైన పరీక్ష వ్యవస్థను ఏర్పాటు చేయాలని లేకుంటే దేశవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలను ఉధృతం చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు సిర్రం పవన్ కుమార్,జిల్లా నాయకులు మనోజ్,మరియు నగర నాయకులు శ్రీకర్ ,గౌరవ్,ప్రసాద్,వేణు,రాజేష్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరిపై ఆ జగన్నాథుని ఆశీస్సులు ఉండాలి

**జగన్నాథ రథోత్సవంలో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ బోరాంచు శ్రీకాంత్ రెడ్డి**

**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాబాద్ జూలై 18**

జిల్లా ప్రజలందరిపై ఆ జగన్నాథుని ఆశీస్సులు ఉండాలి అని జగన్నాథ రథోత్సవంలో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. శనివారం ఆదిలాబాద్ పట్టణంలో ఇస్కాన్ ఎదులాపురం శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన శ్రీ జగన్నాథుని రథయాత్ర మహోత్సవంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనుష సతీష్‌లతో కలిసి ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇస్కాన్ ప్రభుజీ ప్రాణవానంద గురువుగారు ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం స్వామివారి రథాన్ని జిల్లా కేంద్రంలో ఊరేగించగా శ్రీకాంత్ రెడ్డి పాల్గొని స్వామివారి రథాన్ని లాగారు. పెద్ద ఎత్తున భక్తులు హాజరుకాగా సినిమా రోడ్‌లోని మధురా మధుర జిన్నింగ్ వద్ద ప్రారంభమైన ఈ యాత్ర.. అంబేద్కర్ చౌక్, గాంధీ చౌక్ మీదుగా నేతాజీ చౌక్ వరకు కోలాహలంగా సాగింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. జగన్నాథుని రథయాత్రలో పాల్గొని, స్వామివారి రథాన్ని లాగే అదృష్టం దక్కడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఆదిలాబాద్ ప్రజలందరిపై ఆ జగన్నాథుని కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలంతా సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు పాడిపంటలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు తెలిపారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ప్రజలంతా ఇలా భక్తిశ్రద్ధలతో సమిష్టిగా పాల్గొనడం మన ఐక్యతకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ ఆధ్యాత్మిక ఉత్సవంలో ఇస్కాన్ ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, వేలాది మంది భక్తులు భక్తి పారవశ్యంతో పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**మీడియా టుడే గరిడేపల్లి జూలై 18:**

గరిడేపల్లి మండల కేంద్రంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధి ప్రదాత సూర్యాపేట నూతన జిల్లా సృష్టికర్త సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఈరోజు మండల కేంద్రంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డిఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది తెలంగాణ ప్రత్యేక ఉద్యమంలో పాల్గొని 14 సంవత్సరాలు సుదీర్ఘ పోరాటం చేసిన రాష్ట్ర ఏర్పాటు తర్వాత విద్యా విద్యుత్ శాఖ మంత్రిగా పనిచేసే తెలంగాణ రాష్ట్రంలో 24 గంటలు విద్యుత్ వెలుగులో నింపిన ఏకైక యుక్తి గుంతకల్లు జగదీశ్వర్ రెడ్డి గారు అన్నారు వారి సారథ్యంలో సూర్యాపేట జిల్లా అన్ని రంగాలుగా అభివృద్ధి చెందిందని హుజూర్నగర్ పరిసర గ్రామాలు అభివృద్ధి చెందాయని వారు అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి మాజీ సింగిల్ విండో చైర్మన్ వీరారెడ్డి శంబిరెడ్డి కీత రామారావుసర్పంచులు బోధ సైదిరెడ్డి బొల్లెపల్లి రామనాథ బచ్చలకూరి శీను మాశెట్టి శ్రీహరి బొలిశెట్టిసుధీర్ మాజీ సర్పంచులు కర్నాటినాగిరెడ్డి కుసుమ వెంకటమ్మ వెంకట్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెండెం ధనయ్య ప్రధానసైదులు సతీష్ రెడ్డి దాసరి శీను వెంకట్ రాములు హేమ్లా నాయక్ సందీప్ నాయక్ నాగుల్ మీరా వెంకటేశ్వర్లు లింగయ్య వినోద్ అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# షిరిడి సాయిబాబాను దర్శించుకున్న భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

**మీడియా టుడే, జూలై18/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పార్లమెంట్ సభ్యులు(ఎంపీ)చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన షిరిడి సాయిబాబాను దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. బాబా వారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎంపీ కి, ఆలయ వేద పండితులు మంత్రోచ్చారణలతో వేదాశీర్వచనం అందజేశారు. అనంతరం ట్రస్ట్ ప్రతినిధులు ఆయనను శాలువాతో సత్కరించి, బాబా వారి తీర్థప్రసాదాలు, జ్ఞాపికను బహూకరించారు. నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని బాబా వారిని ప్రార్థించినట్లు ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# తుమ్మల నాగేశ్వరరావు కి కృతజ్ఞతలు-రేగు చంద్రయ్య

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలకు గుర్తింపుగా నాకు "శ్రీ భ్రమరాంబ సమేత గుంటు మల్లేశ్వర స్వామి" దేవస్థానం డైరెక్టర్ గా అవకాశం కల్పించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి కృతజ్ఞతలు తెలిపారు రేగు చంద్రయ్య. తర తరాలు గా మా కుటుంబాలన్నీకాంగ్రెస్ పార్టీ కి అండ గా ఉంటూ ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా పార్టీ వీడకుండా, అధికారం లో ఉన్నా, లేకున్నా పార్టీ ని అంటిపెట్టుకుని ఉన్న మమ్ములను గుర్తించి స్వయంభూ దేవాలయం అయిన గుంటుమల్లేశ్వర స్వామి ఆలయానికి డైరెక్టర్ గా నియమించి, గౌరవించినందుకు తుమ్మల కి కృతజ్ఞత గా ఉంటామని, అదే విధంగా వారి కుమారుడు యువ నాయకుడు తుమ్మల యుగంధర్ మా పట్ల చూపించిన ప్రత్యేక శ్రద్ధ కు వారికి సదా కృతజ్ఞులమనీ, వారిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆలయ అభివృద్ధికి పాటుపడతామన్నారు. దేవాలయ డైరెక్టర్ అయిన సందర్భంగాబంధువులు, స్నేహితులు రేగు చంద్రయ్య దంపతులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈఓ కోటేశ్వర రావు,చైర్మన్ మాడిశెట్టి మదన్ మోహన్, సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల అనిత లక్ష్మణ్ దంపతులు,అర్చకులు కృష్ణ శర్మ, సాయి శర్మ,ఆలయ సిబ్బంది తోటకూర వెంకటేశ్వర రావు, మధు 46 వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు తుపాకుల మధు, వట్టికూటి వీర ప్రసాద్ మన్నే హరికృష్ణ చల్ల సైదులు అరూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ అమ్మవారి పునర్నిర్మాణ స్థలాన్ని పర్యవేక్షించిన - రవికుమార్ యాదవ్



**శేర్లింగంపల్లి మీడియా టుడే న్యూస్ జూలై 18**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో చేపట్టనున్న మెట్రో రైల్వే ఫ్లైఓవర్, రోడ్డు విస్తరణ పనుల కారణంగా గంగారం గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయ గోపురం దెబ్బతినే అవకాశం ఉందని, అలాగే పోచమ్మ అమ్మవారి ఆలయాన్ని పూర్తిగా తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని.. నేపథ్యంలో పోచమ్మ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి గ్రామంలో స్థలం కేటాయించాలని మరియు రామాలయం , ఆంజనేయస్వామి ఆలయ గోపురం దెబ్బతినకుండా చూడాలని నిన్న గంగారాం గ్రామస్తులు కోరడంతో..ఈరోజు గంగారం గ్రామస్తులతో కలిసి ఆలయ పరిసర ప్రాంతాన్ని సందర్శించి సంబంధిత అధికారులతో మాట్లాడి తప్పకుండా సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని వారికి హామీ గ్రామానికి కావలసిన కమ్యూనిటీ హాల్, ఆలయాల నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాల్ యాదవ్, దొంతి శేఖర్ ముదిరాజ్, రాజు, రామకృష్ణ గౌడ్ ,రాజేందర్, రవి కుమార్ ,రాజు యాదవ్ , అర్జున్ ,రాజేందర్, సాయి కిరణ్ ,రాజు శ్రావణ్ కుమార్, నరసింహ ,ఎం రాజు, భాస్కర్, స్వామి అశోక్, మొదలగు వారు పాల్గొన్నారు

# నిరుపేద వృద్ధులకు బియ్యం పంపిణీ




**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 18 :**

ఆర్మూర్ పట్టణంలో శనివారం రక్ష స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో జిరాయత్ నగర్ లోగల విద్యా హై స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన అవ్వకు బువ్వ కార్యక్రమంలో ప్రతి నెలలో భాగంగా అతి నిరుపేద వృద్దులకు ఒక్కొక్కరికి 5 కిలోల చొప్పున ఉచితంగా బియ్యం పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా దాదాపు 68 మంది పేద వృద్దులకు ఇవ్వడం జరిగింది. ఈ సందర్బంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాస్ ఖాందేశ్ మాట్లాడుతూ అవ్వకు బువ్వ కార్యక్రమం ద్వారా అతినిరుపేద వృద్దుల ఆకలి తీర్చడానికి సంస్థ సభ్యులందరం కలిసి తమవంతు కృషి చేస్తున్నామన్నారు. త్వరలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. రక్షా స్వచ్ఛంధ సేవా సంస్థ తరపున రాబోయే రోజుల్లో మరిన్ని సేవాకార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రక్షా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి విద్యా ప్రవీణ్ పవార్, ఉపాధ్యక్షులు జిందం నరహరి, ఎస్ జి. శ్రీకాంత్, కోశాధికారి గొనె శ్రీధర్, కార్యనిర్వాహక కార్యదర్శులు తులసి పట్వారి, ఖాందేష్ సత్యం, మీరా శ్రావణ్ సభ్యులు గోక శరత్, ఖోడే శ్రీనివాస్, బండారి నరేశ్, దీపక్, మహేష్, రాజేష్, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు లేని విలీనం

## సంపూర్ణ ఉద్యోగ భద్రత కోసంఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ ను బలపరచండి

### భద్రాచలం డిపో జనరల్ బాడీ సమావేశంలో పోరెడ్డి రవీందర్ రెడ్డి,గడ్డం లింగమూర్తి ల పిలుపు



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వంలో విలీనం ప్రక్రియ సమస్యలు లేకుండా జరగాలని,ఆర్టీసీ ఉద్యోగులకు సంపూర్ణ ఉద్యోగ భద్రత కల్పించబడాలని, అందుకోసం విలీనం,కార్మిక సమస్యల పట్ల,ఉద్యోగ భద్రత వంటి విషయాలపై అనేక అధ్యయనాలు చేస్తూ, నిరంతరం కార్మిక సమస్యలపై ఆందోళనలు నిర్వహిస్తూ కార్మికవర్గ పక్షపాతిగా వ్యవహరిస్తున్న స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(సిఐటియు అనుబంధం)ను బలపరచాలని రాష్ట్ర ప్రచార కార్యదర్శి పోరెడ్డె రవీందర్ రెడ్డి,ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తు లు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం భద్రాచలంలోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ సమావేశ మందిరంలో డిపో కమిటీ అధ్యక్షులు యాకయ్య అధ్యక్షతన ఏర్పాటైన జనరల్ బాడీ సమావేశంలో రవీందర్ రెడ్డి,లింగమూర్తు లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు .డిపో కమిటీ కోశాధికారి డిఎన్ రావు వక్తలను వేదిక మీదికి ఆహ్వానించగా,ఉపాధ్యక్షులు కమళాకర్ సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు.ప్రతినిధులందరూ మౌనం పాటించి నివాళులర్పించారు.డిపో కార్యదర్శి భూక్యా బాలకృష్ణ డిపోలో పని పరిస్థితులు యూనియన్ నిర్వహించిన కార్యకలాపాలను నివేదిక ప్రవేశపెట్టారు. పాల్గొన్న ప్రజలందరూ చర్చల్లో పాల్గొన్నారు. సమావేశంలో పోరెడ్డి రవీందర్ రెడ్డి గడ్డం లింగమూర్తిలు ప్రసంగిస్తూ ఆర్టీసీలో విలీనం ప్రక్రియ త్వరగా జరగాలని ఆర్టీసీ కార్మికులందరూ కోరుకుంటున్నారని అయితే విలీనం ఎలా ఉండాలి విలీనం కంటే ముందు ఉన్న సమస్యలు ఎలా పరిష్కరించబడాలి అనే విషయంలో విలీన కమిటీ వేసి అధ్యయనం చేసి కార్మికులకు ,యాజమాన్యానికి తెలియచెప్పిన ఏకైక సంఘం ఆర్టీసీలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఒక్కటే నని హర్షధ్వానాల మధ్య తెలియజేశారు.ఆర్టీసీ కార్మిక సంఘాల అనైక్యత మూలంగా 11శాతం వేతన సవరణ మాత్రమే జరిగిందన్నారు.జరగబోయే విలీనం ప్రక్రియలో కార్మిక సంఘాల భాగస్వామ్యం ఉంటుందని ప్రభుత్వం ప్రకటించిందని అందుకని ఆర్టీసీ కార్మిక వర్గానికి లాభం జరగాలంటే, సంపూర్ణ ఉద్యోగ భద్రత కల్పించబడాలంటే ,పని భారం తగ్గాలంటే,వేధింపులు లేని ఆత్మగౌరవంతో ఉద్యోగం చేసుకునే పరిస్థితులు కల్పించబడాలన్నారు. అందుకోసం నికరంగా కార్మికుల పక్షం వహించే నిరంతర అధ్యయన వేదిక,సమరసిల పోరాటాల వేదిక స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ను రాబోయే ఆర్టీసీ గుర్తింపు ఎన్నికల్లో బలపరచాలని ఆర్టీసీ కార్మికులకు పిలుపునిచ్చారు. సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజె రమేష్ ప్రసంగిస్తూ గతంలో ఖమ్మం రీజియన్ గుర్తింపు సంఘంగా ఉంటూనే స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు నిర్వహించిందని గుర్తు చేశారు.రాష్ట్రవ్యాప్త పని పరిస్థితులకు భిన్నంగా ఖమ్మం రీజియన్ లో పని పరిస్థితులు ఉన్న విషయాన్ని గుర్తు చేశారు.డిపోలలో మహిళల కోసం ప్రత్యేక డ్యూటీ చార్టులు మహిళా విశ్రాంతి గదులు ఏర్పాటు చేయించిన విషయాన్ని గుర్తు చేశారు.అక్రమ చార్జిషీట్లు,డెబిట్లకు వ్యతిరేకంగా పోరాడిందన్నారు.విలీన ప్రక్రియ నేపథ్యంలో వస్తున్న ఎన్నికల్లో ఎస్ డబ్ల్యూ ఎఫ్ ను గెలిపించడం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు.మీకు సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సంపూర్ణంగా సహకరిస్తుందని తెలిపారు. రీజయన్ అధ్యక్షులు గుండు మాధవరావు ప్రసంగిస్తూ ఖమ్మం రీజియన్లో గెలుపు లక్ష్యంగా కార్యకర్తలందరూ పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.ఖమ్మం రీజియన్ లో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ అగ్రగామి సంఘం గా ఉందన్నారు.అనేక అవరోధాలను అధిగమించి ఫెడరేషన్ జెండాను రెపరెపలాడిస్తున్న కార్యకర్తలకు రీజయన్ కమిటీ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. డిపో కమిటీ కోశాధికారి డిఎన్ రావు వందన సమర్పణ తో ముగిసిన ఈ కార్యక్రమంలో రీజయన్ సహాయ కార్యదర్శి కేసా కిరణ్ ప్రసాద్,ప్రచార కార్యదర్శి తోకల బాబు,ఉపాధ్యక్షులు కురువటి ప్రతాప్, సహాయ కారదర్శి వి.రమేష్,సీనియర్ రాష్ట్ర నాయకులు ఎంవిఎస్ఎస్ నారాయణ తదితరులు ప్రసంగించిన ఈ కార్యక్రమంలో డిపో మహిళా కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ విజయలక్ష్మి నాయకులు డిఎన్ రావు,పిఎస్ నారాయణ(సత్తి పండు) ఎస్వీలు, ఐవీలు,శాంత కుమారి, సోడెలక్ష్మి,రూపవతి, రమాదేవి సీనియర్ నాయకులు ముత్తయ్య,సిఐటియు భద్రాద్రి డివిజన్ నాయకులు ఎంబీ నర్సారెడ్డి,పట్టణ నాయకులు ఎర్రా స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం లో "అర్బన్ ఎంప్లాయిమెంట్ జస్టిస్ క్యాంపెయిన్"

## వీధి వ్యాపారులతో యువజన కాంగ్రెస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులువేజండ్లసాయికుమార్ ముఖాముఖి.

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

అఖిల భారత యువజన కాంగ్రెస్ మరియు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి పిలుపు మేరకు నిర్వహిస్తున్న "అర్బన్ ఎంప్లాయిమెంట్ జస్టిస్ క్యాంపెయిన్" లో భాగంగా ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్ ఖమ్మం నగరంలోని పలు ప్రధాన ప్రాంతాల్లో పర్యటించి వీధి వ్యాపారులు, కార్మికులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తరఫున వారికి సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రజా సంక్షేమం, సంక్షేమ పాలనకు కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. అయితే కేంద్ర ప్రభుత్వం కార్మిక, కర్షక వర్గాల ప్రయోజనాలను నిర్లక్ష్యం చేస్తూ వారి జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతోందని విమర్శించారు.నోటీసులు ఇవ్వకుండా వీధి వ్యాపారులను బలవంతంగా ఖాళీ చేయించడం అత్యంత అమానుష చర్య అని ఆయన తీవ్రంగా ఖండించారు. ఆధునీకరణ పేరుతో వీధి వ్యాపారుల దుకాణాలను తొలగించడం, సరుకులను స్వాధీనం చేసుకోవడం వల్ల వేలాది కుటుంబాలు ఉపాధి కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.దేశవ్యాప్తంగా సుమారు ఒక కోటి మంది వీధి వ్యాపారులు తమ కుటుంబాల జీవనోపాధి కోసం శ్రమిస్తున్నారని పేర్కొంటూ, స్ట్రీట్ వెండర్స్ (జీవనోపాధి రక్షణ మరియు వీధి వ్యాపార నియంత్రణ) చట్టం--2014 అమలులో ఉన్నప్పటికీ అనేక పట్టణాల్లో సక్రమంగా అమలు కావడం లేదని అన్నారు. చట్టాన్ని అమలు చేయకుండా బలవంతపు ఖాళీ చేయింపులు చేపట్టడం రాజ్యాంగం కల్పించిన జీవన హక్కును ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వేజండ్ల సాయికుమార్ చేసిన ప్రధాన డిమాండ్లు:వీధి వ్యాపారులను ఖాళీ చేయించే ముందు తప్పనిసరిగా చట్టబద్ధమైన ముందస్తు నోటీసులు ఇవ్వాలి.స్ట్రీట్ వెండర్స్ చట్టం--2014ను దేశంలోని అన్ని పట్టణాల్లో పూర్తిగా అమలు చేయాలి.టౌన్ వెండింగ్ కమిటీలను బలోపేతం చేసి, వీధి వ్యాపారులకు గుర్తింపు కార్డులు, శాశ్వత వ్యాపార స్థలాలు కల్పించాలి.అందీకరణ పేరుతో పేదల జీవనోపాధిని నాశనం చేసే చర్యలను వెంటనే నిలిపివేయాలి.వీధి వ్యాపారుల కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనోపాధి, సామాజిక భద్రత, పిల్లల విద్యకు అవసరమైన ప్రభుత్వ సహాయాన్ని అందించాలి.చివరిగా, ఈ సమస్యపై కేంద్ర



ప్రభుత్వం వెంటనే స్పందించి వీధి వ్యాపారుల హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేసిన వేజెండ్ల సాయికుమార్, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని చేపట్టేందుకు యువజన కాంగ్రెస్ సిద్ధంగా ఉందని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో యువజన కాంగ్రెస్ స్టేట్ సెక్రటరీ అంజనీ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్ గౌడ్, అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్స్ జంగం రాజేష్, సన్నీ యాదవ్, మండల అధ్యక్షులు రామకృష్ణ, నిమ్మల నాగేశ్వరరావు, మరియు యువజన కాంగ్రెస్ నాయకులు కొండూరి హృదయ్ కిరణ్, దారేల్లి రాకేష్, యడ్లపల్లి తరుణ్, ఉసికల జీవరత్నం తదితర నాయకులు పాల్గొన్నారు.

# భద్రాద్రి జిల్లాలో స్పెషల్ లోక్ అదాలత్ విజయవంతం

## - చెక్ బౌన్స్, యూనియన్ బ్యాంకు కేసుల్లో 63 వివాదాలకు పరిష్కారం



**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 18:( మీడియా టుడే):**

జిల్లా వ్యాప్తంగా శనివారం నిర్వహించిన స్పెషల్ లోక్ అదాలత్ (చెక్ బౌన్స్ కేసులు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రీ-లిటిగేషన్ కేసులు) విజయవంతంగా నిర్వహించబడింది. జిల్లా పరిధిలోని వివిధ కోర్టుల్లో మొత్తం 63 కేసులు రాజీ మార్గంలో పరిష్కారమయ్యాయని జిల్లా న్యాయ సేవా సంస్థ అధికారులు తెలిపారు.జిల్లాలో అత్యధికంగా కొత్తగూడెం కోర్టు పరిధిలో 44 కేసులు పరిష్కారమయ్యాయి. ఇందులో 17 చెక్ బౌన్స్ క్రిమినల్ కేసులు, 27 యూనియన్ బ్యాంక్ ప్రీ-లిటిగేషన్ (రాజ) కేసులు ఉన్నాయి. భద్రాచలం కోర్టు పరిధిలో 12 కేసులు పరిష్కారమయ్యాయి. వాటిలో 7 చెక్ బౌన్స్ కేసులు, 5 బ్యాంకు రాజ కేసులు ఉన్నాయి. మణుగూరు కోర్టు పరిధిలో 4 చెక్ బౌన్స్ కేసులు రాజీ ద్వారా ముగియగా, దమ్మపేటలో3బ్యాంకు రాజ కేసులు పరిష్కారమయ్యాయి. ఇల్లందు కోర్టు పరిధిలో ఈ ప్రత్యేక లోక్ అదాలత్‌లో ఎలాంటి కేసులు పరిష్కారం కాలేదు.లోక్ అదాలత్ ద్వారా వివాదాలను పరస్పర అంగీకారంతో త్వరితగతిన పరిష్కరించుకోవడం వల్ల కక్షిదారులకు సమయం, ధన వ్యయం ఆదా కావడంతో పాటు న్యాయస్థానాలపై ఉన్న భారం కూడా తగ్గుతుందని న్యాయ అధికారులు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలు లోక్ అదాలత్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని సూచించారు.

# బాల్య వివాహాలు చట్ట విరుద్ధం సి ఐ . గోపాలకృష్ణ

**చింతూరు, మీడియా టుడే)**



బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని, నేరమని చింతూరు సిఐ గోపాలకృష్ణ పేర్కొన్నారు. పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చింతూరు జూనియర్ కాలేజీలో శనివారం అంగన్వాడి కార్యకర్తలకు బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళలకు 18 సంవత్సరాలు, పురుషులకు 21 సంవత్సరాలు పూర్తి అయిన తర్వాతనే వివాహాలు జరపాలని పేర్కొన్నారు. చట్ట విరుద్ధంగా ఎవరైనా వివాహాలు జరిపితే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. మహిళ పోలీస్ స్టేషన్ సి ఐ కన్నపరాజు మాట్లాడుతూ బాల్యం లోనే బాలికలకు వివాహాలు చేయటం వల్ల అనేక వ్యాధులు వస్తాయని అన్నారు. ఎస్సై లతా శ్రీ మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఎవరైనా చట్టానికి లోబడి వివాహాలు జరపాల్సిందేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఎస్సై సంతోష్ కుమార్, ఐసిడిఎస్ పిఓ జయలక్ష్మి, మండలంలోని అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు

# దేవస్థానం అర్చక వేదపండితుల పోస్టులు భర్తీ ఉత్తర్వులు జారీ చేసిన దేవాదాయ శాఖ

**మీడియా టుడే ఎర్రుపాలెం:**



తెలంగాణ ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ వివిధ దేవాలయాలలో ఖాళీగా ఉన్న రిలీజియస్ సిబ్బంది (వేద పారాయణదారు, అర్చక,పరిచారిక, డోలు, సన్నాయి) పోస్టులను భర్తీ చేసినట్లు ఆలయ ఈవో కొత్తూరు జగన్మోహన్రావు తెలిపారు. జూన్ మాసంలో దేవదాయ శాఖ ప్రధాన కార్యాలయంలో ఇంటర్వ్యూ వ్రాత పరీక్ష నిర్వహించగా ఉత్తీర్ణులైన వారికి ఈనెల 17న హైదరాబాదులో రవీంద్ర భారతి నందు దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. ఇట్టి కార్యక్రమాన్ని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, దేవాదాయ శాఖ సలహాదారు గోవిందా హరి,దేవాదాయ శాఖ కమిషనర్ ఎం హనుమంతరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలంలోని జమలాపురం దేవస్థానం లో వేద పండితులు రెండు అర్చకులు 2 పరిచారిక 1 మొత్తం ఐదుగురు అభ్యర్థులు ఉద్యోగాలకు అర్హత పొందారు.వేద పండితులు అరవెల్లి విజయాచార్యులు హైదరాబాద్, తనికెళ్ళ సాయి సతీష్ చంద్ర హైదరాబాద్. అర్చకులు ఉప్పల సాయి శ్రీధర్ జమలాపురం,మార్తి నవీన్ కుమార్ జమలాపురం, పరిచారిక వల్లూరి హిమగిరి వెంకట రంగా సాయి శర్మ ఖమ్మం, ఉద్యోగాలకు అర్హత సాధించగా శనివారం ముగ్గురు మాత్రం వీధుల్లోకి జాయిన్ అయినట్లు ఆలయ ఈవోతెలిపారు. కార్యక్రమంలో ఆలయ అర్చక బృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

మీడియా టుడే
ఆదివారం, జూలై 19, 2026

# అగ్నిమాపక శాఖలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఆవేదన

**రెండేళ్లుగా జీతాలు లేక ఇబ్బందులు పడుతున్న స్వీపర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు**



**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 18**
మెదక్ జిల్లా కేంద్రంలోని అగ్నిమాపక శాఖలో ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న స్వీపర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు గత రెండేళ్లుగా జీతాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులు తెలిపిన వివరాల ప్రకారం, గత ఆర్థిక సంవత్సరం నుంచి ఇప్పటి వరకు తమ నియామకాలకు సంబంధించిన కంటిన్యూషన్ ఆర్డర్లు జారీ కాలేదని, దీంతో విధుల్లో కొనసాగలేక ఉపాధి కోల్పోయామని చెప్పారు. ప్రస్తుతం కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాలను పోషిస్తున్నామని, జీవనం అత్యంత దుర్భరంగా మారిందని తెలిపారు. ఇప్పటివరకు పనిచేసిన నెలల జీతాలు కూడా చెల్లించలేదని, దీనిపై అధికారులను ప్రశ్నించగా ఆర్థిక శాఖ నుంచి కంటిన్యూషన్ ఆర్డర్లు రాకపోవడంతో బిల్లులు చేయలేకపోతున్నామని జిల్లా అగ్నిమాపక శాఖ అధికారులు సమాధానం ఇచ్చినట్లు పేర్కొన్నారు. తాము నిరుపేద కుటుంబాలకు చెందిన వారమని, వెంటనే కంటిన్యూషన్ ఆర్డర్లు జారీ చేసి పెండింగ్ జీతాలు విడుదల చేయాలని ఉద్యోగులు ప్రభుత్వాన్ని కోరారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే తమ సమస్యను ప్రత్యేకంగా పరిగణించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# దరఖాస్తులు చేసుకోవాలి



నడిగూడెం, జూలై 18(మీడియా టుడే):–
జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 3 హిందీ పోస్టులు ఖాళీగా ఉన్నందున తాత్కాలిక ప్రాతిపదికపై పనిచేసేందుకు అర్హులైన మహిళా, పురుష అభ్యర్థులు ఈనెల 21 న దరఖాస్తులు చేసుకొని డెమోకు హాజరు కావాలని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ సూర్యాపేట జిల్లా డి. సి. ఓ. సిహెచ్. పద్మ తెలిపారు. డెమో నిర్వహించి ప్రతిభ కనబరిచిన అభ్యర్థులను కమిటీ ఎంపిక చేస్తుందని తెలిపారు. మహిళలు , పురుష అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. ఈనెల 21న అర్హతలకు సంబంధించి సర్టిఫికెట్లను తీసుకొని నేరుగా ఉదయం 11 గంటలకు నిర్వహించే డెమోకు హాజరుకావాలని కోరారు. సంబంధిత సబ్జెక్టు లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ , హెచ్ పి టి పూర్తిచేసి ఉండాలన్నారు. టెట్ ఉత్తీర్ణులైన వారు దరఖాస్తులు చేసుకునేందుకు అర్హులని తెలిపారు. అదేవిధంగా బోధనలో అనుభవం ఉండాలన్నారు. దరఖాస్తులు ఇమాంపేట గురుకుల పాఠశాలలో అందజేయడంతో పాటు అక్కడే డెమో కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

**-సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్,ఉపసర్పంచ్ జుట్టు సుధాకర్**



**మర్కుక్,,జూలై,18 మీడియా టుడే**
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. శనివారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు దుబ్బాసి యాదమ్మ మల్లయ్య,చిన్నబోయిన బుచ్చవ్వముత్యాలు ఇండ్ల నిర్మాణానికి కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ చేసిన గ్రామ సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్,ఉపసర్పంచ్ జుట్టు సుధాకర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతామని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు కొండనోళ్ళ లక్ష్మీనరేష్,దండు కర్ణాకర్,కొండనోళ్ళ లక్ష్మీకర్ణాకర్,చెక్కల లక్ష్మి స్వామి,గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేందర్,గ్రామస్థులు దుబ్బాసి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# పొనుగోడు లో ఘనంగా జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**మీడియా టుడే గరిడేపల్లి జూలై 18:**
తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ వెలుగులను ఇరవై నాలుగు గంటలు ఉండేలా చేసిన ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రి వర్యులు సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి గారి జన్మదిన వేడుకలను పొనుగోడు లో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి రామ్ సైదులు, మాజీ ఎంపీటీసీ మెళ్ళచెరువు వెంకటరమణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు జరిగిన ఉద్యమంలో కేసీఆర్ వెంట నడుస్తూ రాష్ట్రం సాధించడంలో జగదీశ్వర్ రెడ్డి కృషి మరువలేనిది అన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిపించడమే కాకుండా ఉమ్మడి నల్గొండ జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉంచారన్నారు. నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించే జన నేత జగదీశ్వర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు అనంతు కరుణాకర్ గౌడ్, రామ్ మధు నాయకులు బిల్లా వెంకటేశ్వర్లు, సుందరి గణేష్, జగదిషన్న విరాభిమాని పోలంపల్లి మహాంజనేయులు, నందిపాటి సత్తయ్య, చామకూరి అంజి, నందిపాటీ నరహరి, మిడిసెనమెట్ల సాయి, కుర్రి శివ, మన్నెం వేణు, ప్రశాంత్, రామ్ సంపత్, గోపి చంద్, కార్తీక్, పంగా నాగయ్య, గద్దల ఆనంద్, తదితరులు పాల్గొన్నారు...

# సూర్యాపేటలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలి

**తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి**



రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సూర్యాపేటలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని అన్నారు. శనివారం నాడు సూర్యాపేట పట్టణ అధ్యక్షులుగా నియమించబడిన వెలుగు వెంకన్న మరియు రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులకు పటేల్ రమేష్ రెడ్డి నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి గత మూడు సార్లు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు తక్కువగా వచ్చాయని, మండలాల్లో సాధించిన ఓట్లతో పోలిస్తే సూర్యాపేటలో ఓట్లు తక్కువగా వస్తున్నాయని, కాబట్టి ఈసారి సూర్యాపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి అసెంబ్లీ ఎన్నికలలో అత్యధికంగా ఓట్లు పడేవిధంగా పార్టీ నాయకులు కార్యకర్తలు ఇప్పటినుంచే వ్యూహరచన చేయాలని అన్నారు. సీనియర్ నాయకులు, కౌన్సిలర్ వెలుగు వెంకన్నకు పట్టణ అధ్యక్షుడు పదవి రావడం కాంగ్రెస్ పార్టీకి బలాన్ని ఇస్తుందని ఆయన నాయకత్వంలో సూర్యాపేటలో బ్రహ్మాండమైన మెజార్టీ సాధించాలని అన్నారు. పట్టణంలో ప్రతి వార్డులో కూడా కమిటీలు వేయాలని పట్టణ అధ్యక్షులుకు సూచించారు. వెలుగు వెంకన్న వివాదరహితుడని, అంకితభావంతో పనిచేసే నాయకుడని అన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలలో సూర్యాపేటలో నాయకులు కలిసిమెలిసి పనిచేయడం వలన కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిందని, పార్టీలో వర్గపోరు వల్లనే ఎమ్మెల్యేగా జగదీశ్ రెడ్డి గెలవడం జరిగిందని అంతేతప్ప బిఆర్ఎస్ పార్టీకి బలం లేదని అన్నారు. ఈసారి నాయకులందరూ ఏకమై ఎమ్మెల్యే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచే విధంగా గట్టిగా ప్రయత్నం చేయాలని సూర్యాపేటను కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా తయారు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వెలుగు వెంకన్న, రాష్ట్ర కార్యదర్శి ముదిరెడ్డి రమణారెడ్డి, నేరెళ్ళ మధు, బెల్లంకొండ శ్రీరాములు, బంటు చొక్కయ్య లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫి ఉల్లా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, కౌన్సిలర్ లు జ్యోతి కరుణాకర్, బైరబోయిన శ్రీనివాస్, పిల్లల రమేష్ నాయుడు, ఫారూక్, పాలగాని కృష్ణ, మేగ్య తండా సర్పంచ్ రాజు నాయకులు నిమ్మల వెంకన్న, దొంతిరెడ్డి సైదిరెడ్డి, వల్దాసు దేవేందర్, ధర్మానాయక్, రంగారెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యువ సంగ్రామ సదస్సుకు బయలుదేరిన కొడకండ్ల మండల బీఆర్ఎస్ నాయకులు

**జనగామ జిల్లా కొడకండ్ల మీడియాటుడే జూలై 18:**
హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించనున్న లి"యువ సంగ్రామ సదస్సు"లిలో పాల్గొనేందుకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు కొడకండ్ల మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు శనివారం రోజు ఉత్సాహంగా హైదరాబాద్‌కు బయలుదేరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ కో–ఆర్డినేటర్ దేశగాని సతీష్ గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం "యూత్ డిక్లరేషన్" పేరుతో విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, విద్యార్థులకు విద్యా భరోసా వంటి హామీలు ఇప్పటికీ అమలు కాలేదని అన్నారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, యువత హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న లి"యువ సంగ్రామ సదస్సు"లిను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో కొడకండ్ల ఉపసర్పంచ్ ఎండీ షేన్న, కొంచెం హరీష్, సింగారం ధర్మేందర్, ఎడెల్లి రణధీర్, దూలం మధు, బండారి సమ్మయ్య, కె. సునీల్, అందే వెంకటేష్, తో పాటు కొడకండ్ల మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చివరగా, యువతకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని, ప్రతి విద్యార్థి, నిరుద్యోగ యువకుడు లి"యువ సంగ్రామ సదస్సు"లికు అండగా నిలిచి విజయవంతం చేయాలని నాయకులు కోరారు.

# కేజీబీవీ విద్యార్థినులకు యూనిఫాంలు, అవసరమైన వస్తువుల పంపిణీ

**ఎమ్మెల్యే యశస్విని రెడ్డి..**

**జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం మీడియాటుడే జూలై 18:**
పాలకుర్తి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో విద్యార్థినులకు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి యూనిఫాంలు, విద్యకు అవసరమైన పలు వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బాలికల విద్యకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థినులు నాణ్యమైన విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. విద్యార్థినులు విద్యతో పాటు క్రమశిక్షణ, మంచి విలువలు అలవర్చుకుని తల్లిదండ్రులకు, పాఠశాలకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ లక్ష్యాలను సాధించాలని ప్రోత్సహించారు. అనంతరం విద్యార్థినులతో మమేకమైన ఎమ్మెల్యే వారి చదువులు, వసతి, భోజనం, పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ వల్మీడి సీతారామచంద్ర స్వామి ఆలయంలో కళ్యాణ మండపం నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం మీడియాటుడే జూలై 18:**
పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ వల్మీడి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో నిర్మించనున్న కళ్యాణ మండపం కోసం పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి స్థల పరిశీలన నిర్వహించారు. ఇటీవల ఆలయంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న సందర్భంగా, దేవాలయ అభివృద్ధిలో భాగంగా రూ. 50 లక్షల వ్యయంతో ఆధునిక సౌకర్యాలతో కూడిన కళ్యాణ మండపాన్ని నిర్మిస్తానని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హామీ ఇచ్చారు. ఆ హామీ అమలులో భాగంగానే శని వారం రోజు అధికారులతో కలిసి ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించి, నిర్మాణానికి అనువైన ప్రదేశంపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. శ్రీ వల్మీడి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిందని, ఆలయానికి వచ్చే భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు. కళ్యాణ మండపం నిర్మాణం పూర్తయితే ఆలయంలో జరిగే ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు భక్తులకు వివిధ సేవలు అందించేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో కళ్యాణ మండప నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం మీడియాటుడే జూలై 18:**
పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో నిర్మించనున్న కళ్యాణ మండపం కోసం పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి స్థల పరిశీలన నిర్వహించారు. దేవాలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో కళ్యాణ మండపం నిర్మాణానికి అనువైన స్థలాన్ని పరిశీలించి, నిర్మాణానికి సంబంధించిన అంశాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. భక్తుల అవసరాలకు అనుగుణంగా విశాలమైన, ఆధునిక సౌకర్యాలతో కళ్యాణ మండపాన్ని నిర్మించేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం ప్రాంత ప్రజలకు ఎంతో ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన పుణ్యక్షేత్రమని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధితో పాటు భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. కళ్యాణ మండపం నిర్మాణం పూర్తయిన అనంతరం ఆలయంలో జరిగే వివాహాలు, ధార్మిక కార్యక్రమాలు, ఇతర ఆధ్యాత్మిక వేడుకలను మరింత సౌకర్యవంతంగా నిర్వహించుకునే అవకాశం భక్తులకు లభిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. నిర్మాణ పనులు నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేసేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పాల్గొన్నారు.

## డాక్టర్.లక్ష్మీ నారాయణ నాయక్ ని సన్మానించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**జనగామ జిల్లాపాలకుర్తి నియోజకవర్గం మీడియాటుడే జూలై 18:**
పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నేడు నిర్వహించిన అభినందన సభలో ఇటీవల యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడిగా నియమితులైన డాక్టర్.లక్ష్మీ నారాయణ నాయక్ ని ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్ కి శాలువా కప్పి,పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. సమాజ సేవతో పాటు ప్రజా సంక్షేమానికి ఆయన అందిస్తున్న సేవలను కొనియాడుతూ ట్రస్ట్ బోర్డు సభ్యులుగా ఆయన మరింత సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించి ప్రజలకు,భక్తులకు విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు ఘన సన్మానం నిర్వహించిన పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి శ్రీరమ్య ఇండస్ట్రీస్ అధినేత బండ్ల రాజశేఖర్ రెడ్డి ఉదారత అభినందించిన ఎమ్మెల్యే

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి నాగరాజు ( జూలై 18)**



గద్వాల పట్టణంలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సౌకర్యార్థం డిజిటల్ క్లాస్ రూమ్ ఏర్పాటుకు స్వచ్ఛమైన త్రాగునీటి అవసరాల కోసం శ్రీరమ్య ఇండస్ట్రీస్ అధినేత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల రాజశేఖర్ రెడ్డి సహాయ సహకారాలు అందిస్తానని ప్రకటించి గొప్ప ఉదారతను చాటుకున్నారు. గద్వాల పట్టణంలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన అదనపు గదులు, సైన్స్ ల్యాబ్ ప్రారంభోత్సవ సమావేశంలో ప్రభుత్వ పాఠశాలలో త్రాగు నీటి సమస్య ఉందని, అలాగే డిజిటల్ క్లాస్ రూమ్ (×ఫ్రీ) ఏర్పాటు చేయాలని విద్యార్థులు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. పాఠశాలలోని విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచేందుకు ఆధునిక ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ (×త్వతీఖషిఅజవ ఖీశ్రీఫ్ఱాఖఅవశ్రీ) డిజిటల్ క్లాస్ రూమ్ సౌకర్యాన్ని, అలాగే విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఆర్వో (=ూ) ప్లాంట్ త్రాగునీటి వసతిని కల్పించడానికి బండ్ల రాజశేఖర్ రెడ్డి ముందుకు రావడంతో గద్వాల్ ఎమ్మెల్యే ఆయనను అభినందించారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి డిజిటల్ విద్యా వసతులను కల్పించేందుకు, మౌలిక వసతుల కల్పనలో భాగస్వాములైన శ్రీరమ్య ఇండస్ట్రీస్ అధినేత బండ్ల రాజశేఖర్ రెడ్డి సేవా నిరతి ఎంతో అభినంద నీయమన్నారు. దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయవచ్చని ఆయన పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి అండగా నిలిచిన బండ్ల రాజశేఖర్ రెడ్డి కి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు



**సూర్యాపేట జిల్లా మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్:**
మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో అన్నదానాలు, అల్పాహార పంపిణీ, కేక్ కటింగ్, పండ్ల పంపిణీ, ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల స్రవంతి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో అల్పాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వి., జగదీశ్ రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పెరుమళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్, 8వ వార్డు కౌన్సిలర్ హిందు శ్రీ, సూర్యాపేట మండల మాజీ జడ్పీటీసీ జీడీ బిక్షం, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.బీఆర్ఎస్ హాయ్ కళ్లేపల్లి మహేశ్వరి దశరథ ఆధ్వర్యంలో అల్పాహార పంపిణీ నిర్వహించగా, పార్టీ నాయకులు పాల్గొన్నారు. శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి జగదీశ్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. 60 ఫీట్ రోడ్డులో బొలిశెట్టి మధు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వ హించగా, వార్డు ప్రజలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.48వ వార్డు కూరగాయల మార్కెట్‌లో మార్కెట్ అధ్యక్షుడు కాల్ రామ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాషా, యూసుఫ్ షరీఫ్, బొమ్మిడి అశోక్, శ్రీశైలం, అన్నపూర్ణమ్మ, జ్యోతి, కొండమ్మతో పాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.27వ వార్డులో బిఆర్ఎస్ జిల్లా నాయకులు కక్కిరేణి నాగయ్య గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. పల్స వెంకన్న, శబరి, కక్కిరేణి సత్యనారాయణ, రాపర్తి శ్రీను, మోహినుద్దీన్, రాపర్తి సైదులు, కక్కిరేణి ఆనంద్, తండు పరశురాం, రాపర్తి రవి, పిల్లలమర్రి రాజు, రాపర్తి రాము, బట్టు సైదులు, ఇండ్ల సురేష్, బైరు సాయి, రాపర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.22వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి మోత్కూరు సందీప్ ఆధ్వర్యంలో వార్డు ప్రజల మధ్య కేక్ కటింగ్ నిర్వహించారు. ట్రైసన్ శ్రీను, శ్రీనివాస్, బండర్ సతీష్, సుజాత, లక్ష్మి, సౌజన్య, అంజయ్య, దుర్గారావు, దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.బిఆర్ఎస్ లీగల్ సెల్ అధ్యక్షుడు నల్లగుంట్ల అయోధ్య, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తలమల్ల హసేన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి గోవులకు పండ్లు తినిపించి జగదీష్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన న్యాయవాదులు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ లీగల్ సెల్ న్యాయవాదులు కాకి రాంరెడ్డి, గ్రంధి వెంకటేశ్వర్లు, కొంపెల్లి లింగయ్య బాణాల విజయ్ కుమార్, డప్పు మల్లయ్య మీసాల శీను రేగట్టి లింగయ్య గౌడ్ అనుములపూరి సైదులు రేగటి శంకరయ్య గౌడ్ పిట్టల వెంకటేశ్వర్లు తొగిటి మురళి అల్లంనేని వెంకటేశ్వరరావు గద్దల శ్రీను చిప్పలపల్లి చిరంజీవి హనుమాన్ చింతల నాగార్జున కొమ్మ రమేష్ జటంగి శ్రీనాథ్ నాగరాజు రత్నావత్ లూనావత్ ప్రేమ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ నాయకుడు పల్స వెంకన్న ఆధ్వర్యంలో అపూర్వ బధిరుల పాఠశాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగదీశ్ రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు అంతటి విజయ్ కుమార్, రాపర్తి సైదులు, పరశురాం, రాపర్తి రామ్, రమేష్, సాయి, రషీద్, శ్రీను, కళ్యాణ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ పెరుమళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్ల పంపిణీతో పాటు 9వ వార్డులో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జగదీశ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# మహిళలకు ఉపాధితో ఆర్థిక స్వావలంబన

## గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే.



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి నాగరాజు (జూలై 18)**
మహిళలు వివిధ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించే శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటే ఉపాధి అవకాశాలు మెరుగుపడి ఆర్థిక స్వావలంబన సాధించవచ్చని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు జిల్లా కేంద్రంలోనీ బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద ఉన్న గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రంలో యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో మహిళలకు నిర్వహించిన ఉచిత శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నెలరోజుల పాటు మహిళలకు టైలరింగ్ బ్యూటీ పార్లర్, ఎంబ్రాయిడరీలో శిక్షణ ఇవ్వడంతో సొంతంగా పనులు చేసుకుని సంపాదించవచ్చన్నారు.ప్రస్తుతం సమాజంలో మహిళలు కూడా పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు పొదుపు సంఘాలలో ఉండడం వలన బ్యాంకుల ద్వారా అందించే రుణాలతో చిన్న చిన్న పరిశ్రమలను ఏర్పాటు చేసుకొని మహిళలు ఆర్థికంగా బలోపేతం చెందాలన్నారు.గద్వాల ప్రాంతంలో ఎక్కడా లేని వస్తువుల తయారీ పరిశ్రమను మహిళలు నిర్వహించి ఆర్థికంగా ఎదగాలని, దీనికి కావాల్సిన శిక్షణ, రుణ సదుపాయానికి తన వంతుగా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి, వైస్ చైర్మన్ శంకర్, ఎల్డిఎం శ్రీనివాసరావు, ఏపిడి శ్రీనివాస్, ఆర్ఎస్ఈటిఐ డైరెక్టర్ శ్రీనివాస్ నాయక్, పలువురు కౌన్సిలర్స్, మాజీ ప్రజాప్రతినిధులు, నేతలు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చని భవిష్యత్తే లక్ష్యం.. పర్యావరణ పరిరక్షణకు రోటరీ శ్రీకారం

## డిస్ట్రిక్ట్ గవర్నర్ పిలుపుతో గూడెంలో భారీ స్థాయిలో మొక్కల నాటే కార్యక్రమం

**కొత్తగూడెం: జూలై 18 వినోద్ మీడియా టుడే**
పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పుల నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని చాటిచెబుతూ రోటరీ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాబు క్యాంప్‌లో మొక్కల నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్--3150 గవర్నర్ రోటేరియన్ ఏ కె ఎస్ ఉదయ్ సుధీర్ పిలాని పిలుపు మేరకు నిర్వహించిన "డిస్ట్రిక్ట్ డిజైనటెడ్ డే ఆన్ ఎన్విరాన్మెంట్ " కార్యక్రమం పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం కలిగించేలా సాగింది. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, రోటరీ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షురాలు రోటేరియన్ నీరజా బురుగు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పండ్లతో పాటు ఔషధ మొక్కలను నాటి, వాటి సంరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మొక్కలను నాటడం మాత్రమే కాకుండా వాటిని పెంచి పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రోటరీ సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమానికి బాబు క్యాంప్ సర్పంచ్ శ్రీమతి నూనావత్ కుమారి ముఖ్య అతిథిగా హాజరై రోటరీ క్లబ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. పీడీజీ రోటేరియన్ అబ్రహాం, రోటేరియన్ ప్రసన్న కుమార్, రోటేరియన్ వెంకటరామయ్య, రాజశేఖర్ తదితరులు పాల్గొని మొక్కలు నాటారు.ఉపాధ్యాయులు, విద్యార్థులు, రోటరీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటిచెప్పారు. మొక్కలను భావితరాలకు అందించే అమూల్యమైన సంపదగా భావించి ప్రతి ఒక్కరూ వాటి సంరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా అధ్యక్షురాలు రోటేరియన్ నీరజా బురుగు మాట్లాడుతూ, 2026--27 రోటరీ సంవత్సరాన్ని పర్యావరణ పరిరక్షణతో ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని, సమాజానికి



ఉపయోగపడే విద్య, ఆరోగ్యం, పర్యావరణం, సేవా రంగాల్లో రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

# కాంట్రాక్ట్ కార్మికుల కడుపునిండే కొత్త పాలసీ కావాలి

## -కార్మికుల సంక్షేమం విస్మరిస్తే పుట్టగతులుండవ్



**మహబూబ్‌నగర్. మీడియా టుడే, జులై18:-**
ప్రభుత్వ ఆసుపత్రులలో కాలం చెల్లిన పాత ఏజెన్సీలను రద్దుచేసి కాంట్రాక్టు పారిశుధ్య సెక్యూరిటీ పేషెంట్ కేర్ సూపర్వైజర్ కార్మికుల కడుపు నింపే కొత్త పాలసీ కావాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని మెడికల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో కాంట్రాక్ట్ పారిశుధ్య సెక్యూరిటీ పేషెంట్ కేర్ విభాగాల కార్మికుల సర్వసభ్య సమావేశం రంగన్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ:- కార్మిక వర్గ సంక్షేమం విస్మరించిన ఏ పాలకులకు పుట్టగతులు ఉండవని జోష్యం చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రులలో కనీస వేతనాలకు నోచుకోక అనేక ఆర్థిక ఇబ్బందులతో రోగుల మలమూత్రాలు శుభ్రం చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల జీవితాలు మాత్రం మురికి కూపాలుగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ విధానమే బూటకమని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కొస్తే ఏజెన్సీల వ్యవస్థను, థర్డ్ పార్టీ పాలసీలను ధ్వంసం చేస్తూ కాంట్రాక్టు ఎంప్లాయిస్ కు కార్మికులకు కార్పొరేషన్ వ్యవస్థ తీసుకొచ్చి నేరుగా ప్రభుత్వమే వేతనాలు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినప్పటికీ నేటికీ అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కాలం చెల్లిన ఏజెన్సీలను రద్దు చేసి కనీస వేతనం 26,000 పెంచుతూ న్యూ టెండర్ నోటిఫికేషన్ విడుదల చేసి వెంటనే ప్రక్రియ ప్రారంభించాలని కోరారు. జీతాల పెంపుకై ఇప్పటికే అనేక రకాల ఆందోళనలు నిరసన కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. జులై 9న నిర్వహించిన చలో డీఎంఈ కార్యాలయానికి వేలాదిమంది కాంట్రాక్ట్ కార్మికుల ప్రభుత్వ తీరుపై అధికారుల ఉదాసీనత వైఖరి నిరసిస్తూ తరలివచ్చి జరిగిన మిలిటెన్సీ ఆందోళనలనే నిదర్శనమని అన్నారు.జనరల్ ఆస్పత్రికి తగినంత కార్మికులు లేరని దీని ఫలితంగా కార్మికులపై అదనపు పని భారం పడుతుందని, తగినంత పారిశుధ్య సెక్యూరిటీ పేషెంట్ కేర్ సిబ్బంది లేకపోతే ఆసుపత్రి పరిశుభ్రత, భద్రత,రోగి సంరక్షణ ఎలా సాధ్యమౌతుందని అన్నారు. జీతాలు పెంచే వరకు ఆసుపత్రి కార్మికుల పోరాటం ఆగదని,ప్రభుత్వం మానవత దృక్పథంతో తక్షణమే జీతాలు పెంచే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి బ్రాంచ్ యూనియన్ నేతలు కార్మికులు ఎస్.దేవానంద్, బి. చెన్నయ్య,బాల కోటి,జే నరసింహ,బాలరాజ్, అంజయ్య,నైసన్, యుగేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్, శంకర్,బాలరాజ్, ప్రకాష్,రామకృష్ణ, టంకర వెంకటన్న, , మన్యం, రాఘవేందర్,అంజి, గంగాధర్,కృష్ణ, వెంకటేష్, పద్మమ్మ,సత్యమ్మ,,సువర్ణ,నాగమణి రేణుక, వెంకటమ్మ, చంద్రకళ,సునీత,వరలక్ష్మి,లక్ష్మి,జ్యోతి,లక్ష్మమ్మ,మల్లమ్మ, శిరీష,ఎల్లమ్మ, సాయమ్మ, కవిత, జమున,భాగ్యమ్మ, నిర్మల,పద్మ,యాదమ్మ, చంద్రకళ,గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో జరిమానాతో జైలు శిక్ష

## -మూడు వారాలలో 559 కేసులు నమోదు

## -31మందికి వారం రోజులు జైలు శిక్ష - పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడి

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 18 :**
నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్ని లా అండ్ ఆర్డర్ మరియు ట్రాఫిక్ పి.ఎస్ లలో గడిచిన 3 వారాలలో డ్రంకన్ డ్రైవ్ లో 559 మంది పట్టు బడగా వారిని నిజామాబాద్, బోధన్ మరియు అర్మూర్ కోర్టులలో హాజరు పర్చగా ఇందులో 31 మందికి వారం రోజుల పాటు జైలు శిక్ష విధించడం జరిగిందని మిగిలిన వారికీ 52, 80,000/- జరిమానా విధించనైనది. కమిషనరేట్ పరిధిలో చేసిన తనిఖీలలో అధిక మొత్తములో త్రాగి వాహనములు నడిపి పోలీస్ లకు పట్టుబడటం జరుగుచున్నది, నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ మరియు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ సమీపాలలో వారి పోలీస్ స్టేషన్ పరిధిలలో వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతోంది. ఇందులో భాగంగా తేది: 29 జూన్ నుండి తేది: 17 జులై వరకు వాహన తనిఖీలు నిర్వహించగా ఇందులో మొత్తం 559 కేసుల నమోదు చేయడం జరిగింది. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, కింది విధంగా పలు సూచనలు, సలహాలు తెలియజేశారు. ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదు. వాహనానికి సంబంధించిన పత్రాలు సక్రమముగా తమ వద్ద ఉంచుకోగలరు. డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడిన వారి లైసెన్స్ 6 నెలల పాటు సస్పెండ్ చేయబడును. మద్యం త్రాగి వాహనం నడిపి అనుకోని రోడ్ ప్రమాదం జరిగినట్లయితే ఇన్సూరెన్సు లభించదు. మైనర్లు తాగి వాహనం నడిపి పోలీస్ లకు దొరికినట్లైతే మైనర్ వెహికల్ ఓనర్ పైన ఛార్జ్ షీట్ నమోదు చేయబడును. అలాగే జైలు శిక్ష విధించే అవకాశం కలదు. ఒక సారి కంటే ఎక్కువ సార్లు పట్టుబడితే జైలు శిక్ష విధించబడును మోటర్ వెహికల్ యాక్ట్ 1989 చట్టం సవరణ 2019 అమలులో ఉన్నందున డ్రంక్ అండ్ డ్రైవ్ లో మొదటిసారి




పట్టుబడితే, పదివేల జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష లేదా జరిమానా తో పాటు జైలు శిక్ష విధించబడును. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ లో రెండోసారి పట్టుబడినట్లైతే 15 వేల జరిమానా, లేదా జైలు శిక్ష లేదా జైలు శిక్షతో పాటు జరిమానా రెండు కూడా విధించబడతాయని కమిషనర్ తెలిపారు.

# 21 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న, సోనమ్ వాంగ్‌చుక్ ప్రాణాలను కేంద్ర ప్రభుత్వం కాపాడాలి

**- పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు. బీరెల్లి దానయ్య**

**- నీట్ పేపర్ లీకేజీ కి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి**

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి నాగరాజు (జూలై 18)**
దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలు, పేపర్ లీకేజీ ఘటనలు విద్యా వ్యవస్థపై తీవ్ర అనుమానాలను కలిగించాయి. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ప్రముఖ సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ 21 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష కొనసాగించడం ఆందోళనకరమైన విషయం.ఇప్పటికే ఆయన ఆరోగ్య పరిస్థితి క్షీణిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం. ప్రజాస్వామ్య దేశంలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసే ప్రతి పౌరుడి హక్కును ప్రభుత్వం గౌరవించాలి. సమస్యలను అణచివేయడం కాకుండా, చర్చల ద్వారా పరిష్కరించే దిశగా ముందుకు రావాలి.నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర, పారదర్శక దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే అవినీతి, అక్రమాలకు అడ్డుకట్ట వేయాలి. అలాగే సోనమ్ వాంగ్‌చుక్ ఆరోగ్య




పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వెంటనే ఆయనతో చర్చలు జరిపి, అవసరమైన వైద్య సహాయం అందించి, ఆయన ప్రాణాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలి.

# ఎస్.సి బాలుర వసతి గృహంను తనిఖీ చేసిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్.

**మహబూబ్‌నగర్, మీడియా టుడే ప్రతినిధి జులై 18:-**



మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో క్రిస్టియన్‌పల్లిలో ఉన్న ఎస్.సి. బాలుర వసతి గృహాన్ని శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహ ప్రాంగణం, వంటశాలను పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, పరిశుభ్రత, నిర్వహణను సమీక్షించారు. అనంతరం విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వసతి, భోజనం, పారిశుధ్యం, ఇతర సౌకర్యాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థులకు అన్ని మౌలిక సదుపాయాలు నాణ్యంగా అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

## -స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

**మహబూబ్‌నగర్. మీడియా టుడే ప్రతినిధి జులై 18:-**

**మహబూబ్‌నగర్ జిల్లా**



మూసాపేట మండలం పోల్కంపల్లి గ్రామంలో శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పర్యటించి సర్ ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించారు. డిజిటలైజేషన్ పనుల పురోగతి, నాణ్యత, ఖచ్చితత్వాన్ని సమీక్షించి, విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. డిజిటలైజేషన్ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడంతో పాటు ఖచ్చితత్వం, పారదర్శకత, డేటా సమగ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఎస్ఐఆర్-2026 కార్యక్రమం, పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు తదితర అంశాలపై వారితో చర్చించారు. తదుపరి మూసాపేట మండలం జానంపేట గ్రామ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. తరగతి గదులను సందర్శించి పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, విద్యా ప్రగతి, పాఠశాల రికార్డుల నిర్వహణ, ప్రభుత్వ విద్యా కార్యక్రమాల అమలును సమీక్షించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం జానంపేట గ్రామంలో ఎస్ఐఆర్-2026 ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ కేంద్రాన్ని కూడా పరిశీలించారు. డిజిటైజేషన్ పనుల పురోగతిని సమీక్షించిన అదనపు కలెక్టర్, ఎలాంటి పొరపాట్లు లేకుండా డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# నీట్ లో దిలా వర్ పూర్ విద్యార్థినికి ఉత్తమ ర్యాంకు

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో (మీడియా టుడే), జూలై 18**



నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ మండల కేంద్రంలోనీ దేగామ శ్రీనూత ఇంటర్మీడియట్ తర్వాతనే జరిగిన నీట్ పరీక్షలో అత్యుత్తమ మార్కులు సంపాదించింది. గ్రామానికి చెందిన దేగామ ప్రదీప్ శర్మ సంధ్యారాణి దంపతుల కుమార్తె శ్రీమత చిన్ననాటి నుండి చదువులో అందరికంటే ముందు అన్ని పరీక్షల్లో మంచి మార్కులు సంపాదించేది. శుక్రవారం విడుదలైన నీట్ ఫలితాల్లో 577 మార్కులు సాధించి ఆల్ ఇండియా 19537 ర్యాంకు సాధించింది. అలాగే ఈ డబ్ల్యూ ఎస్ కోట లో 2,251 ర్యాంకును సాధించింది. దిలావర్పూర్ గ్రామ నవాంజనేయ ఆలయంలో పూజారిగా దూప దీప నైవేద్యాలను సమర్పిస్తూ పూజలు నిర్వహిస్తున్న ప్రదీప్ శర్మ దంపతులు తమ కూతురు ఈ ర్యాంకును సాధించడం పట్ల తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. దిలావర్ పూర్ గ్రామానికి చెందిన దేగామ శ్రీనూత నీట్ ఫలితాల్లో అత్యుత్తమ ర్యాంకులు సంపాదించడం పట్ల గ్రామస్తులు అందించారు

# రైతులను పంటలతో పాటు ప్రభుత్వమూ వదిలేసిందా

## 23 రాష్ట్రాల్లో అమలవుతున్న 'ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన'

## తెలంగాణలో ఎందుకు లేద కలెక్టర్‌కు బీజేపీ, కిసాన్ మోర్చా వినతి రాష్ట్ర ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు

కొత్తగూడెం: జూలై 18 వినోద్ మీడియా టుడే



అకాల వర్షాలు ప్రకృతి వైపరీత్యాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నా, వారికి ఆర్థిక భరోసా కల్పించే 'ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికీ అమలు చేయకపోవడం దురదృష్టకరమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గొట్టెపుల్ల దుర్గా శ్రీనివాసరావు విమర్శించారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ దేశంలోని 23 రాష్ట్రాల్లో విజయవంతంగా అమలవుతున్న పంటల బీమా పథకాన్ని తెలంగాణ రైతులకు ఎందుకు దూరం చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. "పంటలు నష్టపోతే రైతు కన్నీళ్లు తుడవాల్సిన ప్రభుత్వం, పథకాలను పక్కన పెట్టి రైతులను అనిశ్చితిలోకి నెట్టేస్తోంది. ప్రకృతి విపత్తులతో ఒకవైపు రైతు నష్టపోతుంటే, మరోవైపు ప్రభుత్వం పంటల బీమాను అమలు చేయకపోవడం రైతాంగంపై నిర్లక్ష్యానికి నిదర్శనం" అని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్పొరేట్ చెరుకు భాగ్యలక్ష్మి, జాటోత్ వెంకన్న,దురిశెట్టి కుమార్, మోహనకృష్ణ, సముద్రాల గాయత్రి, రాపాక రమేష్, మిట్టపల్లి శ్రీనివాస్, మరియు బిజెపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# ప్రజల సంక్షేమం, సకాలంలో వర్షాల కోసం ఏటూరునాగారంలో వైభవంగా వరుణయాగం రాష్ట్ర అర్చక సంఘం నేతల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

**ములుగు జిల్లా**



ఏటూరునాగారం జులై(మీడియా టుడే)

రాష్ట్రం, జిల్లా, మండలం సుభిక్షంగా ఉండి సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షిస్తూ ములుగు జిల్లా ఏటూరునాగారం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో జిల్లా అర్చక సంఘం ఆధ్వర్యంలో వరుణయాగం, గణపతి పూజ, గౌరీ పూజలను అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర అర్చక సంఘం ప్రధాన కార్యదర్శి అమరేశ్వర్‌శర్మ, రాష్ట్ర కోశాధికారి హరికిషన్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. స్థానిక సర్పంచ్ కాకులమర్రి శ్రీలత, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహరావు దీపప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేదపండితులు యల్లాప్రగడ మణికంటశర్మ, యల్లాప్రగడ రుత్విక్ సాయిశర్మ వేదమంత్రోచ్ఛారణల మధ్య వరుణయాగాన్ని నిర్వహించారు. పూర్ణాహుతి అనంతరం యాగ జలాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి బొడ్రాయి అమ్మవారికి అభిషేకం నిర్వహించి, నూతన వస్త్రాలు సమర్పించి పుష్పాభిషేకం చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దూపదీప నైవేద్య పథకం కింద అర్హత పొందిన ఆలయ అర్చకులకు రాష్ట్ర అర్చక సంఘం నాయకులు ఐడీ కార్డులను అందజేశారు. అలాగే శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాన్ని కూడా దూపదీప నైవేద్య పథకంలో చేర్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల శ్రేయస్సు, రైతుల పంటల సమృద్ధి, రాష్ట్రాభివృద్ధి కోసం నిర్వహించిన ఈ వరుణయాగం భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపగా, కార్యక్రమంలో పాల్గొన్న అర్చకులు, ప్రజాప్రతినిధులు, భక్తులు యాగం విజయవంతంగా నిర్వహించిన రాష్ట్ర అర్చక సంఘం నాయకులు, వేదపండితులను అభినందించారు

## ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ--2026 ప్రక్రియను

# పారదర్శకంగానిర్దేశిత గడువులో పూర్తి చేయాలి

**జిల్లాలలో ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం పురోగతిపై జిల్లా వారీగా సమిక్"**

**రాష్ట్ర ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ హరి చందన దాసరి**




**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జులై 18**

: ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ--2026 (Special Intensive Revision--2026) కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా, నిష్పాక్షికంగా, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని రాష్ట్ర ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్, తెలంగాణ రాష్ట్ర స్కిల్, హ్యూమన్ క్యాపిటల్ అండ్ నాలెడ్జ్ ట్రైనింగ్ ఇనిషియేటివ్స్ (SHAKTI) శాఖ కార్యదర్శి శ్రీమతి హరి చందన దాసరి, అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ కలెక్టరేట్‌లోని ఐడీఓసీ సమావేశ మందిరంలో హనుమకొండ, వరంగల్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లాల్లో ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిపై జిల్లా వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్యుమరేషన్ ప్రక్రియ, ఇంటింటి సర్వే, ఫారాల పంపిణీ, స్వీకరణ, మ్యాపింగ్, డిజిటలైజేషన్, అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో చేర్చడం, అనర్హుల వివరాల పరిశీలన, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం తదితర అంశాలపై అధికారులతో సమగ్రంగా చర్చించి పలు సూచనలు చేశారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పూర్తి పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలని, ప్రతి అర్హుడైన ఓటరుకు ఓటు హక్కు కల్పించేలా క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలు, కాలపట్టికను కచ్చితంగా పాటిస్తూ కార్యక్రమాన్ని నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా హరి చందన దాసరి మాట్లాడుతూ, ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణపై ప్రజల్లో మరింత విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఓటర్లు ఎందుకు దరఖాస్తు సమర్పించాలి, ఎప్పుడు, ఎక్కడ, ఎలా సమర్పించాలి, అవసరమైన పత్రాలు ఏమిటి, తరచుగా అడిగే ప్రశ్నలకు (ఖీూూ) సమాధానాలు వంటి సమాచారాన్ని విస్తృతంగా ప్రచారంచేయాలనితెలిపారు. శాశ్వతంగా నివాసం మారిన వారు, వలస వెళ్లిన వారు, ఓటరు జాబితాలో మార్పులు చేయించుకోవాల్సిన వారు స్వచ్ఛందంగా తమ వివరాలు నమోదు చేసుకునేలా అవగాహన కార్యక్రమాలను మరింత ముమ్మరం చేయాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, పనితీరు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులతో నిరంతరం సమన్వయం కొనసాగిస్తూ, ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు సరైన సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అపార్ట్‌మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీలు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు (=ఔౌం), గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ఒక్క అర్హుడైన ఓటరు కూడా నమోదు కాకుండా మిగిలిపోకుండా చూడాలని పేర్కొన్నారు. జిల్లా అధికారులు ప్రతిరోజూ కార్యక్రమ పురోగతిని పోలింగ్ కేంద్రాల వారీగా విశ్లేషిస్తూ క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. రాష్ట్ర స్థాయి నుంచి అవసరమైన సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అదేవిధంగా రాజకీయ పార్టీల నుంచి వచ్చే సూచనలు, అభ్యంతరాలు, ఫిర్యాదులను సకాలంలో పరిశీలించి పరిష్కరించాలని, ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం పెంపొందేలా పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లాలో సర్ ప్రక్రియను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)-2026 కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ ప్రక్రియ పూర్తి అయిందని, డిజిటలైజేషన్ 72 శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. మిగిలిన డిజిలైజేన్ ప్రక్రియ సకాలంలో పూర్తి చేయుటకు చర్యలు తీకుంటామని స్పష్టం చేశారు. పర్యవేక్షణకు. నియోజకవర్గ స్థాయిలో ఆర్డిఓ, మండల స్థాయిలో తహసీల్దార్లు, మున్సిపల్ స్థాయిలో మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, ములుగు జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జి, హన్మకొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్లు రవి, సంధ్యారాణి, ఈ ఆర్ ఓ లు, ఏ ఈ ఆర్ ఓ లు, ఎన్నికల విభాగ పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కన్నులపండువగా వరుణ యాగం

**హాజరైన అర్చక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమరేశ్వర్‌శర్మ, రాష్ట్ర కోశాధికారి హరికిషన్**

**ఏటూరునాగారం: మీడియా టుడే)**

రాష్ట్రం, జిల్లా, మండలం సుభిక్షంగా ఉండాలని దూప దీప నైవేద్యం జిల్లా అర్చక సంఘం ఆధ్వర్యంలో చేపట్టి వరుణయాగం, గణపతి పూజ, గౌరి పూజలు కన్నులపండువగా జరిగాయి. ములుగు జిల్లాలోని ఏటూరునాగారం మండల కేంద్రంలోని శ్రీసీతారామచ ంద్రస్వామి ఆలయంలో అర్చకులు ఉదయం 9 గంటలకు గణపతి పూజను స్థానిక సర్పంచ్ కాకులమర్రి శ్రీలత, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహరావు చేతుల మీదుగా దీపారద చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ పాడిపంటలు, సంవృద్ధిగా వర్షాలు కురువాలని, సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ప్రత్యేక పూజలు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వరుడికి పూజలు చేసి వరుణ యాగం ను వేదపండితులు యల్లాప్రగడ మణికంటశర్మ, యల్లాప్రగడ రుత్విక్‌సా యిశర్మ పూజలు జరిపించారు. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమాన్ని ముగించుకొని వరుణయాగంలో ఏర్పాటు చేసిన జలాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి బొడ్రాయి అమ్మవారికి అభిషేకం చేసి నూతన వస్త్రాలను అర్చక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమరేశ్వర్‌శర్మ, రాష్ట్ర కోశాధికారి హరికిషన్ లు అలంకరించారు. భక్తులతో అమ్మవారికి పుష్పాభిషేకం చేశారు. తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఐటీ కార్డు పంపిణీదూప దీప నైవేద్యం కింద మంజూరైన ఆలయ అర్చకులకు రాష్ట్ర అర్చక సంఘం ప్రధాన కార్యదర్శి అమరేశ్వర్‌శర్మ, కోశాధికారి హరికిషన్‌లు ఐడీ కార్డులను రామాలయం అందజేశారు. రామాలయాన్ని కూడా దూప దీప నైవేద్యం స్కీంలో చేర్చాలని రాష్ట్ర అర్చకులకు ఆలయ చైర్మన్ అలువాల శ్రీనివాస్ విన్నవించారు. ఆలయం ప్రాగణం, ఆలయ అభివృద్ది బాగుందని, ఈసారి స్కీంలో పెట్టించే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యల్లాప్రగడ నాగేశ్వర్‌రావుశర్మ, సూర్యనారాయణశర్మ, ఏఎన్‌శర్మ, వెంకటరమణచార్యులు, కర్నె సాంబయ్య, ములుగు జిల్లా అధ్యక్షుడు మూడుంబై




రాఘునాథ చార్యులు, గౌరవ అధ్యక్షుడు పురుషోత్తం చార్యులు, శివ సత్యనారాయణ, వివేవాకనందస్వామి, రామాలయం కమిటీ ప్రధాన కార్యదర్శి కత్తెర శ్రీనివాస్, కోశాధికారి దీనబాంధవస్వామి, పోగుల లక్ష్మీనారాయణ, కిరణ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేవులపల్లి విజయ్, ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు, శివాలయం చైర్మన్ మడుగూరి ప్రసాద్ పాల్గొన్నారు.

# పాలమూరు విద్యా ఖ్యాతిని రాష్ట్ర, జాతీయ స్థాయికి తీసుకెళ్లిన రిషి మెడికల్ అకాడమీ

## - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి.



**మహబూబ్‌నగర్. జూలై 18(మీడియా టుడే):-**

ఇటీవల విడుదలైన నీట్--2026 ఫలితాల్లో రిషి మెడికల్ అకాడమీ ఒకే క్యాంపస్ నుంచి 125కు పైగా మెడికల్ సీట్లు సాధించి రాష్ట్ర విద్యారంగంలో సరికొత్త చరిత్ర సృష్టించడం పట్ల ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ఘన విజయం ఒక్క విద్యాసంస్థ విజయమే కాకుండా యావత్తు మహబూబ్‌నగర్ జిల్లా గర్వించదగ్గ చారిత్రాత్మక విజయమని పేర్కొన్నారు. ఒకప్పుడు ఉన్నత విద్య కోసం హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లాల్సిన పరిస్థితిని మార్చి, ఉమ్మడి జిల్లా విద్యార్థులకు సొంత జిల్లాలోనే నాణ్యమైన విద్యను అందిస్తూ, నీట్ వంటి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలకు ఉత్తమ కోచింగ్ అందిస్తున్న రిషి విద్యాసంస్థలది గొప్ప సేవ అని కొనియాడారు. గత దశాబ్ద కాలంగా కార్పొరేట్ విద్యా వలసలను గణనీయంగా తగ్గిస్తూ, 1000కు పైగా మెడికల్ సీట్లను సాధింపజేసి వేలాది మంది విద్యార్థుల వైద్య విద్యా కలలను సాకారం చేసిన రిషి విద్యాసంస్థల చైర్‌పర్సన్ చంద్రకళ , డైరెక్టర్ వెంకటయ్య లను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. విద్యా నాణ్యత, క్రమశిక్షణ, అత్యుత్తమ బోధన, ఫలితాల సాధనలో రిషి సంస్థలు చూపుతున్న అంకితభావం మహబూబ్ నగర్ కు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిందని ప్రశంసించారు. అనంతరం నీట్ --2026లో విశిష్ట ఫలితాలు సాధించిన విద్యార్థులను సత్కరించి, వారు భవిష్యత్తులో సమర్థులైన వైద్యులుగా ఎదిగి సమాజానికి నాణ్యమైన సేవలు అందించాలని, తమ విజయాలతో మహబూబ్ నగర్ ఖ్యాతిని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, రిషి విద్యాసంస్థల యాజమాన్యం, అధ్యాపకులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్ సాధనకై బీజేపీ మండల అధ్యక్షుడు

# వినుకొల్లు చక్రవర్తి ఆధ్వర్యంలో సమరభేరి

**తక్షణమే సిబ్బందిని నియమించాలని డిమాండ్ -మంత్రి సీతక్క వైఖరిపై మండిపడ్డ బీజేపీ శ్రేణులు**

**ములుగు జిల్లా ఏటూరునాగారం, జూలై18(మీడియా టుడే)**

ఏటూరునాగారం ని పూర్తిస్థాయి రెవెన్యూ డివిజన్‌గా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) శ్రేణులు సమరభేరి మోగించాయి. బీజేపీ మండల అధ్యక్షులు వినుకొల్లు చక్రవర్తి ముఖ్య భూమిక పోషించి, ప్రధాన కారకుడిగా నిలిచి ఈ భారీ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. వినుకొల్లు చక్రవర్తి నేతృత్వంలో సాగిన ఈ నిరసన ప్రదర్శనకు బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు డాక్టర్ జాడి రామరాజు ముఖ్య అతిథిగా హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ.. 2023 అక్టోబర్ 7న ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చినప్పటికీ, నేటికీ ఆఫీసర్లు, సిబ్బందిని నియమించకుండా ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని మండిపడ్డారు. మండల అధ్యక్షుడు వినుకొల్లు చక్రవర్తి నేతృత్వంలో బీజేపీ నాయకులు మాట్లాడుతూ, ఈ డివిజన్ కేవలం కాగితాలకే పరిమితమైందని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రస్తుత పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) జీవో విడుదలైన తర్వాత కూడా ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్ కాకుండా అడ్డుపడుతున్నారని ఆరోపించారు .మంత్రి సీతక్కకు ఏటూరు నాగారం, మంగపేట, తాడ్వాయి, కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపురం మండలాల ప్రజలపై, ముఖ్యంగా గిరిజన, దళిత, వెనుకబడిన వర్గాలపై నిజమైన ప్రేమ ఉంటే తక్షణమే ఇక్కడ సిబ్బందిని నియమించి కార్యాలయాన్ని పూర్తిస్థాయిలో ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వినుకొల్లు చక్రవర్తి ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ప్రజలందరినీ కలుపుకొని రెవెన్యూ డివిజన్ సాధన కోసం దశలవారీగా పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని




హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బర్తరపు నరేష్, జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు వావిలాల జనార్ధన్, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి గాడిచెర్ల రాజశేఖర్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పలక గంగ, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు గడ్డం శ్రీధర్, మండల నాయకులు ఎర్రల ఎల్లయ్య, మండల ఉపాధ్యక్షులు యానాల చంద్ర రెడ్డి, బొల్లె శ్రీను, మండల కార్యదర్శులు కందకట్ల రమేష్, దుర్గం దుర్గారావు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ఇరుస వడ్ల జగన్, మహిళా మండల అధ్యక్షురాలు ఆత్కూరి ప్రేమలత, మహిళా మోర్చా మండల ప్రధాన కార్యదర్శి మలకం స్వరూప, మండల సోషల్ మీడియా కన్వీనర్ దుర్గం శ్రావణ్, యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కొండ గొర్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు

మీడియా టుడే
ఆదివారం, జూలై19, 2026

## ఉచిత సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ--2027 రెసిడెన్షియల్ కోచింగ్‌కు దరఖాస్తుల గడువు నేడు జూలై 19తో ముగుస్తుంది

**ములుగు జిల్లా జులై18(మీడియా టుడే)**




హైదరాబాద్‌లోని తెలంగాణ షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ--2027 రెసిడెన్షియల్ కోచింగ్ కోసం ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణకు నేడు జూలై 19 చివరి తేదీ అని ములుగు జిల్లా ఎస్ సి అభివృద్ధి శాఖ అధికారి కొమురయ్య,,ఉమ్మడి వరంగల్ జిల్లా షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్ డైరెక్టర్ డా. కె. జగన్ మోహన్ తెలిపారు.తెలంగాణ రాష్ట్రానికి చెందిన ూజ, ూ, దీజ, మైనారిటీ మరియు దివ్యాంగ్రూషణవర్గాలకు చెందిన డిగ్రీ ఉత్తీర్ణులైన నిరుద్యోగ అభ్యర్థులు నేటిలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అధికారిక నోటిఫికేషన్ ప్రకారం దరఖాస్తుల చివరి తేదీ జూలై 19.దరఖాస్తు చేసిన అభ్యర్థులకు జూలై 26 ఆదివారం ఉదయం 11:00 గంటలకు, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, హనుమకొండలో ప్రవేశ పరీక్ష నిర్వహించబ డుతుంది.దరఖాస్తులు మరియు పూర్తి వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించండిూ ూబంఎ జఋతీఎశ్రీవ అధికారిక వెబ్‌సైట్7

## ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్న కోహెన్స్ (సువెన్) ఫార్మ పై చర్యలు చేపట్టాలి

**జనవాసాలకు దూరంగా ఫార్మను తరలించాలి**

**- సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు డిమాండ్.**

**సూర్యాపేట జిల్లా మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్:**




ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్న కోహెన్స్ (సువెన్) ఫార్మా పై కలెక్టర్ చర్యలు చేపట్టాలని సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం ధర్మ బిక్షం భవనంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో 5,6 18 వార్డులకు విస్తరించి ఉన్న వస్త్ర తండా, దాసాయిగూడెం, దురాజ్పల్లి, శాంతినగర్ ఆ ప్రాంతవాసులు కోహెన్స్ (సువెన్) ఫార్మా నుంచి వచ్చే కలుషితమైన నీటిని విడుదల చేయటం వల్ల భూగర్భ జలాలన్నీ కలుషితం చేసి ఆ నీరు నుంచి వచ్చే విషవాయువు లతో వచ్చే దుర్వాసన వల్ల పిల్లలు, పెద్దలు, మహిళలు, వృద్ధుల ప్రాణాలతో చెలగాటమాడుతూ వారు అనారోగ్యానికి గురవుతున్న పట్టించుకోకుండా ఫార్మ కంపెనీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సి ఎస్ ఆర్ (జూ= )నిధులు ఉన్నప్పటికీ ప్రజల అభివృద్ధి కేటాయించకుండా దుర్వినియోగం చేస్తున్నారని ఆయన అన్నారు. అక్కడి రైతులు పంటలు పండించినప్పటికీ ఈ కలుషిత నీరు వల్ల పంటలు నష్టం జరుగుతుందని ఆ రైతులను కూలీలుగా మార్చే వారి ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న ఈ ఫార్మని ఇక్కడ లేకుండా దూర ప్రాంతానికి తరలించాలని ఆయన కోరారు. కలెక్టర్ ఈ ఫార్మా పై చర్యలు తీసుకోవాలని అన్నారు. లేని పక్షంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. వారికి వెంటనే సి ఎస్ ఆర్ (జూ= ) నిధుల నుండి హెల్త్ క్యాంపులు పెట్టించాలని, అనారోగ్యంతో బాధపడుతున్నటువంటి వారికి ఆర్థిక సహకారం అందించాలని, పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి అనారోగ్యంతో చనిపోయిన వారికి ఆర్థిక సాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు బూర సైదులు, ఎడెల్లి శ్రీకాంత్, కప్పల రాము, బుల్లెదు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వారాహి మాతను దర్శించుకున్న తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్



**మర్కుక్,జులై 18(మీడియా టు డే**

సిద్దిపేట జిల్లా కుకునూరు పల్లి మండల కేంద్రంలోని ఒక ప్రైవేటు వెంచర్లో కొలువుదిరిన శ్రీ వారాహి దేవి అమ్మవారి ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మర్కుక్ మండల తాజా మాజీ ఎంపీపీ తండా పాండు గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో అందరూ సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మధుసుదన్ రెడ్డి, మ్యకల శ్రీనివాస్, దుర్గ ప్రసాద్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## విక్రమ్-1 రాకెట్ విజయం పై హర్షం వ్యక్తం చేసిన రామకోటి రామరాజు

**భారత అంతరిక్ష రంగంలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం**

**గజ్వేల్ జులై 18(మీడియా టు డే)**



శ్రీహరికోట నుంచి ప్రయోగించిన తొలి ప్రయివేట్ రాకెట్ విక్రమ్-1. ఇస్రో స్కైరూట్ ఏరోస్పేస్ సంయుక్తంగా చేపట్టిన విక్రమ్-1 రాకెట్ ప్రయోగం శనివారం విజయవంతం కావడం పై భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం భారత అంతరిక్ష రంగంలో కీలక మైలురాయిగా అభివర్ణించారు. దేశీయ విజ్ఞాన, సాంకేతిక శక్తికి ఇది నిదర్శనం అన్నారు. ఇందులో తెలుగు తేజాలు ఉండడం తెలంగాణకే గర్వకారణం అన్నారు. నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి దూసుకెళ్ళిన విక్రమ్-1 విజయంతో భారత అంతరిక్ష రంగంలో సరికొత్త అధ్యాయానికి అడుగు పడిందన్నారు.

# అభివృద్ధిపనుల్లోవేగంపెంచాలి

**పాలేరునియోజకవర్గఅభివృద్ధి పనులపైఅధికారులతో సమీక్ష నిర్వహించినమంత్రి పొంగులేటి**




**నేలకొండపల్లి జూలై 18 మీడియా టుడే ప్రతినిధి**

పాలేరు నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని, ప్రజలకువీటిఫలాలుత్వరితగతిన అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలనిరాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ,సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారంకూసుమంచి క్యాంపు కార్యాలయంలో పాలేరు నియోజకవర్గ అభివృద్ధి పురోగతిపై ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్,పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసిమంత్రి,వివిధ శాఖల అధికారులతో వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని, ప్రజలకు వీటి ఫలాలు త్వరితగతినఅందేలాఅధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో శనివారం పాలేరు నియోజకవర్గ అభివృద్ధి పురోగతిపై ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి మంత్రి, వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి, నియోజ కవర్గంలో జరుగుతున్న వివిధ నిర్మాణ, మౌళిక వసతుల పనులను ఇంజనీరింగ్ శాఖల వారీగా సమీక్షించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు ఎన్ని పనులు మంజూరయినది, వాటిలో ఎన్ని పనులకు టెండర్ ప్రక్రియ పూర్తయి పనులు ప్రారంభమయ్యాయి,ప్రస్తుతం క్షేత్రస్థాయిలో ఎన్ని పనులు పురోగతిలోఉన్నాయి,సాంకేతిక లేదా ఇతర కారణాల వల్ల ఇంకా టెండర్ కాని పనులు ఎన్ని ఉన్నాయి అనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. టెండర్లు నిలిచిపోయిన పనులకు అడ్డంకులను తొలగించి వెంటనే ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.మంత్రి మాట్లాడుతూఅభివృద్ధి పనులు సకాలంలో పూర్తి అయ్యేలా అధికారులు కార్యాచరణ చేయాలన్నారు. అభివృద్ధి పనుల నాణ్యతలో రాజీ లేదన్నారు.నిర్దేశిత గడువు లోపల పనులన్నింటినీ పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. పెండింగ్ బిల్లుల వివరాలు సమర్పించాలని మంత్రి తెలిపారు.అభివృద్ధి పనులు వేగంగా సాగాలంటే వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం చాలా ముఖ్యమని మంత్రి అన్నారు. అధికారులు ఒకరితో ఒకరు చర్చించుకుంటూ, ఎక్కడైనా సమస్యలు ఎదురైతే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పనులకు ఆటంకం కలగకుండా చూడాలన్నారు.ప్రజాదర్బార్ సందర్భంగా స్వీకరించిన దరఖాస్తులుపరిష్కరించాలన్నారు. శాఖల వారీగా ఎన్ని దరఖాస్తులు వచ్చింది, ఎన్ని పరిష్కారం అయింది, ఇంకనూ ఎన్ని పెండింగ్ లో ఉన్నది అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల పరిష్కారానికి నిధులు ప్రభుత్వం మంజూరు చేస్తుందని మంత్రి తెలిపారు. పాలేరు నియోజకవర్గంలో పూర్తిగా రీ సర్వే ప్రక్రియకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పాలేరు నియోజకవర్గం రాష్ట్రానికి ఆదర్శంగా రూపుదిద్దుకోవాలని మంత్రి అన్నారు.ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఎస్ఈ యుగంధర్ రావు, పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాస చారి, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, నియోజకవర్గ ఎంపీడీవోలు, తహశీల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుతో కాంగ్రెస్ సర్కార్ చెలగాటం

**వెంటనే స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి**

**ఒరిజినల్ సర్టిఫికెట్లు అందక అంధకారంలో వేలాది మంది నిరుద్యోగులు**

**రూ. 11 వేల కోట్ల నిధులు ఆపడంపై బీఆర్ఎస్ ములుగు జిల్లా నేత భూక్య జంపన్న తీవ్ర ఆగ్రహం**

**ప్రభుత్వ వైఖరి మారకుంటే రాష్ట్రవ్యాప్త ఉద్యమం తప్పదని హెచ్చరిక**




**ములుగు జిల్లా జులై18(మీడియా టుడే)**

కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగా రాష్ట్రంలోని వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టివేయబడుతోందని బీఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన ములుగులో ఒక ప్రకటన విడుదల చేస్తూ, రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇంటర్మీడియట్, డిగ్రీ, డిప్లొమా, నర్సింగ్ తదితర కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు పైచదువులు, ఉద్యోగాలు, పోటీ పరీక్షల కోసం అవసరమైన టీసీలు, మెమోలు, ఒరిజినల్ సర్టిఫికెట్ల కోసం కళాశాలలకు వెళ్తే తీవ్ర నిరాశ ఎదురవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం నుండి రావాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రాకపోవడంతో, కళాశాల యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నాయని, ముందుగా ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని స్పష్టం చేస్తున్నాయని భూక్య జంపన్న తెలిపారు. ప్రభుత్వ వైఫల్యానికి పేద విద్యార్థులను బలిచేయడం అత్యంత దారుణమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ. 11 వేల కోట్లకు పైగా స్కాలర్‌షిప్ బకాయిలు పేరుకుపోవడంతో ప్రైవేటు విద్యాసంస్థలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయాయని, అధ్యాపకులకు కనీసం జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితుల్లో కొన్ని కళాశాలలు మూతపడే స్థితికి వచ్చాయని విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాసంస్థలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికైనా విద్యార్థుల జీవితాలతో రాజకీయాలు చేయడం మానుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి హితవు పలికారు. పెండింగ్ నిధులను తక్షణమే విడుదల చేసి, ప్రతి విద్యార్థికి ఎలాంటి ఆటంకం లేకుండా సర్టిఫికెట్లు అందేలా ప్రభుత్వం అత్యవసర చర్యలు తీసుకోకపోతే, బీఆర్ఎస్ పార్టీ తరఫున విద్యార్థి లోకాన్ని ఏకం చేసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని భూక్య జంపన్న హెచ్చరించారు

## అధిక రుసుము వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవు

**ఈ - డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ -తప్పుగా డాక్యుమెంట్స్ అప్లోడ్ చేస్తే చర్యలు తప్పవు**

**ఇకపై మీ సేవలో డిజిటల్ రశీదులు**



**ములుగు జిల్లా జులై18(మీడియా టుడే)**

ములుగు మున్సిపాలిటీ పరిధి లోని పలు మీసేవ కేంద్రాలను ఈ - డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్, మీసేవ మేనేజర్ విజయ్ తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు.కొత్తగా వచ్చిన ూజ మేమో ప్రింట్, యూరియా బుకింగ్, ఫార్మర్ రిజిస్ట్రేషన్ మరియు వ్యవసాయేతర మార్కెట్ విలువ సర్వీసుల గురించి మీసేవ నిర్వాహకులకు వివరించారు. ఏ విధమైన టెక్నికల్ సమస్యలు వచ్చిన అతి త్వరగా క్లియర్ చేస్తామని ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ప్రతి అప్లికేషన్ నమోదు చేయాలని తెలిపారు.కులం, ఆదాయం, నివాసం, జనన , మరణ కుటుంబ ధృవీకరణ పత్రం, నేటివిటి, గ్యాప్ , నాన్ క్రిమీ లేయర్ వంటి సర్టిఫికేట్లు ఎన్ని సార్లు అయినా తీసుకునే వెసులుబాటు కలదని ఈ - డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ తెలిపారు . మీసేవ కేంద్రాలను ప్రజలకు ఇప్పుడు అందుబాటులో ఉండి జూణ గైడ్లెన్స్ ప్రకారం మీ సేవ కేంద్రాన్ని నడపవలనని సూచించారు. ఆపరేటర్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అన్ని రకాల మీసేవ, భూభారతి మరియు మిగతా ఆన్లైన్ సర్వీస్ లను ప్రజలకు అందించాలని సూచించారు.మీసేవ సెంటర్లో తప్పకుండా సిటిజెన్ చాప్టర్, భూభారతి కి సంబంధించిన ఫ్లెక్సీలు, మీసేవ లోగో, మరియు తాసిల్దార్, ఈడీఎం, పరిష్కారం కాల్ సెంటర్ల యొక్క ఫోన్ నెంబర్లు తప్పనిసరిగా ఉండవలెనని ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ ఆదేశించారు. కళ్యాణ లక్ష్మి, ఖణ×ణ(సదరం), బర్త్ మరియు డెత్ సర్టిఫికెట్లు ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని మరియు మీసేవ ఆపరేటర్లు ప్రజల పట్ల సున్నితంగా ఉంటూ వారికి మీసేవ సర్వీసులను మరియు ఇతర అన్ని రకాల ఆన్లైన్ సేవలను అందించాలని ఆదేశించారు. నిర్ణీత రుసుము కంటే ఎక్కువ రుసుము దరఖాస్తుదారుడు నుంచి తీసుకున్నట్లయితే తప్పనిసరిగా అట్టి మీసేవ సెంటర్ పై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ తెలిపారు.అదేవిదంగా రాష్ట్రంలో పౌర సేవలను పారదర్శకంగా వేగవంతంగా అందించేందుకు ప్రభుత్వం నూతన విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చింది. గ్రామ పాలనాధికారులు మరియు రెవిన్యూ ఇన్స్పెక్టర్లు వినియోగించుకునే విధంగా ప్రత్యేక మొబైల్ అనువర్తనాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇకపై పౌర సేవల దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, రెవెన్యూ సిబ్బంది నివేదికల సమర్పణ తదితర ప్రక్రియ మొత్తం ఆన్లైన్ విధానంలోనే కొనసాగుతుంది . కాగిత రహిత విధానం అమలులోకి రావడంతో సమయానికి సేవలు అందడం, పారదర్శకత పెరగడం జరుగుతుందని ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ తెలిపారు. ప్రస్తుతం ఆదాయం,కులం, నివాసం, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం, లేట్ రిజిస్ట్రేషన్ బర్త్ మరియు డెత్, అగ్రికల్చరల్ మార్కెట్ వాల్యూ , గ్యాప్ సర్టిఫికెట్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చారు. మీసేవ ద్వారా అప్లై చేస్తే దరఖాస్తు తొలుత గ్రామ రెవెన్యూ పాలనాధికారి(జీపీవో)కి లాగిన్‌లోకి వస్తుంది. ఆయన విచారణ తర్వాత మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్(ఎంఆర్ఐ)కి, తదనంతరం ఆర్ఐ నేరుగా తహసీల్దార్ లాగిన్‌కి చేరవేరుస్తారని ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ తెలిపారు.అలాగే కొత్త విధానం ప్రకారం మీ సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకున్న వెంటనే దరఖాస్తుదారుడికి రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్ కు ఒక ఎస్ఎంఎస్ వస్తుంది. అందులో అప్లికేషన్ నెంబర్ సర్వీసు పేరు చెల్లించిన ఫీజు వివరాలతో పాటు ఒక హైపర్ లింక్ ఉంటుంది. పౌరులు ఆ లింకు పై క్లిక్ చేసి తమ రసీదును ఎప్పుడైనా వీక్షించవచ్చు డౌన్లోడ్ చేసుకోవచ్చు లేదా ప్రింట్ తీసుకోవచ్చు సర్టిఫికెట్ చేతికి వచ్చేవరకు ఈ ఎస్ఎంఎస్ ను సురక్షితంగా ఉంచుకోవాలని ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ సూచించారు. దీనివల్ల కాగితాలు పోగొట్టుకునే భయం ఉండదు అలాగే మీసేవ అప్లికేషన్లో సదరు మెసేజ్ తిరిగి పంపించే సౌకర్యాన్ని కల్పించారని ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మీసేవ జిల్లా మేనేజర్ పోలోజు విజయ్ మరియు మీసేవ సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి

**ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం స్వీకరణ- సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్,**

**మర్కూక్ జులై 18(మీడియా టు డే )**

మర్కుక్ మండలం దామరకుంట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను శనివారం రోజున సందర్శించిన సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్, పాఠశాలలోని తరగతి గదులను పరిసరాలను పరిశీలించి, విద్యార్థుల విద్యా ప్రమాణాల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజనం అందిస్తున్న తీరును పరిశీలించి విద్యార్థులతో కలిసి నేలపై కూర్చుని భోజనాన్ని స్వీకరించారు.భోజనం ఎలా ఉంది అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినీ విద్యార్థులకు పౌష్టికాహారంతో కలిసిన నాణ్యమైన ఆహారాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని, విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సిబ్బందికి సూచించారు, విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు, ఈ



కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీపీ పాఠశాలలో నెలకొన్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

## ఏబీవీపీ జిల్లా కన్వీనర్ మొక్తాల శంతన్.



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 18):**
నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండల కేంద్రంలో ఉన్న కేజీబీవీ పాఠశాలలో నెలకొన్న సమస్యలపై తక్షణమే పరిష్కరించాలని జిల్లా విద్యాశాఖ అధికారి డిఇఓ రమేష్ కి ఏబీవీపీ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ శాంతన్ మాట్లాడుతూనాగర్ కర్నూల్ జిల్లా, తిమ్మాజిపేట కస్తూర్బా బాలికా విద్యాలయములో చోటుచేసుకుంటున్న పరిణామాలు కె. పుష్పలత, ఎ.ఎన్.యం. వారి విధి నైట్ డ్యూటీలో విద్యార్థినులతో తలకు నూనె పెట్టించుకొని మసాజ్ చేయించుకోవ డము, రాత్రి వేళల్లో విద్యార్థినులతో చపాతీలు చేయించుకోవడము చూసిన కొందరు విద్యార్థినులు అప్పటి పాఠశాల ప్రత్యేక అధికారికి సమాచారము ఇవ్వడముతో సి.సి. ఫుటేజ్ వివరాలతో దాదాపు 2 నెలల క్రితమే తమరికి ఫిర్యాదు ఇచ్చినట్లు సమాచారం ఉందని ఇంతవరకు అలాంటి చర్యలు తీసుకోలేదని. ఈ నెల 9వ తేదీన పాఠశాలలో హెల్త్ డిపార్ట్మెంట్ వారు 14 సం॥రాల లోపు విద్యార్థినులకు (హ్యూమన్ పంపిలోమావిరస్ వాక్సిన్ వేసిన కార్యక్రమములో ఎ.ఎన్.యం. పాల్గొనలేదని సమాచారము ఇచ్చిన వంట మనుషులు, అటెండర్ పాఠశాలలోని విద్యార్థినులకు పంచాల్సిన గుడ్లను, పండ్లను మరియు నాన్వెజ్ చికెన్ మరియు మటన్ ను టిఫిన్ బాక్సులు, కవర్లలో పెట్టుకొని తీసుకువెళ్తున్నట్లు అప్పటి పాఠశాల ప్రత్యేక అధికారిణి సి.సి. ఫుటేజ్ వివరాలతో దాదాపు 2 నెలల క్రితమే తమరికి ఫిర్యాదు ఇచ్చినప్పటికీ. ఇంతవరకు చర్యలు తీసుకోలేదని కె. కవిత, కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్ విద్యార్థినులకు ఎలాంటి కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించకుండా విద్యార్థినులకు ఆన్లైన్ ద్వారా బట్టలు, వాచీలు ఇతర వస్తువులు బుక్ చేసి తెప్పించి అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు మా దృష్టికి రావడం జరిగిందని. అదే విధముగా కొన్ని రోజుల క్రితము ఆర్.జె.డి. పాఠశాలను సందర్శించిన సందర్భములో పాఠశాలలో మీటింగ్ పెట్టి విద్యార్థులకు విషయాలు చెప్పుకుంటూ జిల్లాలో పనిచేసిన ఒక అధికారి తప్పు చేయడము వల్ల అతనిని జిల్లా నుండి పంపివేయిం చడము జరిగింది అని చెప్పిన మాటలన్నింటిని తన మొబైల్లో లో రికార్డింగు చేసి స్టాఫ్ గ్రూప్ పెట్టి ఆ అధికారికి పంపించడము జరిగినదని తెలిపారు. ఇట్టి విషయాలన్ని ఆర్. జె.డి. దృష్టిలో, డి.ఇ.ఒ. దృష్టిలో ఉన్నా ఇంతవరకు చర్యలు అలాంటి తీసుకోలేదని. ఈ నెల 3వ తేదీన కుమ్మెర గ్రామానికి చెందిన కె. సహర్ష మరియు కె. అవిక ఇద్దరు విద్యార్థినులను పాఠశాలలోని సిబ్బంది ఇబ్బంది పెట్టడము వలన అర్ధరాత్రి ప్రహరీగోడ దూకి బస్టాండుకు చేరుకొని బస్సు ఎక్కి ఉదయము 6 గంటల వరకు నాగర్కర్నూల్ చేరుకున్నారు. నాగర్ కర్నూల్ బస్టాండులో తెలిసిన వారు వారి తల్లిదండ్రులకు సమాచారము ఇవ్వడముతో వారు నాగర్ కర్నూల్ బస్టాండుకు వచ్చి తమ పిల్లలను ఇంటికి తీసుకొని వెళ్ళి మా పిల్లలు ఇంటికి వచ్చినారని పాఠశాలకు సమాచారము ఇచ్చే అంత వరకు కూడా ఆ రోజు డ్యూటీలో ఉన్న నైట్ వాచఉమెన్కు గాని, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్కు గాని ఇట్టి విషయము తెలియదు. ఇట్టి విషయము మీ దృష్టిలో ఉన్నా చర్యలు ఎందుకు తీసుకోలేదు. ఈ నెల 9వ తేదీన పాఠశాలకు చెందిన టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది అధికారులకు సమాచారము ఇవ్వకుండా పాఠశాలను జిల్లా కలెక్టర్ కార్యాలయనకు వెళ్ళినట్లు సమాచారము ఉన్నది. ఆ రోజు పాఠశాలలో మాథ్స్ టీచర్ ఒక్కరే డ్యూటీలో ఉన్నట్లు సమాచారము. ఇట్టి విషయము తెలిసిన డి.ఇ.ఒ., యం.ఇ.ఒ. ఆఫీసు నుండి తిమ్మాజిపేట ప్రైమరీ పాఠశాల హెడ్మాస్టర్ నిరంజన్ ని పంపించి నివేదికతెప్పించుకున్నప్పటికి ఇంతవరకు వీరిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు.గత వారం కిందట తిమ్మజీపేట మండలం కొడుపర్తి గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్తినులను పి. ఈ. టీ విపరీతంగా కొట్టడం జరిగింది. అందులో ఒక్క విద్యార్థికి సెమీ ఆర్ఫాన్ తండ్రి లేదు అటి విద్యార్థిని తల్లి కులి పని చేసుకుంటూ జీవనం సాగిస్తునారు. తల్లి పాఠశాలకి వెళ్లి నా యొక్క బిడ్డ ఈ యొక్క పాఠశాలలో చదవధాని దరఖాస్తు చేసుకున్నారు బోనఫైడ్ తీసుకెళ్లి తిమ్మాజిపేట ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ తీసుకుంటున్నటు సమాచారం. కావున ఇటీ పి.ఈ.టీ పై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోగలరు. ఈ యొక్క విషయాలపై సమస్యలపై తక్షణమే స్పందించకపోతే ఏబీవీపీ పెద్దదైన ఆంధ్రానాస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగన మోని బంగారు బాబు, నగర కార్యదర్శి ప్రసాద్ కుమార్, వంశీ, శివ, ఏబీవీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాలాపూర్ చౌరస్తా భవన నిర్మాణ కార్మిక కూలీలకు అండగా KLR

**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 18 న్యూస్**
ప్రశాంతి హిల్స్ డివిజన్ 58 లో. బాలాపూర్ చౌరస్తాలో రోజువారీ కూలీలు రోజు దాదాపు 1500వందల మంది చాలా తీవ్రమైన ఇబందులకు గురవుతున్నారు కనీస వసతులు లేక సత మత మావ్ తున్నారు రోడ్ ఇరుకుగా ఉండడంవల్ల వాహనదారులు తీవ్ర ఇబందులకు గురి అవుతున్నరు ఈ ఇసమస్య కార్మిక సంఘశీ నాయకులు ౹ాజజ ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు సమస్య తెలుసుకొని మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి మాజీ మీూా కిచన్న గారి లక్ష్మా రెడ్డి గారికి తెలియజేసారు ఈరోజు గోపాల్ రెడ్డి ఆహ్వానం మేరకు ఖూ= గారు విచ్చేసి కూలీలు లతో మాట్లాడి పడుతున్న ఇబందులు చూసి అతి త్వరలో చక్కటి పరిస్కారం చూపుతానను హామీ ఇచ్చారు ఈ కార్యక్రమానికి TPCC సభ్యులు దేపా భాస్కర్ రెడ్డి వారితోపాటు కమిటీ సభ్యులు గట్టు వీరయ్య, పన్నాల సురేష్, జెగన్ సత్యం, మరియు మాజీ కోప్షన్ సభ్యులు జెటవత్ రవినాయక్, మహిళా అధ్యక్షులు కాట్నే పద్మ మహిళ స్టేట్ సెక్రటరీ ఎ రవెల్లి అరుణ ౦ఎ౨ఎవశ్రీశ్రీ అధ్యక్షులు మాదరి శ్రీనివాస్, + రవీందర్ రెడ్డి ఇందిరమ్మ కమిటీ సభ్యులు ధరవత్ స్వామినాయక్ మండల్ యాత్ ఉప అధ్యక్షులు వరికుప్పల శివ, ఆలేటి గిరిబాబు, గడివేముల కృష్ణ ,మట్ట సత్యనారాయణ ,గుడేటి లక్ష్మా



చారి నర్సింహా .డేరింగుల వంశీ , కేతావత్ చిన్న మూడవత్ లోకేష్ మూర్తి, అంజయ్య బాకు జానయ్య మరియు కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం

## మరుగుదొడ్లు లేక విద్యార్థుల అవస్థలు- బీసీ,ఎస్సీ,ఎస్టీ విద్యార్థుల పట్ల ప్రభుత్వానికి నిర్లక్ష్యం ఎందుకు?




**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 18):**
నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం కొండనాగుల గ్రామంలోని బీసీ బాలుర వసతి గృహాన్ని నాగర్కర్నూల్ జిల్లా బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ కో-ఆర్డినేటర్ సాయి మహరాజ్ సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడగా, హాస్టల్లో మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో ఎప్పుడైనా కూలిపోతుందనే భయంతో జీవిస్తున్నామని తెలిపారు. గతంలో భవనం శిథిలాలు పడటంతో కొంతమంది విద్యార్థులకు గాయాలయ్యాయని, వచ్చిన ప్రతి అధికారికి మా సమస్యను చెప్పిన ఎవరు పట్టించుకోవట్లేదు అని విద్యార్థులు వివరించారు.ఈ సందర్భంగా సాయి మహరాజ్ మాట్లాడుతూ కూలి పనులు చేసుకుని జీవించే పేద కుటుంబాలు తమ పిల్లల ఉన్నత విద్య కోసం ప్రభుత్వ వసతి గృహాలపై ఆధారపడుతున్నారని,కానీ అక్కడ కనీస సౌకర్యాలు కూడా లేకపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని,ఈ పరిస్థితుల్లో విద్యార్థులను చూడడం అత్యంత బాధాకరమన్నారు. ప్రభుత్వాలు మారుతున్నా బీసీ,ఎస్సీ,ఎస్టీ వసతి గృహాల పరిస్థితి మాత్రం మారడం లేదని విమర్శించారు.ఈ సమస్యపై గత ఏడాది ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్కు వినతిపత్రం సమర్పించి, తక్షణ చర్యలు తీసుకోవాలని కోరినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి పరిష్కారం లభించలేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి.శిథిలావస్థలో ఉన్న భవనాన్ని తొలగించి నూతన వసతి గృహ భవనాన్ని మంజూరు చేయాలని,విద్యార్థులకు తక్షణమే మరుగుదొడ్లు, తాగునీరు, భద్రతతో కూడిన వసతి వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని,బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల విద్యాభవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక చర్యలు చేపట్టాలని సాయి మహరాజ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ,ఎస్సీ,ఎస్టీ- జేఏసీ బల్మూరు మండల నాయకులు కిషోర్ ముదిరాజ్,చంద్రశేఖర్ మహరాజ్,బిక్షపతి పాల్గొన్నారు

### ఎల్ నినో ప్రభావం వల్ల ఎదురయ్యే సవాళ్లను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు

# అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో ముందస్తుప్రణాళికలతో సిద్ధంగా ఉండాలి

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిది . మీడియా టుడే జూలై 18:**
ఎల్ నినో ప్రభావం వల్ల ఎదురయ్యే సమస్యలు పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై శనివారం డా. బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, పిఆర్, విద్యుత్తు, వ్యవసాయ, రవాణా, గృహ నిర్మాణ శాఖలు తదితర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాల వారిగాజిల్లా ఇన్చార్జ్ మంత్రులు అధ్యక్షతన19వ తేదీ ఆదివారం నుండి జిల్లా స్థాయి ఎల్ నినో ప్రత్యామ్నాయ ప్రణాళికా సమీక్షా సమావేశం నిర్వహించనున్న సందర్భంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు.వాతావరణ మార్పుల నేపథ్యంలో వ్యవసాయం, తాగునీరు, విద్యుత్ రంగాలపై పడే ప్రభావాన్ని తగ్గించడానికి క్షేత్రస్థాయిలో పకడ్బందీ చర్యలు చేపట్టాలని సూచించారు.వాతావరణ శాఖ సూచన మేరకు కాలానుగుణ అంచనాలు, వర్షపాత అవుట్లుక్ ఆధారంగా జిల్లా ప్రణాళికా అధికారి ఆధ్వర్యంలో రైతులకు, ప్రజలకు ఎప్పటికప్పుడు ముందస్తు సమాచారాన్ని చేరవేయాలని తెలిపారు.? తక్కువ వర్షపాతం నమోదైన పరిస్థితులను తట్టుకునేలా స్వల్ప, మధ్యకాలిక పంటల విత్తనాలను అందుబాటులో ఉంచాలని వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. బిందు సేద్యం పంటల వైవిధ్యీకరణపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు.? భారీ, మధ్యతరహా, చిన్న నీటిపారుదల ప్రాజెక్టులలో అందుబాటులో ఉన్న నీటి నిల్వల సామర్థ్యాలను త్రాగునీరుకు ఇబ్బంది లేకుండా చూడాలని నీటిపారుదల శాఖ అధికారులకు సూచించారు. భూగర్భ జలాల రీఛార్జ్ స్థితిగతులపై నిరంతర నిఘా ఉంచాలన్నారు.మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖలు సమన్వయం చేసుకుంటూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటికి ఇబ్బందులు రాకుండా ప్రణాళికలు రూపొందించుకోవాలని, ఎక్కడా నీటి కొరత రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఎండల తీవ్రత పెరిగే అవకాశం ఉన్నందున నిరంతర విద్యుత్ సరఫరాకు విద్యుత్ శాఖ సిద్ధంగా ఉండాలని తెలిపారు. పశువులకు మేత కొరత రాకుండా పశుగ్రాస నిల్వలతో పాటు పశువుల ఆరోగ్య సంరక్షణకు సంవర్ధక శాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ప్రణాళిక, వైద్య, మున్సిపల్, పంచాయతి రాజ్, ఇరిగేషన్, విద్యుత్తు, వ్యవసాయ, ఉద్యాన వన శాఖ తదితరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 21వ తేదీ మంగళవారం వరంగల్ లో జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమీక్షా సమావేశం నిర్వస్తున్నందున అన్ని శాఖల అధికారులు ఎల్ నినో ప్రభావంపై శాఖల వారిగా సమగ్ర కార్యాచరణ తయారు చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో వైద్య, మున్సిపల్, పంచాయతి రాజ్, ఇరిగేషన్, ప్రణాళిక, విద్యుత్తు, వ్యవసాయ, ఉద్యాన వన శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పొంగులేటిసమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినఆరెగూడెం(టి డి పి) సర్పంచ్ వడే విశాల

**నేలకొండపల్లి జూలై 18 మీడియా టుడే**



నేలకొండపల్లి మండల పరిధిలోనిఅరెగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ (టీడీపీ)వడ్డే విశాల శనివారం తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీలోకి చేరిన వారికి మంత్రి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ లోకి వచ్చిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని ఆయన మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు.నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారాములు.కాంగ్రెస్ పార్టీ నాయకులు జెర్రీపోతుల సత్యనారాయణ.వడ్డే జగన్. నవత బ్రహ్మం. బొడ్డు బొందయ్య.జెర్రి పోతుల అంజని.కన్నా రెడ్డి. మాజీ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ. తదితరులు పాల్గొన్నారు.

# వినుకొల్ల చక్రవర్తి ఆధ్వర్యంలో బస్సు స్టాండ్ వద్ద ధర్నా



ఏటూరునాగారం మండల కేంద్రంలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు ప్రభుత్వం వెంటనే ఆమోదం తెలపాలని బీజేపీ మండల అధ్యక్షులు వినుకొల్ల చక్రవర్తి ఆధ్వర్యంలో బస్సు స్టాండ్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ జాడి రామరాజు మాట్లాడుతూ, నాటి ఎమ్మెల్యేగా ఉండి నేడు పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వారు ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై తన అభిప్రాయాన్ని స్పష్టం చేయా

# మదినాగూడ డివిజన్ నుంచి యువ సంగ్రామం సదస్సుకు భారీగా తరలిన యువత

**శేర్లింగంపల్లి మీడియా టుడే న్యూస్ జూలై 18**



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేపట్టిన యువ సంగ్రామం సదస్సుకు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మదినాగూడ డివిజన్ నుంచి భారీ సంఖ్యలో యువత, విద్యార్థులు, బీఆర్ఎస్ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.శ్రీ వాలా హరీష్ రావు ఆధ్వర్యంలో మదినాగూడ డివిజన్ నుంచి యువత, విద్యార్థులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సరూర్నగర్కు బయలుదేరి సదస్సులో పాల్గొన్నారు. యువత సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలనే లక్ష్యంతో నిర్వహించిన సదస్సుకు విశేష స్పందన లభించింది.ఈ కార్యక్రమంలో మదినాగూడ డివిజన్కు చెందిన బీఆర్ఎస్ నాయకులు , కార్యక్రమంలో మిగ్గిన మలారెడ్డి అన్న, సంఘారెడ్డి అన్న, జనార్ధన్ గౌడ్ అన్న, గణేష్ రెడ్డి అన్న, సుబ్బు అన్న, పృథ్వీ అన్న, కృష్ణ అన్నతో పాటు పలువురు నాయకులు, , యువత, విద్యార్థులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని సదస్సు విజయవంతం కావడానికి తమ వంతు సహకారం అందించారు.

# సాధన సొసైటీ, శాంతి నిలయాలను సందర్శించిన మండల న్యాయ సేవల కమిటీ ఛైర్మన్, సివిల్ జడ్జి : జి.సబిత

**మీడియా టుడే వలిగొండ జూలై :18**





యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని టేకుల సోమవారం గ్రామంలోని సాధన మానసిక వికలాంగుల సొసైటీ, వలిగొండ పట్టణ కేంద్రంలోని శాంతి నిలయం ను రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జి జి.సబితా ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా సంస్థల నిర్వహణ, పరిశుభ్రత, నివాస సౌకర్యాలు, ఆహార ఏర్పాట్లు, వైద్య సేవలు, మౌలిక వసతులు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే అక్కడ నివసిస్తున్న వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, వారికి అందుతున్న సంరక్షణ, సేవల గురించి సంస్థల నిర్వాహకులతో మాట్లాడారు. సంస్థల్లో నివసిస్తున్న ప్రతి ఒక్కరికీ సురక్షితమైన, పరిశుభ్రమైన, గౌరవప్రదమైన వాతావరణం కల్పించేందుకు నిరంతరం కృషి చేయాలని నిర్వాహకులకు సూచించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన వ్యక్తులు, నిరాశ్రయులు, వృద్ధుల సంక్షేమం పట్ల సమాజంలోని ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి సహకరించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అనంతరం సంస్థల నిర్వాహకులు అందిస్తున్న సేవలను అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే సేవాభావంతో కొనసాగించాలని ఆకాంక్షించారు.

# ఫీజు రీయింబర్స్మెంట్స్ వెంటనే చెల్లించాలి

## టిడిపి మందమర్రి పట్టణ అధ్యక్షుడు వాసనల సంపత్.



**మందమరి జూలై 18, మీడియా టుడే.**
పేద విద్యార్థులు ఉన్నత చదువులకై ప్రభుత్వం వెంటనే ఫీజు రీయింబర్స్ చేయాలని మందమర్రి టిడిపి పట్టణ అధ్యక్షుడు వాసాల సంపత్ మందమర్రి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో తెలిపారు. గత ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించక విమర్శలు ఎదుర్కొంది. ఎంతో మంది విద్యార్థులు ఫీజు రియంబర్మెట్స్ తో వేదన అనుభవించారని ఈ సందర్భంగా తెలిపారు. గత ప్రభుత్వాలు 4100 కోట్లు బకాయిలు కళాశాల లకు బాకీ ఉన్నాయని, ప్రస్తుత ప్రభుత్వం కూడా ఆ బకాయిలు చెల్లించకపోతే విద్యార్తులు తీవ్ర ఆందోళన కు గురవుతారని తెలిపారు. ఇప్పటి కైనా స్థానిక మంత్రి వివేక్ వెంకట్ స్వామి, ఎంపీ వంశీకృష్ణ చొరవ తీసుకొని ఫీజు రియంబర్స్మెంట్స్ వెంటనే విద్యార్థులకు అందజేసి వారు ఉన్నతికి అభివృద్ధికి ఆశించిన వారు అవుతారని ఈ విధంగా ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళ నాయకులు ఎండి షరీఫా, పట్టణ అధ్యక్షురాలు జుపాక సంధ్య, కంద తిరుపతి సుగుణ, కవిత, ఉడ్నాల సత్యనారాయణ, కళావతి స్వప్న పాల్గొన్నారు.

## పొన్నారం గ్రామపంచాయతిని సందర్శించిన ప్రత్యేక అధికారి




**మందమర్రి, జులై 18, మీడియా టుడే.**
గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి డి.వెంకటేశ్వరరావు మందమర్రి మండలంలోని పొన్నారం గ్రామపంచాయతీని సందర్శించడం జరిగింది. గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించి ఎక్కడ కూడా ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చూడాలని రహదారులు మరియు మురుగ కాలువలు పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ పంచాయతీ కార్యదర్శి కి సూచించడం జరిగింది. వర్షాకాలం దృష్ట్యా గ్రామంలో ఎక్కడ కూడా నీరు నిలవ లేకుండా చూడాలని నిల్వ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్ తయారుచేసి వేయాలని సూచించారు. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన ప్రకారం ూలెవి రూల్స్ ప్రకారం గ్రామపంచాయతీలో తడి చెత్త, పొడి చెత్త నిర్వహణ చేపట్టాలని సూచించారు. రిజిస్టర్లు మరియు రికార్డులు పరిశీలించి అన్ని రిజిస్టర్లు అప్డేట్ చేసి ఉంచాలని ఆదేశించారు. ఇట్టి పర్యటనలో గౌరవ డిపిఓ వెంట మండల పంచాయతీ అధికారి మహేష్ ,గ్రామ సర్పంచ్ పెంచాల మధు పంచాయతీ కార్యదర్శు పాల్గొన్నారు.

## నూతన నియామకం



**రాయికల్-మీడియా టుడే-జూలై 18:**
రాయికల్ మండలం కట్కాపూర్ గ్రామానికి చెందిన అమ్ముల మహేష్ ను బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, నియోజకవర్గ ఇంచార్జ్ భోగ శ్రావణి సూచనల మేరకు మండల అద్యక్షులు ఆకుల మహేష్....బిజెపి మండల ఉపాద్యక్షులుగా నియమించారు. దీనికి సంబంధించిన నియామక పత్రాన్ని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ మండలంలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలోబీజేపీ జిల్లా కార్యదర్శి ఏనుగు ముత్యం రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు అన్నవేని వేణు, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు డా. తిరుపతి నాయక్, మదం మల్లేష్, గంగాధర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సన్మానము



**రాయికల్-మీడియా టుడే-జూలై 18:**
రాయికల్ పట్టణానికి చెందిన మచ్చ నారాయణ బిజెపి ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా శనివారం బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ భోగ శ్రావణి ఘనంగా సన్మానించారు. ఎంపి నిధులతో రాయికల్ పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి సంజీవ్, కౌన్సిలర్ వేముల మౌనిక రాము, నాయకులు కునారపు భూమేష్, తోపారపు సురేష్, సింగు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ బగాయత్‌లో బైక్ రేసింగ్‌కు చెక్

## బైక్ రేసింగ్ చేస్తున్న యువకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**- తగిన సెక్షన్ల కింద కేసులు నమోదు**

**- తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహణ**



**ఉప్పల్, జూలై 18 (మీడియా టుడే ప్రతినిధి):**
ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బగాయత్ ప్రాంతంలో బైక్ రేసింగ్ నిర్వహిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న యువకులపై ఉప్పల్ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. బైక్ రేసింగ్ చేస్తున్న యువకులను గుర్తించి అదుపులోకి తీసుకుని, వారిపై తగిన చట్టపరమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.అనంతరం యువకుల తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, బైక్ రేసింగ్ చేయడం వల్ల ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉందని, ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా తమ పిల్లలను పర్యవేక్షించాలని తల్లిదండ్రులకు సూచించారు.ప్రజల భద్రతకు విఘాతం కలిగించే బైక్ రేసింగ్, ప్రమాదకర డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఉప్పల్ పోలీసులు హెచ్చరించారు.

## ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు శాఖలవారీ

# సమగ్ర కార్యాచరణ ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా



**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి**
:ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో తలెత్తే పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు నిర్దిష్టమైన కంటింజెన్సీ (అత్యవసర) కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసి, పూర్తి వివరాలతో ప్రజెంటేషన్‌కు సంసిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన జిల్లా అధికారుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, వ్యవసాయ, ఉద్యానవన, నీటి పారుదల, మిషన్ భగీరథ, మున్సిపల్, పంచాయతీరాజ్, పశు సంవర్ధక, విద్యుత్, విద్య, వైద్య ఆరోగ్య, మహిళా శిశు సంక్షేమ తదితర శాఖలు ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు చేపడుతున్న చర్యలు, భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికలను ఉమ్మడి జిల్లా స్థాయిలో జూలై 20న నిర్వహించే సమావేశంలో సమగ్ర వివరాలతో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో వివరించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. అధికారులు తమ శాఖల పరిధిలో అమలు చేస్తున్న కార్యక్రమాలు, ప్రతిపాదిత చర్యలు, భవిష్యత్తు ప్రణాళికల వివరాలను పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అంతకుముందు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్ల తో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మహబూబ్ నగర్ జిల్లా నుండి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రతి జిల్లా శాఖలవారీగా సమగ్ర కంటింజెన్సీ ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు.ఉమ్మడి జిల్లాల ప్రధాన కేంద్రాల్లో జూలై 20న నిర్వహించబోయే సమావేశంలో ఇన్‌చార్జి మంత్రులు, ప్రత్యేక అధికారులు, జిల్లా కలెక్టర్లు ప్రజాప్రతినిధులు, రైతు సంఘాలు, శాస్త్రవేత్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సమక్షంలో శాఖలవారీ కార్యాచరణ ప్రణాళికలను ప్రజెంటేషన్ రూపంలో వివరించాలని సూచించారు.వ్యవసాయ పంటల వైవిధ్యీకరణ, సాగునీటి నిర్వహణ, తాగునీటి సరఫరా, విద్యుత్, మున్సిపల్ సేవలు, పశుసంవర్ధక రంగం, ఉపాధి అవకాశాలు వంటి అంశాలపై విస్తృత చర్చలు జరపాలని, ఎల్‌నినో ప్రభావం, కరువు పరిస్థితులు, నీటి లభ్యత, పంటల మార్పిడి తదితర అంశాలపై రైతులకు ముందస్తు అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని, భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రామ్‌రెడ్డి, జడ్పీ సీఈఓ ఇన్‌చార్జి, డీపీఓ వెంకట్‌రెడ్డి, డీఆర్డీఓ నరసింహులు, డీఎంహెచ్‌వో డా. ఏ. శ్రీనివాసులు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

**ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**

**ములుగు జిల్లా వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి హాజరు అయినా**

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ**

**అధికారి డా. గోపాల్ రావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య**




**ములుగు జిల్లా జులై18(మీడియా టుడే)**
ఎల్ నినో ప్రభావం వల్ల ఏర్పడే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో ముందస్తు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సూచించారు.శనివారం డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయం నుంచి స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 19వ తేదీ నుంచి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రుల అధ్యక్షతన నిర్వహించే జిల్లా స్థాయి ఎల్ నినో ప్రత్యామ్నాయ ప్రణాళిక సమీక్షా సమావేశాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.వ్యవసాయం, తాగునీరు, విద్యుత్, నీటిపారుదల తదితర రంగాలపై వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించేందుకు క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలని సూచించారు. తక్కువ వర్షపాతం పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని స్వల్ప, మధ్యకాలిక పంటల విత్తనాలు అందుబాటులో ఉంచడంతో పాటు బిందు సేద్యం, పంటల వైవిధ్యీకరణపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.అలాగే తాగునీటి సమస్యలు తలెత్తకుండా నీటి నిల్వలను సమర్థంగా వినియోగించుకోవాలని, భూగర్భ జలాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని పేర్కొన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి కొరత రాకుండా మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని, నిరంతర విద్యుత్ సరఫరా అందేలా విద్యుత్ శాఖ సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. పశువులకు మేత కొరత రాకుండా పశు గ్రాస నిల్వలు ఏర్పాటు చేసి, పశువుల ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ములుగు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. గోపాల్ రావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్యతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

## ప్రత్యక్ష అనుభవం ద్వారా సంపూర్ణ అవగాహన వస్తుంది



ప్రత్యక్ష అనుభవం ద్వారా సంపూర్ణ అవగాహన వస్తుంది
**రాయికల్-మీడియా టుడే-జూలై 18:**
తరగతి గదిలో కంటే ప్రత్యక్ష అనుభవం ద్వారా విషయంపై సంపూర్ణ అవగాహన వస్తుందని ప్రిన్సిపాల్ బాలె శేఖర్ అన్నారు. రాయికల్ పట్టణంలోని ప్రగతి పాఠశాల 9వ తరగతి విద్యార్థులు నో బ్యాగ్ డే సందర్భంగా శనివారం శ్రీని పాథలాజికల్ ల్యాబ్ లో రక్త వర్గాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జీవశాస్త్రంలో భాగమైన రక్త వర్గాలు అంశంపై ప్రయోగాత్మక అవగాహన కోసం ల్యాబ్ నిపుణులు విద్యార్థులకు రక్త నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించి, వారి వారి బ్లడ్ గ్రూప్‌ను నిర్ధారించి వివరించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ల్యాబ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు టీవీ అందజేత




**రాయికల్-మీడియా టుడే-జూలై 18:**
రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2002--03 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థి ఇమ్రాన్ శనివారం బాలికల ఉన్నత పాఠశాలకు టెలివిజన్‌ను బహుమతిగా అందజేశారు. సౌదీలో పని చేస్తున్న ఇమ్రాన్ పాఠశాల అవసరాలను తన మిత్రుల ద్వారా తెలుసుకుని... విద్యాభివృద్ధికి తన వంతుగా తోడ్పాటు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొన్నం రమేష్, రవీంధర్, సత్యనారాయణ, నాగరాజు అలీరాజా, గంగ జమున, తిరుమల, పద్మజ, యాస్మిన్, ఫాతిమా, శ్రీకాంత్, గంగాధర్, పూర్వ విద్యార్థులు ఆకు నర్సయ్య, అనిల్, రామకృష్ణ, సంతోష్, రవికుమార్, రాజు, వెంకటేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ బ్రాంచ్ సమాచారమే జిల్లా భద్రతకు బలమైన కవచం జిల్లా ఎస్పీ:

### సునిత రెడ్డి, ఐపీఎస్.,



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి రమేష్ రెడ్డి జూలై 18**
సమాచారవి సేకరణలో అప్రమత్తతతో నేర నియంత్రణకు సమర్థవంతమైన తోడ్పాటు పాస్‌పోర్ట్, ఉద్యోగ వెరిఫికేషన్లు ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలులి సమన్వయం, క్రమశిక్షణ, సేవాభావంతో మరింత సమర్థవంతంగా పనిచేయాస్పెషల్ బ్రాంచ్ విభాగం జిల్లా పోలీస్ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తోందని, క్షేత్రస్థాయిలో సిబ్బందికి అవసరమైన సమాచారాన్ని అందిస్తూ నేర నియంత్రణలో ముఖ్యమైన సహకారం అందిస్తోందని జిల్లా ఎస్పీసునిత రెడ్డి, ఐపీఎస్.,లి గారు తెలిపారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో స్పెషల్ బ్రాంచ్ అధికారులు మరియు సిబ్బందితో జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్., గారు ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి స్పెషల్ బ్రాంచ్ విభాగం పనితీరును ప్రశంసిస్తూ, మరింత సమర్థవంతంగా పనిచేసి ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. స్పెషల్ బ్రాంచ్ విభాగం జిల్లా భద్రతా వ్యవస్థలో కీలక స్తంభం స్పెషల్ బ్రాంచ్ అందిస్తున్న సమాచారంతో నేరాలను ముందుగానే అడ్డుకోవడం సాధ్యమవుతోంది. ఇదే ఉత్సాహంతో మరింత క్రమశిక్షణతో, పారదర్శకతతో పని చేస్తూ ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలి. ప్రతి పని సమయానికి పూర్తి చేయడం ద్వారా పోలీసుశాఖపై ప్రజల నమ్మకం మరింత పెరుగుతుందనిపాస్‌పోర్ట్ వెరిఫికేషన్ ప్రక్రియ, ఉద్యో పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్ల జారీ, ఇతర విభాగాలకు సమన్వయంతో సహకారం అందించడం అన్ని7 అంశాల్లో స్పెషల్ బ్రాంచ్ పనితీరు ప్రశంసనీయమని ఎస్పీ అన్నారు "ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, ఎస్సైలు, మంజునాథ్ రెడ్డి, నరేష్, పర్వతాలు, మరియుస్పెషల్ బ్రాంచ్ సిబ్బంది పాల్గొన్నారు

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103